వారంటెల్ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 26 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రధాని మోడీకి ఇజ్రాయెల్ పురస్కారం 2

ప్రముఖ సిపిఐ నేత ఆర్.నల్లకన్ను కన్నుమూత 5



బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంటు నెస్సెట్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

## ఉగ్రపోరులో ఇజ్రాయెల్‌కు బాసట

**హామాస్ దాడి అత్యంత హేయం.. ముంబయి దాడులు అటువంటివే**

**ఇజ్రాయెల్‌పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోడీ**

**గాజా శాంతి చర్చలకు మద్దతు**

**మోడీ గొప్ప స్నేహితుడు: ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**

**జెరూసలెం, ఫిబ్రవరి 25:** ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రెండేళ్లక్రితం జరిగిన హామాస్‌దాడి అత్యంత అమాన వీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో కీలకప్రసంగం చేసిన మోడీ >>2

నమస్తే షోలోమ్ 2



జెరుసలెంలో ప్రధాని మోడీ, నెతన్యాహు ఆత్మీయ ఆలింగనం

## కొత్త 'పెద్దలు' నేడో, రేపో ఫైనల్


**మళ్లీ అభిషేక్ మను సింఘ్వీ!**

**రెండో సీటుకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి?**

**సిఎం సహా మళ్లీ ఢిల్లీ వెళ్లనున్న ఐదుగురు సభ్యుల కమిటీ**

**రాజ్యసభ ఎన్నికలకు నేడు నోటిఫికేషన్**

**పోటీ ఉంటే మార్చి 16న పోలింగ్**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** రాష్ట్రం నుంచి ఖాళీగా ఏర్పడిన రెండు రాజ్యసభ స్థానాలకు ఎవరిని ఎంపిక చేస్తారన్న ఉత్కంఠ నెలకొంది. ఒక స్థానానికి రాజ్యసభ పదవీకాలం ముగిసిన పార్టీ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీకే తిరిగి అవకాశం కల్పించి, మిగిలిన స్థానానికి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలలో ప్రచారం >>2

## గ్లోబల్ ఎనర్జీ, ఉద్యోగులపై ఎఐ ప్రభావం

**సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇఒ శంతను నారాయణ్ భేటీ**

**తయారీ కేంద్రంగా దూసుకువెళ్తున్న తెలంగాణ**



బుధవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన అడోబ్ సిఇఒ శంతను నారాయణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్2047 విజన్ బోర్డు సభ్యుడు డాక్టర్ శంతను నారాయణ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్లోబల్ ట్రెండ్స్ అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యలపై సిఎంతో శంతన్ నారాయణ్ చర్చించారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు. తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దామని, ఇందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకిర్షించేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని సమావేశంలో సిఎం అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునే >>2



## మహిళలకు రూ.2,500

**పెన్షన్లు రూ.4 వేలకు పెంపు**

**రెండు పెండింగ్ హామీలకు ముహూర్తం ఫిక్స్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన పలు హామీలను ఇప్పటికే అమలు చేస్తుండగా, తాజాగా పెండింగ్‌లో ఉన్న వాటిపై దృష్టిసారించి ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా మహిళలకు రూ2,500, ఇప్పుడు ఇస్తున్న పెన్షన్లను రూ.4 వేలకు పెంపు పైన రాష్ట్ర ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఈ మేరకు మార్చి నెలలో జరిగే అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం. >>2

## ప్రైవేటు బిల్లుకే రాహుల్ మొగ్గు!



**42 శాతం బిసి రిజర్వేషన్లపై పట్టు**

**పార్లమెంటు రెండో విడతలో బిల్లుకు అవకాశం**

**మంత్రుల భేటీలో ఎఐసిసి నిర్ణయం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతులకు 42శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఎఐసిసి అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టడానికి మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీ నిజస్వరూపం బయట పెట్టే దిశలో భాగంగా మార్చి 9 నుంచి జరుగబోయే రెండో విడత బడ్జెట్ సమావేశాలలో 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనకు లోక్సభలో ప్రైవేటు బిల్లు పెట్టడానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ కసరత్తు చేస్తున్నట్లు ఎఐసిసి నేతలు మధ్య చర్చ కొనసాగుతోంది. బిసి బిల్లుపై చర్చించేందుకు స్పీకర్ ఆమోదించినా, తిరస్కరించినా బిజెపి ఉద్దేశ్యం ప్రజలకు తేటతెల్లం అవుతోందనీ లోక్‌సభ ప్రతిపక్ష నేత ఫిబ్రవరి 20న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు సమీక్షించే సమయంలో ఈ విషయాన్ని వెల్లడించారనీ తెలిసింది. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు హాజరైన ఈ సమావేశంలో చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో లోక్సభలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని ఎఐసిసి నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన మంత్రుల సమావేశంలో ఎఐసిసి నేతలు బిసి రిజర్వేషన్‌లపై స్పష్టత ఇవ్వడంతో మండల పరిషత్,జిల్లా పరిషత్ ఎన్నికలు జాప్యం చేయబోతున్నట్లు సమాచారం.మార్చి9 తరువాతజరుగబోయే బడ్జెట్ సమావేశాల్లో బిసిలకు రిజర్వేషన్లుకల్పించేందుకు ప్రైవేటుబిల్లును ప్రవేశపెడుతామని తెలంగాణ కాంగ్రెస్ నేతలకు వివరించినట్లు తెలిసింది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కామారెడ్డిలో ఆవిష్కరించిన బిసిడిక్లరేషన్ ప్రధానకారణమైంది. కాంగ్రెస్ పార్టీ 42శాతం రిజర్వేషన్ సాధిస్తుందనే ధీమా ప్రజల్లో ఉన్నప్పటికి క్రమంగా వారి ఆశలు సన్నగిల్లుతున్నాయి. బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టడానికి ఆలస్యం జరుగుతుండటంతో బిసి సామాజికవర్గంకు చెందిన ఈశ్వరాచారి 42శాతం రిజర్వేషన్ సాధనకు ప్రాణత్యాగం చేశారు. ఈశ్వరాచారి ఘటనతో రాష్ట్ర రాజకీయాలను కదిలించింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిసి కమిషన్‌కు డెడికేటెడ్ కమిషన్ బాధ్యతలను అప్పగిస్తూ 2024 సెప్టెంబర్ 6న జీవో 199 జారీచేశారు. డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిందేనని 2024 అక్టోబర్ 30న హైకోర్టు చేసిన తీర్పులో రిజర్వేషన్ల స్థిరీకరణకు బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రత్యేకంగా 2024 నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ జీవో 49 జారీచేశారు. 2024 డిసెంబర్ 5 నుంచి జిల్లాల్లో డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణ చేసింది. ఇంటింటి సర్వే గణాంకాలను డెడికేటెడ్ కమిషన్ 2025 ఫిబ్రవరి 6న రాష్ట్ర ప్రభుత్వానికి వివరించింది. ఫిబ్రవరి 27న ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. బిసికమిషన్ నివేదిక లేకుండానే బిసిలకు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. ఇక బిల్ నంబర్ 4 ద్వారా రాజకీయ రిజర్వేషన్లను పెంచింది. >>2

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 607 పోస్టుల భర్తీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి25:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి లైన్ క్లియర్ అయింది. నియామకాలకు సంబంధించి వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బి) అభ్య



ర్థుల ప్రాథమిక వివరాలను బుధవారం విడుదల చేసింది. బోర్డు విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే, ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల వంకు అభ్యర్థులు ఫిర్యాదు సమర్పించవచ్చని తెలియజేసింది. అభ్యర్థుల లాగిన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని బోర్డు >>2



బుధవారం హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ఆరంభం

**రాష్ట్రవ్యాప్తంగా 1495 కేంద్రాల ఏర్పాటు**

**పరీక్షకు అనుమతి దొరకని విద్యార్థిని కన్నీరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు తొలిరోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. బుధవారం నుంచి మార్చి 18వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 1,495 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలను చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతికల్పించారు. వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై అధికారులు దృష్టిసారించారు. పరీక్షల్లో ఎవరైనా కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొనున్నట్టు ఇంటర్‌బోర్డు ప్రకటించింది. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రలను మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా >>2



5

## భారత్-పాక్ యుద్ధం ఆపి 3.5 కోట్ల మందిని రక్షించా..

**ఉభయసభల ప్రసంగంలో అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**



భువనేశ్వర్‌లో దేబబ్రత ఇంట్లో సోదాలు దృశ్యం 5

## అతడో అవినీతి అనకొండ!

**లంచం కేసులో పట్టుబడిన మైన్స్ డిప్యూటీ డైరెక్టర్**

**సోదాల్లో వెలుగులోకి వచ్చిన కోట్ల విలువైన నోట్లు**



5

## జార్ఖండ్ సిఎం సొరేన్‌కు సుప్రీంలో ఊరట

**పిఎంఎల్ఎ కేసులో ట్రయల్ కోర్టు చర్యలపై స్టే**



ధర్మపురి గోదావరి ఒడ్డున పరిశీలిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

## స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి

**కార్యక్రమానికి శ్రీకారం.. 27న కన్సల్టెన్సీ ప్రతినిధుల రాక: మంత్రి అడ్లూరి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ధర్మపురి క్షేత్ర పవిత్రతతోపాటు గోదావరి నది స్వచ్ఛతను కాపాడటమే లక్ష్యంగా "స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావర్ణి కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీకారం చుట్టారు. పార్టీలకతీతంగా ప్రజలంతా ముందుకు వచ్చి గోదావరి పవిత్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ధర్మపురి మున్సిపాలిటీ కొత్త పాలకవర్గం ఆధ్వర్యంలో గోదావరి తీరంలో ఈ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ధర్మపురి క్షేత్రానికి >>2

## ఇక గణపతిపైనే కన్ను!



**దేశ వ్యాప్తంగా తుది ఘట్టానికి చేరిన ఆపరేషన్ కగార్**

**ఒక్కొక్కరుగా లొంగిపోతున్న బడా మావోయిస్టులు**

**ఇక 12 మంది సీనియర్లే ఉన్నట్లు అంచనా**

**రేపోమాపో మరికొందరు జనజీవన స్రవంతిలోకి!**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఈ ఏడాది మార్చి నెలాఖరుకు దేశంలో మావోయిస్టులను పూర్తిగా ఏరివేస్తామని కేంద్రం ప్రకటించి ఇందు కు అనుగుణంగా ఆపరేషన్ కగార్ 2ను మొదలు పెట్టిన నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనేతలు వరుసగా లొంగిపోతుండడం ఇప్పుడు దేశ వ్యాప్తంగా సం చలనం రేపుతోంది. అయితే ఇదే సమయంలో మావోయిస్టు పార్టీకి దశాబ్దాల పాటు నాయకత్వం వహించిన ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణ పతిని కూడా లొంగిపోయేలా చేయాలన్నది పోలీసుల వ్యూహంగా కనిపిస్తోంది. గణపతితో పాటు మావోయిస్టు పార్టీలో మరో 12 మంది నేతలే మిగిలివుండగా వీరిని కూడా లొంగిపోయేలా చేసేందుకు పోలీసులు వ్యూహాలు చేస్తున్నారు. ఇందులో గణపతి మినహా మిగతా వారంతా వారం పది రోజుల్లో లొంగిపోనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక మిగిలిన ఏకైక అగ్రనేత గణపతి. గణపతి కోసం తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఎపి పోలీసులు గాలిస్తున్నారు. వీరితో పాటు కేంద్ర బలగాలు కూడా గాలిస్తున్నాయి. ఆయన ఎక్కడున్నాడనే దానిపై స్పష్టమైన సమాచారం లేదు. ఇక గణపతి గురించి కొన్ని విషయాలు తాజాగా వెలుగు చూస్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సారంగపూర్ మండలం బీర్పూర్ గ్రామం గణపతి స్వస్థలం. ఆయనకు ముగ్గురు అక్కలు, ఒకతమ్ముడు వున్నారు. వ్యవసాయ కుటుంబంలో సంపన్న వర్గానికి చెందిన గణపతి 1971లో డిగ్రీ పాస్ అయిన తరువాత ప్రభ్వుత పాఠశాలలో స్కూల్ అసిస్టంట్‌గా ఉద్యోగం వచ్చింది. మొదటి పోస్టింగ్ కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ సమితిలోని ఎలిగేడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇచ్చారు. అయితే బిఇడి పూర్తి చేయక పోవడంతో టీచర్ ట్రైనింగ్ కోసం గణపతితో పాటు మరికొందరు ఉపాధ్యాయులను 1973లో వరంగల్‌లోని ఖాజీపేటలో గల సెంట్ గ్రాబ్రియల్ బిఇడి శిక్షణా కేంద్రానికి ఇన్ సర్వీస్ అభ్యర్థుల కోటాలో ప్రభుత్వం పంపింది. ఇక్కడే గణపతి మావోయిస్టుగా మారేందుకు బీజం పడింది. ఇదే ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమానికి కేంద్ర >>2

## బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థిని ఆత్మహత్య

**నిర్మల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థిని వసతి గృహంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం కలకలం రేపింది. బాసర సిఐ తెలిపిన వివరాల ప్రకారం బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఐఐఐటి)లో ఈసీఈ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బుధవారం ఉదయం తన వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని హాస్టల్ కేర్ టేకర్ విజయ గమనించి వెంటనే ఉన్నతాధి కారులు, బాసర పోలీసులకు >>2



ఇజ్రాయెల్ పార్లమెంటులో మోడీకి పురస్కారాన్ని అందజేస్తున్న దృశ్యం

## ప్రధాని మోడీకి ఇజ్రాయెల్ పురస్కారం

**జెరూసలెం, ఫిబ్రవరి 25:** పార్లమెంటునుద్దేశించి ప్రసంగించిన భారత ప్రధానిమోడీకి అక్కడి ప్రతిష్టాత్మక అవార్డు "స్పీకర్ ఆఫ్‌ది నెస్సెట్ "పురస్కారం ప్రధానంచేసి సత్కరించింది. స్పీకర్ టిక్కుమ్ ఓలమ్ ప్రధానిమోడీని ఈ అవార్డుతో సత్కరించారు. పార్లమెంటునుద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించిన అనంతరం మోడీ మోడీ అంటు సభ్యులు చేసిననినాదాలమధ్యస్పీకర్ ఈ అవార్డును బహూకరించారు. రెండు మిత్రదేశాలమధ్య ఉన్న సంబంధాలనుప్రస్తావిస్తూ కీలక ఉపన్యాసంచేసిన మోడీ రెండుదేశాలమధ్య పెంపొందిన వివిధ రంగాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఉటంకించారు. అంతేకాకుండా తనజన్మదినం రోజుననే భారత్ ఇజ్రాయెల్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించిందని కూడా పేర్కొనడంతో పార్లమెంటులో సభ్యుల చప్పట్లతో హర్షం వ్యక్తంచేసారు. వాస్తవాలవైపే రెండుదేశాలు పయనిస్తాయని, రెండుదేశాలమధ్య ప్రాచీన సంస్కృతి సాంప్రదాల్లో ఎంతో సారూప్యత నెలకొందని ఇరువురు ప్రధానులు ఈసందర్భంగా పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ఆరంభం

>> పరీక్ష రాయాలని కోరింది. కాగా మొదటి రోజు పరీక్షలో ఎక్కడ కూడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని బోర్డు స్పష్టం చేసింది. తొలి రోజు పరీక్షకు సంబంధించి 96.90శాతం హాజరు నమోదైనట్లుగా ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. పరీక్షకు మొత్తం 5,14,598 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా... 4,98,698 హాజరయ్యారని, 15,903 మంది గైర్హాజరైనట్లుగా తెలిపింది. రాష్ట్రంలోని మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, జనగామ, సూర్యాపేట, నల్లగొండ, నిజామాబాద్ సహా పలు జిల్లాలకు బోర్డు నుంచి ప్రత్యేక అబ్జర్వర్లను పంపించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు అత్యంత ప్రశాంతంగా, సజావుగా సాగినట్లు తెలిపారు. బుధవారం జరిగిన పరీక్షలో ప్రశ్నపత్రం సెట్-బి వినియోగించినట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణ పట్ల ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చు. కాగా, ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ (ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ) దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరా గాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

## ఇక గణపతిపైనే కన్ను!

>> బిందువుగా వున్న కొ ండపల్లి సీతారామయ్యతో ఏర్పడ్డ పరిచయం గణపతి సహా అనేక మంది యువ ఉపాధ్యాయులను నక్సలిజం వైపు నడిపించింది. అప్పట్లో కొన్ని చోట్ల జరిగిన కొన్ని ఘటనలు గణపతి ఓవైపు టీచర్‌గా ఉద్యోగం చేస్తూనే నక్సలిజంలో చురుకుగా పాల్గొనేలా చేసింది. 1977 సెప్టెంబరు ఏడవ తే దీన కరీంనగర్ జిల్లా తపాలాపూర్‌లో జరిగిన ఐదుగురు భూస్వాముల హత్య అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో భూస్వామిగా పే రొందిన పీతాంబరరావును నక్సలైట్లు మొదట హత్య చేశారు. దీని తరువాత ఆయన దశదిన కర్మ రోజున జరిగిన కార్యక్రమం సందర్భంగా అంటే సెప్టెంబరు ఏడవ తేదీన ఆయన ముగ్గురు కుమారులతో పాటు పట్వారిని, ఆయన కుమారుడిని నక్సలైట్లు హత్య చేశారు. ఈ కేసులో గణపతితో పాటు మరికొందరు అరెస్టు అయ్యారు. ఆ తరువాత ఇదే కేసులో కొండపల్లి సీతారామయ్య కూడా అరెస్టయ్యారు. తపాలాపూర్ ఘటన తరువాత గణపతి నక్సలిజంలో పూర్తిగా చేరి అజ్ఞాతంలో వెళ్లారు. కాగా టీచర్‌గా చేరే నాటికే గణపతికి విజయతో వివాహం అవడంతో పాటు ఒక కుమారు డు వున్నాడు. గణపతి కుమారుడు విదేశాల్లో తన కుటుంబంతో వున్నట్లు సమాచారం. గణపతి కోసం గాలిస్తున్న పోలీసులు ఆయన కుమారుడి ఆ చూకీ కోసం కూడా ఆరా తీస్తున్నారు. కాగా గణపతి ముగ్గురు అక్కలలో ఇద్దరు మరణించగా తమ్ముడు కూడా చనిపోయాడని కుటుంబీకులు చెబుతున్నారు.

## బిల్లుకే రాహుల్ మొగ్గు!

>> డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు అంటూ బిల్లులో చేర్చారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రిజర్వేషన్ల కల్పనకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం చేసి, సిఫారసులు చేసేందుకు ఎక్కడా అధికారాలు లేవు. ఆర్డినెన్స్ ద్వారా బిల్లులను అమలు చేయాలని, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర క్యాబినెట్‌లో నిర్ణయించారు. రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులపై నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదు కనుక అవి ఆచరణకు యోగ్యంకాకుండా నిలబడలేదు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మధ్య స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 9 శాతం మొత్తం 69 శాతం రిజర్వేషన్లు, అదేవిధంగా విద్య, ఉద్యోగాల్లో కూడా అవే రిజర్వేషన్లు అమలు చేస్తామని రెండు ప్రత్యేక చట్టాలు తెచ్చారు. ఉభయ సభల్లో బిల్లులు పాస్ చేసుకున్నరు. ఆర్టికల్ 31సి కింద రాష్ట్రపతికి పంపారు. అంతవరకు బాగానే ఉంది.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ఆమోదం పొందితేనే బిల్లుకు సంపూర్ణ చట్టబద్ధత వస్తుంది. అది జరగలేదు. తెలంగాణ ప్రభుత్వం బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపారు. ప్రైవేటు బిల్లుతోనైనా తెలంగాణ ప్రభుత్వం రెండేళ్ళుగా ఎదురు చూస్తున్న 42శాతం బిసి రిజర్వేషన్ స్వప్నం సాకారం చేస్తుందో వేచి చూడాలి.

## మరో 2 రోజులు వర్ష సూచన

### వెంటాడుతున్న అకాల వర్షాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మరో రెండురోజులపాటు కొనసాగనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుండి మరాత్వాడ వరకు కొనసాగిన ద్రోణి వాయువ్య తమిళనాడు నుండి మధ్యా మహారాష్ట్ర వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టం నుండి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. ద్రోణి ప్రభావంతో గురువారం, శుక్రవారం పలు జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలుకురుస్తాయని హెచ్చరించింది. ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాగా.. బుధవారం హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగామారిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎండకాసినా.. ఆ తరువాత ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలో పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. భాగ్యనగరానికి వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, భూపాలపల్లి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, ములుగు, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద వాహనాలను నిలపొద్దని హెచ్చరించింది. అకాల వర్షాల నేపథ్యంలో మ్యాన్‌హోల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని భాగ్యనగరవాసులను అధికారులు హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థిని ఆత్మహత్య

>> సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి ప్రాథమిక విచారణ చేపట్టారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, ప్రాథమిక సమాచారం మేరకు వ్యక్తిగత సమస్యల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోందని సీఐ తెలిపారు. నిర్మల్ ఎస్పీ, భైంసా ఏఎస్పీలు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## వారం - వర్జ్యం

26-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
దశమి రా.12.34
మృగశిర మ.12.11
వర్జ్యం : రా.8.07-9.37
దు.ఉ.10.24-11.11, 2) మ.3.07-3.54
శుభసమయం : ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం – మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పువహించుట చాలా అవసరము. వ్యాపారములకు ప్రోత్సాహము.

**వృషభం:** విదేశీవస్తువుల ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్త వహించండి. పనుల యందు శ్రద్ధాసక్తులు.

**మిథునం:** వినోదమును, సౌకర్యమును కలిగించే వస్తువులను, పూజలకు, దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

**కర్కాటకం:** ఎంతోకాలముగా వాయిదా పడుతున్న విషయములు పరిష్కారమవుతాయి. ప్రకటనలు లాభిస్తాయి.

**సింహం:** మీ ఆలోచనలు కార్యరూపాన్ని సంతరించుకుంటాయి. ఆర్థికపరమైన అంశాలు కొంతమేర ఆశాజనకంగా ఉంటాయి.

**కన్య :** వృత్తిలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి. మీకు న్యాయం చేయవలసిన వాళ్ళే సంపూర్ణంగా న్యాయం చేయరు.

**తుల:** కోర్టు సంబంధిత భూ వివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కారదశకు చేరుకుంటాయి.

**వృశ్చికం:** చిన్నచిన్న సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కళాత్మక వస్తువులకు అధిక వ్యయం చేసి కొనుగోలుచేస్తారు.

**ధనుస్సు:** వ్యాపారములో చేసే మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. స్థిరాస్తు లను కొనుగోలు చేసే ఆలోచన ఫలిస్తాయి.

**మకరం:** వచ్చిన ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నిస్తారు. ఖర్చులను తగ్గించు విషయములో పూర్తిగా వైఫల్యము పొందుతారు.

**కుంభం:** కరస్పాండెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారము అనుకూల దిశలో పయనిస్తాయి.

**మీనం:** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించ వలసి వస్తుంది. మీ నైపుణ్యమునకు తగిన ప్రతిఫలమును పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొత్త 'పెద్దలు' నేడో, రేపో ఫైనల్

>> జరుగుతోంది. పార్టీ పెద్దలతో ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షినటరాజన్‌తో పాటు మంత్రులు భేటీ అయిన సందర్భంగా రాజ్యసభకు ఎవరిని ఎంపిక చేయాలన్న ప్రస్తావన వచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు రేపో, మాపో సీఎం రేవంత్‌రెడ్డితో సహా ఐదుగురు సభ్యుల కమిటీ ఢిల్లీకి వెళ్లబోతున్నారని పార్టీ వర్గాల సమాచారం. వీరిలో పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షినటరాజన్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఏఐసిసి ఎన్నికల కమిటీ సభ్యుడు, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉంటారని పార్టీ వర్గాల సమాచారం. ఇలా ఉండగా రాజ్యసభకు పోటీ చేయడానికి మార్చి 6వ తేది వరకే నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఉంది. ఆ లోగానే ఇద్దరు అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానం సూచనప్రాయంగా ఒక అభిప్రాయానికి వచ్చిందని, తమ ప్రతిపాదనకు రాష్ట్ర నాయకత్వం ముందు ఉంచి వారితో ఒకే అనిపించవచ్చునని తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యునిగా ఉండి రిటైర్ కాబోతున్న అభిషేక్ మను సింఘ్వికే తిరిగి ఛాన్స్ దక్కే అవకాశం ఉందని పార్టీ ముఖ్యనేతలు అంచనా వేస్తున్నారు. అభిషేక్ సింఘ్వి ప్రముఖ న్యాయవాది పైగా ఏఐసిసికి సంబంధించిన కోర్టు వ్యవహారాలన్నీ ఆయనే చూసుకుంటుండటంతో తిరిగి ఆయనకు అవకాశం కల్పించడానికి అధిష్టానం మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. కాగా మిగిలిన స్థానానికి ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపైనే సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకత్వం, ముఖ్యనేతలతో అధిష్ఠానం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు. కాగా రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదల కానుంది.

మార్చి 5 నామినేషన్ దాఖలు చేయడానికి చివరి గడువు, మార్చి 6న నామినేషన్ల పరిశీలన, మార్చి 9వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడవు, మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. మార్చి 20వ తేదీలోగా రాజ్యసభ స్థానాల ఎన్నికల ప్రక్రియ ముగిస్తుంది. అసెంబ్లీలో ఉన్న బలాబలాల మేరకు ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవాలనే లక్ష్యంగా పెట్టుకుందని తెలుస్తోంది. ఈ రెండు స్థానాలు ఎవరికి ఇవ్వాలనే విషయంలో హైకమాండ్ పరిశీలనలు చేస్తుండగా ఒకటి జాతీయ స్థాయి, మరొకటి తెలంగాణ మూలాలు కలిగిన వ్యక్తికి ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా ఒక స్థానానికి ఇండియా కూటమి తరఫున రాష్ట్రపతి బరిలో ఉన్న జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, మరొక స్థానానికి తిరిగి అభిషేక్ మను సింఘ్వి పేర్లను పార్టీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. మహేశ్‌కుమార్‌గౌడ్‌కు రాజ్యసభ ఇచ్చి, ఆయన ఎమ్మెల్సీ స్థానాన్ని మంత్రి అజారుద్దీన్‌కు ఇవ్వవచ్చునని ప్రచారం జరుగుతోంది. మంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆరు నెలలలోగా అజారుద్దీన్ ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ కావాల్సి ఉంటుంది.

ఈ విషయంలో గడువు సమీస్తున్నందున త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక పదవీ కాలం పూర్తి కాకుండానే కే కేశవరావు రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానం నుంచి తిరిగి ఆయనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికయ్యారు. దీంతో ఆయన కేవలం 2 ఏళ్ల మాత్రమే పదవీలో ఉండటంతో మరోసారి కే కేశవరావు పేరునే కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అదే సమయంలో పార్టీలో అత్యంత సీనియర్‌గా ఉన్న వీహెచ్ కూడా రాజ్యసభ ఎంపీ పదవిపై ఆశలు పెంచుకున్నారు. బీసీ వాదంతోపాటు తన సీనియార్టీని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ హైకమాండ్‌ను వీహెచ్ కోరుతున్నారు.

ఇంకో సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ కూడా రాజ్యసభ సీటు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఆయనకు ఎలాంటి అవకాశం రాకపోవడంతో.. రాజ్యసభలో అడుగుపెట్టాలని భావిస్తున్నారు. ఇక ఎస్టీ కోటాలో బెల్లయ్య నాయక్ కూడా పెద్దల సభకు వెళ్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కమ్మ సామాజిక వర్గం కోటాలో జెట్టి కుసుమ కుమార్ పేరు కూడా తెరపైకి వచ్చింది. జెట్టి కుసుమ కుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఇటీవలే జగ్గారెడ్డి కూడా ప్రతిపాదించడం గమనార్హం. ఒకవేళ జెట్టి కుసుమ కుమార్‌కు కాకపోతే.. వీహెచ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోదండ రెడ్డి కూడా రాజ్యసభ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తనకు రాజ్యసభ పదవిపై ఎలాంటి ఆసక్తి లేదని కోదండ రెడ్డి పేర్కొనడం గమనార్హం.

వీరితోపాటు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా రాజ్యసభ రేసులో ఉన్నారు. గతంలోనే వేం నరేందర్ రెడ్డి పేరు తెరపైకి వచ్చినా అవకాశం దక్కలేదు. మరోవైపు.. సీనియర్ నేత టీ. జీవన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న వేణుగోపాల్ హర్కర, షబ్బీర్ అలీ కూడా రాజ్యసభ సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ రెండు ఖాళీ రాజ్యసభ స్థానాలు దాదాపు ఏకగ్రీవం అవుతాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అయితే ఒక సీటు గెలుచుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి బలం ఉండగా.. రెండో సీటు కూడా కావాలంటే ఇతరుల మద్దతు కావాల్సి వస్తుంది. అటు బీఆర్ఎస్ పార్టీ కూడా రాజ్యసభ బరిలో బరిలో దిగితే.. సమీకరణాలు మారే అవకాశాలు ఉన్నాయి. 8 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీ.. అటు కాంగ్రెస్‌కు గానీ, ఇటు బీఆర్ఎస్ పార్టీకీ గానీ మద్దతు ఇచ్చే అవకాశం లేదు. సీపీఐ, ఎంఐఎం పార్టీలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపనున్నాయి. సంఖ్యా బలం పరంగా చూస్తే.. బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని నిలబెట్టకుండా ఉంటే ఈ రెండు సీట్లు కాంగ్రెస్ ఖాతాలోకే వెళ్తాయి.

## నమస్తే.. షాలోమ్!

### ప్రధాని మోడీ పర్యటనకు ఇజ్రాయెల్ మీడియా పతాక శీర్షిక

**టెల్ అవీవ్, ఫిబ్రవరి 25:** ప్రధానిమోడీ మోడీ ఇజ్రాయెల్ పర్యటన నేపథ్యంలో ఆ దేశ ప్రముఖ మీడియా సంస్థ ది జెరూషలేం పోస్ట్ వార్తాపత్రిక మొదటి పేజీలో ప్రధాని మోడీపై ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. హిందీలో నమస్తే హిబ్రూలో షాలోమ్ అంటూ ప్రధాన శీర్షికను పెట్టింది. ఇందుకు సంబంధించిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కథనంలో మోడీ ఫొటో ప్రధానంగా కనిపించింది. మోడీ చేతులు ఊపుతున్నట్లుగా ఉన్న ఫొటో ప్రచురితం చేశారు.

భారత్‌ఇజ్రాయెల్ సంబంధాల ఆధారంగా కథనాన్ని రాసింది. స్వాగతం మోడీ అని అలాగే మరొకటి జెరూషలేంతో భారత్ సంబంధాలు అనే కథనాలు ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు భారత రాయబారి జేపీ.సింగ్‌కు సంబంధించిన ఇంటర్వ్యూను కూడా వేసింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆహ్వానం మేరకు 2017లో ఇజ్రాయెల్‌ను సందర్శించిన మొదటి ప్రధానిగా మోడీ చరిత్ర సృష్టించారు. అనంతరం రెండోసారి బుధవారం పర్యటిస్తున్నారు. నెతన్యాహుతో భేటీ తర్వాత రెండు దేశాల మధ్య బలమైన సంబంధాలపై ఒప్పందాలు జరగనున్నాయి. అలాగే ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్డోగ్‌ను కలుస్తారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కూడా మోడీ ప్రసంగిస్తారు.



జెరుసలెంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ అయిన ప్రధాని మోడీ

## ఉగ్రపోరులో ఇజ్రాయెల్‌కు బాసట

>> ఇజ్రాయెల్, భారత్‌లమధ్య ప్రాచీనకాలం నాటి సంబంధాలు పెనవేసుకుని ఉన్నాయని అన్నారు. హమాస్‌దాడిలో ప్రాణాలు పోయిన పౌరులందరికీ భారత్ తరఫున ప్రగాఢ సంతాపసానుభూతి తెలియజేసేందుకు మాటలు చాలవని ఇలాంటి అమానవీయమైన ఉగ్రదాడి అక్టోబరులోజరిగిందని, మీ బాధలు మాకు తెలుసునని, ఆబాధల్లో భాగం పంచుకుంటామని ప్రధానిమోడీ అన్నారు. అమాయక పౌరులను హత్యచేయడాన్ని ఈ వ్యవస్థ కూడా సమర్థించబోదని ఉగ్రవాదాన్ని ఏ సంస్థ ఏదేశంకూడా సమర్థించబోదని స్పష్టంచేసారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఇజ్రాయెల్‌వైపే నిలుస్తుందని, సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. గాజా శాంతి కార్యాచరణ రెండుదేశాలమధ్య సామరస్య వాతావరణానికి బాటలువేస్తుందని, ఈప్రాంతంలోని అన్నివర్గాలకు శాంతి నెలకొనాలన్న ఆకాంక్షను నెరవేరుస్తుందన్నారు. అయితే అదేమీ అంత సులువైన మార్గం కాదని, సవాళ్లతోకూడుకుని ఉన్నదని, అయితేభారత్ ఇజ్రాయెల్‌వైపే నిలుస్తుందని, శాంతి సుస్థిరతకోసం చర్చలకు ప్రాధాన్యం ఇస్తుందని మోడీ అన్నారు. తాను 1950 సెప్టెంబరు 17వ తేదీన జన్మించానని, అదేరోజు భారత్ ఇజ్రాయెల్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించిందని హర్షం వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్‌పై హమాస్‌చేసిన దాడులు ముంబయిలో 26/11లో జరిగిన దాడులకు పోలిక ఉన్నదని మోడీ గుర్తుచేసారు. ఆనాడు భారత్‌లో 175 మంది చనిపోగా ఇజ్రాయెల్‌లో 1200 మందికిపైగా చనిపోయారని ఆందోళన వ్యక్తంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న రక్తసంబంధాలు త్యాగాలకు ప్రతీకలని ప్రధాని అన్నారు. హిందూలోయ, జోర్డాన్‌లోయలమధ్య ఉన్న ప్రాచీన నాగరికతలకు చిహ్నంగా ఈ రెండుదేశాలు కొనసాగాయన్నారు. ఇజ్రాయెల్‌లో ఉన్న ఐరన్‌డోమ్ తరహాలోనే భారత్‌లో అన్ని వాతావరణాల్లోను శతృక్షిపణులు, దాడులను తట్టుకునేందుకువీలుగా సుదర్శన చక్రనిర్మాణం సాగుతోందని, ఇందుకు ఇజ్రాయెల్ పరిజ్ఞానాన్ని కూడా తోడుగా తీసుకుంటున్నట్లు తెలిపారు. మధ్యప్రాచ్యం, భారత్, తూర్పు యూరోప్ ఆర్థిక కారిడార్‌ను గుర్తుచేస్తూ చైనా బెల్ట్‌రోడ్ కార్యాచరణకు ధీటుగా ముందుకు వెళుతున్నదని గుర్తుచేసారు. కొత్త ప్రపంచ మార్గాలను నిర్మిస్తున్నామని, ఇంధన పైపులైన్లు, డిజిటల్‌మౌలిక వనరులు మిత్రదేశాలమధ్య కొనసాగించడమే భారత్ లక్ష్యమని అన్నారు. అంతకుముందు ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీని ఇజ్రాయెల్‌పార్లమెంట్ నెస్సెట్‌కు తోడ్కొని వెళ్లారు. ఇజ్రాయెల్‌కు గొప్పస్నేహితుడు భారతప్రధానిమోడీ అని అభివర్ణించారు. ఇజ్రాయెల్ ఇండియన్ కూటమిలో గొప్ప ఛాంపియన్ అని అన్నారు. ప్రపంచవేదికపై గొప్పనేతగా మోడీ ప్రకాశించారని కొనియాడారు. భారత్ ఇజ్రాయెల్‌సంబంధాలను గుర్తుచేసిన నెతన్యాహు ప్రధానిమోడీ తనకు స్నేహితుడికంటేఎక్కువని ఒక సోదరుడి వంటి వారని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 16 మంది డిప్యూటీ కలెక్టర్లు బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** రాష్ట్రంలో 16 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెయింటింగ్‌లో ఉన్న అదనపు కలెక్టర్ జి.పద్మజారాణిని గద్వాల జిల్లా డిఆర్వోగా, మేడ్చల్ డిఆర్వో హరిప్రియను మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కె.వెంకారెడ్డిని భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా, మెదక్ డిఆర్వో డి.భుజంగరావును ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా, సిసిఎల్ఏ అసిస్టెంట్ సెక్రటరీ వి.లచ్చిరెడ్డిని ఎస్టేట్ ఆఫీసర్‌గా, గద్వాల హౌజింగ్ బోర్డు పిడి టి.శ్రీనివాసరావును గద్వాల ఆర్డీవోగా, గద్వాల ఆర్డీవో ఎల్.అలివేలును గద్వాల హౌజింగ్ పీడీగా, సిసిఎల్ఏ అసిస్టెంట్ సెక్రటరీ పి.రామకృష్ణను నర్సాపూర్ ఆర్డీవోగా బదిలీ చేశారు. ఇక ఎల్లారెడ్డి ఆర్డీవో కె.పార్థసింహారెడ్డిని చేవెళ్ల ఆర్డీవోగా, నర్సాపూర్ ఆర్డీవో కె.మహిపాల్‌రెడ్డిన శేరిలింగంపల్లి తహశీల్దార్‌గా, మెట్‌పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్‌ను ఖమ్మం ఆర్డీవోగా, ఖమ్మం ఆర్డీవో జి.నర్సింహారావును మెట్‌పల్లి ఆర్డీవోగా, వెయిటింగ్‌లో ఉన్న పి.మాధవిదేవిని నల్లగొండ స్పెషల్ కలెక్టర్‌గా పిఏగా, డిప్యూటీ కలెక్టర్‌గా పదన్నోతి పొందిన ప్రభాకర్ రొద్దను ఎల్లారెడ్డి ఆర్డీవోగా, డిప్యూటీ కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఎడ్లను కూడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు. సికింద్రాబాద్ ఎస్టేట్ ఆఫీసర్ వి.అరుణను ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ సెక్రటరీ డిఎస్ లోకేశ్‌కుమార్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

## కాలేజీల్లో607 పోస్టుల భర్తీ

>> పేర్కొంది. దరఖాస్తులో దొర్లిన తప్పులు లేదా మెరిట్ లెక్కింపులో వ్యత్యాసాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బోర్డు సూచించింది. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన వెంటనే, వాటిని పరిశీలించి తుది మెరిట్ జాబితాను సిద్ధం చేస్తామని బోర్డు స్పష్టం చేసింది. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనల ప్రకారం మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరతను తీర్చడానికి ఈ నియామకాలు కీలకం కానున్నాయి. ఈ క్రమంలో మెరిట్ జాబితా ఆధారంగా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసి సాధ్యమయినంత త్వరగా కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

## ఉద్యోగులపై ఎఐ ప్రభావం

>> అంశాలపై శంతను నారాయణ్‌తో సిఎం చర్చించారు. తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలపై వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వ పరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు.

తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## మహిళలకు రూ.2,500

>> అధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు పూర్తి కానుండటంతో, ప్రభుత్వం పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 2,500, అదే విధంగా పెన్షన్ రూ 4,000 కు పెంపు పైన నిధులు కేటాయించేందుకు ఆర్థిక శాఖ సిద్ధమైంది. ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్ జర్నీ, ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ పథకాలు వంటివి కాంగ్రెస్ సర్కార్‌కు మంచి మైలేజీ వచ్చేలా చేసింది. దీంతో 2,500 రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని అమలు చేసినట్లయితే ఎన్నికల నాటికి రాష్ట్రంలో పురుషుల కంటే అధికంగా ఉన్న మహిళా ఓటర్ల ఆదరాభిమానాలు పొందవచ్చని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆర్థిక శాఖ అధికారులు ఈ పథకానికి సంబంధించి కసరత్తును యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాపై ఏ మేరకు భారం పడుతుందనేదానిపై అంచనాలు కడుతున్నారు. వివిధ పథకాల అమలుకు ఆదాయ పరిమితిని పరిగణనలోకి తీసుకుంటున్న సర్కార్ దీంతో పాటుగా, ప్రధానంగా రాష్ట్రంలోని మహిళలందరికీ కాకుండా వయోపరిమితిని ఆధారంగా చేసుకుని ఈ పథకాన్ని వర్తింపచేసే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం మహిళలు ఆసరా పెన్షన్లు అందుకుంటున్న అవి 57యేళ్లపైబడిన వృద్ధులకు మాత్రమే అమలు చేస్తోంది. అయితే అంతకన్నా తక్కువ వయసు ఉన్న మహిళలకు పెన్షన్ పొందే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఈ పథకం అమలులో 57 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి కాకుండా, ఈ లోపు వయస్సు ఉన్న వారికి అది కూడా ఎంత ఉండాలనే దాన్ని ప్రాతిపదికన తీసుకునేవీలుందనిఅధికారులు అంటున్నారు.

## స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి

>> నిత్యం వేలాది మంది భక్తులు తరలి వస్తున్న నేపథ్యంలో పట్టణ పరిశుభ్రతతోపాటు గోదావరి స్వచ్ఛతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గోదావరి నది కలుషితంకాకుండా భక్తులు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ వెంట తెచ్చుకున్న పాత బట్టలు, పూజా సామగ్రి, ఇతర వస్తువులను నదిలో వేయకుండా సూచించిన ప్రదేశాల్లోనే పడవేయాలని సూచించారు. నదిని పరిశుభ్రంగా ఉంచడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు ప్రతిరోజూ స్వచ్ఛ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహనపెంపొందించాలని కోరారు. ధర్మపురిలో పుట్టి పెరిగిన వాళ్లంతా తమ జన్మభూమికి రుణపడి ఉండి, ఈ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలో చేపట్టాల్సిన పనుల అంచనాలు సిద్ధం చేయడానికి 27న ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు ధర్మపురికి రానున్నట్లు చెప్పారు.

# సోదరా లొంగిపో.. మావోయిస్టు అగ్రనేత గణపతికి రామచంద్రరావు వేడుకోలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలతో పాటు క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు వరుసగా పోలీసులకు లొంగిపోతున్న నేపథ్యంలో అజ్ఞాతంలో వున్న ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి కూడా ఇదే తరహాలో లొంగిపోవాలని ఆయన సోద రుడు రామచంద్ర రావు కోరారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విజ్ఞప్తి చేశారు. దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీకి నా యకత్వం వహించిన గణపతి ప్రస్తుతం వయో భారంతో నక్సల్స్‌కు పట్టుగా వున్న ఛత్తీస్‌ఘడ్‌లో కాకుండా మరోచోట రహస్య షెల్టర్‌లో వుంటున్న ట్లు వార్తలు వస్తుండడం తెలిసిందే. ఈ షెల్టర్ నేపాల్ లేదా ఫిలిప్పైన్స్ కావచ్చని తాజా వార్తలు చెబుతున్నాయి. గణపతి సతీమణి విజయ ఇటీవల నేపాల్‌కు వెళడం ఇందుకు బలం చేకూరింది. ఈ నేపథ్యంలోనే గణపతిని తమకు అప్పగించాలని భారత్ నేపాల్‌ను కోరినట్లు వార్తలు వచ్చాయి. ఫి లిప్పైన్స్‌లోని జో ఆర్గనైజేషన్ కమిటీ ఆఫ్ మావో యిస్టు పార్టీ అండ్ ఆర్గనైజేషన్ ఆఫ్ సౌత్ ఏసియా (సిసిఓఎంపిపిఓఎస్‌ఎ) సంస్థ ఆధ్వర్యంలో కొనసా గుతున్న రహస్య షెల్టర్‌లో గణపతి తలదాచుకున్నట్లు ఈ వార్తలు చెబుతున్నాయి. 2001లో ఏర్పడ్డ ఈ సంస్థ దక్షిణాసియా దేశాలలో వున్న మావో యిస్టు పార్టీలు, నేతలతో సంబంధం కలిగివుండడంతో పాటు ఒకకికొకరు సహకరించేందుకు కృషి చేస్తుందని పోలీసుల వద్ద వున్న రికార్డులు చెబుతున్నాయి. మంగళవారం నాడు మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్ జీ, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డి, మల్ల రాజిరెడ్డిలు డిజిపి శివధర్ రె డ్డి ఎదుట లొంగిపోవడం తెలిసిందే. ఇదే సమయంలో గణపతి గురించి చర్చ వచ్చింది. గణపతి లొంగిపోతే మంచిదేనని డిజిపి చెప్పడం సంచలన ం రేపడం విదితమే. ఇలా ఓ వైపు గణపతి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్న నేపథ్యంలో ఆయన అన్న కుమారుడు కరీంనగర్‌కు చెందిన రామ చంద్రరావు బు ధవారం నాడు అ నూహ్యంగా మీడియా ముందుకు వచ్చారు. తన సోదరుడు గణపతి లొంగిపోవాలని ఆయన మీడియా సాక్షిగా కోరారు.



# రాజ్యసభ కోసం ఢిల్లీ కి పోను..

### - రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** రాజ్యసభ ఎంపికోసం ఢిల్లీ కి పోననీ రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో చిట్ చాట్ మాట్లాడుతూ గతంలో సౌత్ కి జాతీయ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్ష పోస్ట్ ఇవ్వాలని ఎఐసిసిని అడిగాననీ,అనుకోని కారణాల వల్ల నాకు ఆ పోస్ట్ రాలేదనీ చెప్పారు. నేను పార్టీ కోసం పనిచేశా, పనిచేస్తున్నాననీ, పార్టీ పరంగా రాజ్యసభ ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తే బాపుంటుందనీ ఆయన అభిప్రాయపడ్డారు.రాజ్యసభ ఎంపిగా అవకాశం ఇప్పించాలని సిఎం ను,టిపిసిసి చీఫ్ ను అడుగుతా అని ఆయన తెలిపారు. పార్టీ కి నేను చేసిన సేవ సిఎం రేవంత్‌రెడ్డికి, టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు కి తెలుసనీ ఆయన వివరించారు. హై కమాండ్ దృష్టిలో కూడా నేను ఉంటాననీ ఆశాభావం వ్యక్తంచేశారు. అర్హత ఉన్నవారికి పదవులు ఇవ్వాలి.కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తకి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చిన సంతోషమే అని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే మా ముందు ఉన్న కర్తవ్యం అని ఆయన పునరుద్ఘాటించారు.

## నీటిపారుదలశాఖ అడ్మిన్ ఇఎన్‌సీగా శ్రీనివాస్ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:** సాగునీటినీటి రంగంలో కీలక మైన ఇంజినీర్ ఇన్ చీఫ్ (అడ్మిన్)గా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కామారెడ్డిలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా పనిచేస్తున్న తమటం శ్రీనివాస్‌కు ఈఎన్సీ (అడ్మిన్)గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఈఎన్సీ అడ్మిన్‌గా ఉన్న రమేశ్‌ను ఇటీవలే ఈఎన్సీ జనరల్‌గా నియమించారు. దీంతో అడ్మిన్ స్థానం ఖాళీ అయింది.

పరిపాలనా అవసరాలు, శాఖలో ఖాళీ ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ నియామకాన్ని చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు శ్రీనివాస్ ఈ బాధ్యతలను నిర్వహించ నున్నారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

నం: B/SG టెండర్ ప్రకటన/27-28/2025-26 తేదీ : 23.02.2026

భారత రాష్ట్రపతి తరపున, కింద సంతకం చేసినవారు తేదీ: 18.03.2026న 15.30 గంటల వరకు కింది పనుల కోసం E-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం. & తేదీ: SCR-BZA-SNT-E27-OT-2025-26 తేదీ: 23.02.2026 పని పేరు: COP షెల్టర్‌లకు సంబంధించి టెలికాం పనులను నిర్వహించడం, ప్లాట్‌ఫామ్ ఉపరితలం, సర్క్యులేటింగ్ ప్రాంతం, మాడ్యులర్ టాయిలెట్‌లు, విజయవాడ డివిజన్‌లోని బహుళ స్టేషన్‌లలో ఒక సంవత్సరం పాటు వెయిటింగ్ హాళ్లు మరియు ఎస్కలేటర్ల ఏర్పాటు. టెండర్ విలువ (రూ): 7,31,59,218.90 బయానా (రూ): 515800 పూర్తి చేయు కాలం: 12 నెలలు

క్ర.సం.: 02 టెండర్ నం. & తేదీ: SCR-BZA-SNT-E28-OT-2025-26 తేదీ: 23.02.2026 పని పేరు: విజయవాడ డివిజన్: S & T సంబంధాలలో ఏర్పాట్లు CDO/BZA, MTM, NS, COA & WD/BZA యొక్క C&W డిపోలలో CCTV నిఘా కెమెరాలు ఏర్పాటు. టెండర్ విలువ (రూ): 2,18,97,598.00 బయానా (రూ): 259500 పూర్తి చేయు కాలం: 12 నెలలు

ముగింపు తేదీ మరియు సమయం: సమయం 15.30 గంటలు తేదీ 18.03.2026

1. టెండర్ నిబంధనలు / ఇతర వివరాలు పనుల పేరు యొక్క పూర్తి వివరాలు, పైన పేర్కొన్న పనుల సారూప్యత, అర్హత ప్రమాణాలు మొదలైనవి వెబ్‌సైట్‌లో ప్రచురితమైన "www.ireps.gov.in" టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి

2. ఏదైనా టెండర్‌కు ఏవైనా మార్పులు / సవరణను గమనించడానికి టెండర్ ముగింపు తేదీకి ముందు "www.ireps.gov.in" వెబ్‌సైట్‌ను సందర్శించవలసినదిగా కాగోరు టెండరుదారులకు

3. టెండర్ నోటీసు డివిజనల్ రైల్వే మేనేజర్ (సిగ్నల్ మరియు టెలికాం), ఎస్.సి. రైల్వే విజయవాడ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడుతుంది.

4. ఎటువంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ



ఇ-టెండర్ ప్రకటన నంబరు. C/E.29/Elec/M/SC/41 & 42/PA/OT/2025-26 తేదీ : 23.02.2026

భారత రాష్ట్రపతి తరపున, క్రింద సంతకందారు 16.03.2026న 15.00 గంటల వరకు క్రింద ఇవ్వబడిన పని కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు

క్ర.సం.: 01 ఇ-టెండర్ నం.: C/E.29/Elec/M/SC/41/PA/OT/2025-26 ఇ-టెండర్ సం. E-M-SC-41-O T - 2 0 2 5 - 2 6 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయిన్ టెనెన్స్ డిపార్ట్మెంట్ - (i) బీదర్ రైల్వేలో స్టేషన్ రోడ్ నం. 1 & రోడ్ నం. 3 కోసం బల్లాస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా ఏర్పాట్లు (ii) PRLI వద్ద లూప్ లైన్-1 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా వ్యవస్థ (iii) సిర్పూర్ కాగజ్ నగర్ - రోడ్ 5 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా వ్యవస్థ సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు 5 & 6 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ ఏర్పాటు (iv) KRMR వద్ద బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు లూప్ లైన్-1 కోసం త్వరిత నీటి సరఫరా వ్యవస్థ - విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ): 8,02,43,401.00 బయానా (రూ): 5,51,200.00 CTF (రూ): 0.00 పూర్తి చేయు కాలం: 6 నెలలు

క్ర.సం.: 02 ఇ-టెండర్ నం.: etender No. C/E.29/Elec/M/SC/42/PA/OT/2025-26 etender No.E-M-SC-42-OT-2025-26 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం - షెడ్యూల్ A - SC డివిజన్ పై విస్తరించిన ప్లాట్‌ఫారమ్‌లపై లైటింగ్ ఏర్పాటు షెడ్యూల్ B - CHZ - స్టేషన్‌కు అభివృద్ధి/ మెరుగుదలలు చర్లపల్లిలో టెర్మినల్ స్టేషన్ సౌకర్యాలకు బదులుగా PF1 2 & 3 పై 2వ ప్రవేశద్వారం వైపు భవనం, సర్క్యులేటింగ్ ప్రాంతం మరియు పూర్తి నిడివికి COP ఏర్పాటు - విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ): 3,85,20,131.40 బయానా (రూ): 3,42,600.00 CTF (రూ) : 0.00 పూర్తి చేయు కాలం: 6 నెలలు

టెండర్ షరతులు / ఇతర వివరాలు "www.ireps.gov.in" లోని IREPS వెబ్‌సైట్‌లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏవైనా మార్పులు ఉంటే వాటినిలో పొల్గొనవచ్చు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (M), సికింద్రాబాద్



ఇ-టెండర్ ప్రకటన నం. C/E.29/Elec/M/SC/43/PA/OT/2025-26 తేది : 23.02.2026

భారత రాష్ట్రపతి తరపున, క్రింద సంతకందారు 17.03.2026న 3.00 గంటల వరకు క్రింద ఇవ్వబడిన పని కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు

క్ర.సం.: 01 ఇ-టెండర్ నం.: etender No. C/E.29/Elec/M/SC/43/PA/OT/2025-26 etender No.E-M-SC-43-OT-2025-26 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయిన్‌టెనెన్స్ డిపార్ట్‌మెంట్: BTNR, CDNR, HTCY, BRBD, GDQ, SEM, NAW and Ct స్టేషన్ల క్రింద Sr.DEN/West/SC అధికార పరిధిలో ఉన్న ప్రస్తుత పాత నీటి ట్యాంకుల రీప్లేస్‌మెంట్ - విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ): 46,26,285.00 బయానా (రూ): 92,500.00 CTF (రూ): 0.00 పూర్తి చేయు కాలం: 6 నెలలు

టెండర్ షరతులు/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ "www.ireps.gov.in"లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏవైనా మార్పులు ఉంటే వాటిలో పొల్గొనవచ్చు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (M), సికింద్రాబాద్



టెండర్ ప్రకటన నం. LGD/L/21/2025-26-OT తేది : 24.02.2026

భారత రాష్ట్రపతి తరపున టెండర్ నం. Dy. CEE/LGDS ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు LGD/L/21/2025-26/OT-ఈ-టెండర్-ముగింపు తేదీ 21.03.2026 15:00 గంటలకు. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ వరకు మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అందుకున్న ఏదైనా అటువంటి మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

కాంట్రాక్టర్లు ఈ టెండర్‌కు ఎదురుగా ఎర్నింగ్ మనీ (బిడ్ సెక్యూరిటీ) కోసం చెల్లింపులు చేయడానికి అనుమతించబడతారు ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదు రూపంలో లేదా షెడ్యూల్ చేయబడిన వాణిజ్య బ్యాంక్ నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌గా సమర్పించబడుతుంది లేదా టెండర్ పత్రాలలో పేర్కొన్న విధంగా ఆమ చేయబడుతుంది. టెండర్ పత్రాలలో పేర్కొన్న విధంగా టెండర్ పత్రాలలో పేర్కొన్న విధంగా టెండర్లు సమర్పించబడతాయి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-VIA ప్రకారం ఉంటుంది మరియు బిడ్ చెల్లుబాటు వ్యవధి తర్వాత 60 రోజుల వరకు చెల్లుతుంది. బిడ్‌ల సమర్పణ గడువు తేదీ నుండి 5 పని దినాలలోపు అసలు బ్యాంక్ గ్యారెంటీని టెండర్ డాక్యుమెంట్‌లో సూచించిన నామినేట్ చేయబడిన అధికారికి వ్యక్తిగతంగా అందజేయాలి. ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో B.G. యొక్క స్కాన్ చేసిన కాపీని సమర్పించకపోవడం మరియు/లేదా పేర్కొన్న వ్యవధిలోపు అసలు B.G. సమర్పించకపోవడం బిడ్‌ను పూర్తిగా తిరస్కరించడానికి దారితీస్తుంది.

క్ర.సం.: 01 టెండర్ నం.: LGD/L/21/2025-26/OT పని వివరణ: S&T వర్క్‌షాప్, మెట్టుగూడలో పాతబడిన విద్యుత్ ఆస్తుల రీప్లేస్‌మెంట్ & రివైరింగ్ పనులు ప్రకటిత విలువ (రూ): 2,68,62,032/- (రూపాయలు రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ముప్పై రెండు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ (రూ): 2,84,300/- పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు అంగీకార పత్రం జారీ చేసిన తేదీ నుండి ముగింపు తేదీ: 21.03.2026 15.00 గంటలకు

1. వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

2. టెండర్ పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

మరిన్ని టెండర్ షరతులు/వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉంది) మరియు టెండర్ పత్రాలు, సవరణను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ ని సందర్శించండి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్



టెండర్ నం. 41_2025-26_Sr.DEE_TRD_HYB, తేది : 21.02.2026

భారత రాష్ట్రపతి తరపున Sr.DEE/TRD/HYB ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్ నెం. 41_2025-26_Sr.DEE/TRD/HYB తేదీ: 21.02.2026, ముగింపు తేదీ: 18.03.2026, 15:00 గంటలకు. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అలాంటి ఏదైనా మాన్యువల్ ఆఫర్‌ను విస్మరించబడుతుంది.

క్ర.సం.: 01 పని వివరణ: SW(i): హైదరాబాద్ డివిజన్ - LC 18 JB స్థానంలో 2 లేన్ ROB నిర్మాణం JKMBDHN సెక్ష యాన్ SW(ii) : హైదరాబాద్ డివిజన్ - ప్రపోజ్ LC నెం. 254 స్థానంలో LHS నిర్మాణం సఫిల్‌గూడ వద్ద - ఎలక్ట్రికల్ TRD ఏర్పాట్లు. ప్రకటించిన టెండర్ విలువ (రూ): 43,61,727.55/- బయానా (రూ): 87,200.00/- పూర్తి వ్యవధి: 6 నెలలు ముగింపు తేదీ: 18.03.2026

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: సీనియర్ DEE/TrD/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TRD, హైదరాబాద్

A2550

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


# కాంపిటీటివ్ ఫెడరలిజం వైపు అడుగులు ప్రమాదకరం

### - కేంద్రం సెస్‌లు తగ్గించడమే రాష్ట్రాలకు ఆర్థిక పరిపుష్టి
### - దువ్వూరి సుబ్బారావు, మన్‌టేక్‌సింగ్ అహ్లువాలియా

**హైదరాబాద్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** భారత ఆర్థిక సమాఖ్య నిర్మాణంను జాతీయస్థాయిలో విస్తృతంగా చర్చజరిపి అంతర్జాతీయ ఆర్థిక అనుభవాలతో పునర్వ్యవస్థీకరణచేయాల్సి న అవసరం ఉదని ఆరోగ్యకమైన పోటీ,సహాకరం వంటివి దేశంలోని వివిధ రాష్ట్రాలమధ్య తగ్గి అంతరాలు ఏర్పడి అవాంఛనీయమైన పోటీ తత్వం ఏర్పడుతోందని రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ డాక్టర్ సుబ్బారావు, ప్రణాళికాసంఘం మాజీ డిప్యూటి వైస్ ఛైర్మన్ మాన్‌టేక్ అహుల్‌వాలియా అన్నారు. బుధవారంహైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సెస్‌లు వేయడం తగ్గిస్తేనే రాష్ట్రాలకు ఆర్థిక పుష్టి కలుగుతోందని సెస్‌లు వేసే విధానం పూర్తిగా మానుకోవాలని తెలిపారు. సుస్థిర అభివృద్ధి సాధించడానికి వ్యయ నియంత్రణ స్వయం ప్రతిపత్తి,రుణాలుతీసుకొనే పరిమితులు వనరులు పెంచే అధికారంలో కేంద్రం,రాష్ట్రాల మధ్య చీలిక స్పష్టంగా కనపడుతోందని వారు పేర్కొన్నారు. జిడిపి అభివృద్ధి అంశంగా తీసుకొనడంతో నేటికి 16 ఆర్థిక సంఘం ఒక పాఠ్యపుస్తంగా మారిందని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను మార్కెట్ ఆధారితంగా,ప్రపంచీకరణలో భారత దేశం సమీకృత గుర్తింపు లభించేలా రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం విభిన్నరాజకీయాలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థను రూపొంచారన్నారు.

# జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదికపై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు బుధవారం హైకోర్టులో జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై విచారణ కొనసాగింది. నివేదికను రద్దు చేయాలంటూ గతంలో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ సీఎస్ ఎస్ కే జోషి పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా హరీశ్‌రావు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ పరిధి దాటి వ్యవహరించిందని, కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ చట్టం ప్రకారం ఘోష్ కమిషన్ నివేదిక చెల్లదన్నారు. మేడిగడ్డ పిల్లర్ కుంగిపోతే ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిందని. ఏం జరిగిందో నివేదిక ఇవ్వాల్సి న బాధ్యత మాత్రమే కమిషన్‌పై ఉంటుందని వాదించారు. కమిషన్ తన పరిధి దాటి నివేదిక ఇచ్చినందున ఆ నివేదిక చెల్లదని వాదించారు. వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణలో మాజీ సీఎం కెసిఆర్ తరఫున న్యాయవాది శేషాద్రినాయుడు వాదనలు వినిపించనున్నారు.

# యూ ట్యూబర్ అన్వేష్‌పై లుకవుట్ నోటీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన వివాదాస్పద యూ ట్యూబర్ అన్వేష్ అలియాస్ నాగాన్వేష్‌పై సిటీ పోలీసులు బుధవారం నాడు లుకవుట్ నోటీసులు జారీ చేశారు. భారత్‌పై విద్వేషంతో కూడిన వ్యాఖ్యలు చేయడం, రామాయణ, మహాభారత గ్రంథాల గురిం చి అనుచిత వ్యాఖ్యలు చేసి భక్తుల మనోభావాలను కించపరిచినందుకు ఏడాది క్రితం అన్వేష్‌పై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదవడం తె లిసిందే. సినీ నటి కరాటే కల్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్వేష్‌పై కేసు నమోదుకాగా ఈ కేసులో అతన్ని విచారించేందుకు పోలీసులు పలుమార్లు ప్రయత్నించినా ఇప్పటి వరకు హాజరు కాలేదు. ఓవైపు తనపై కేసు నమోదైనా అన్వేష్ మాత్రం భారత్‌పై విద్వేషకర వ్యాఖ్యలు కొనసాగిస్తూనే వుండ డంతో అతని ఇన్‌స్టాగ్రాం అకౌంట్‌ను పోలీసులు బ్లాక్ చేయించారు. దీనిపై అన్వేష్ స్పందిస్తూ తాను మరో అకౌంట్‌ను ప్రారంభించినట్లు తెలిపాడు. విదేశాల్లో వుంటూ అక్కడి నుంచి యూ ట్యూబ్ నిర్వహిస్తున్న అన్వేష్‌పై మరిన్ని ఫిర్యాదులు రావడంతో అతనిపై లుకవుట్ నోటీసులు జారీ అయ్యా యి. ఈ నోటీసు ఆధారంగా అన్వేష్ పాస్‌పోర్టు రద్దు చేయడంతో పాటు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి తరహాలో అతన్ని వెనక్కు రప్పించి అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు.

# ఇల్లందులో ఘోర ప్రమాదం

## ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

### పెళ్లి వేడుకకు వెళుతుండగా కబళించిన మృత్యువు

### రెండు బైకులు ఢీకొని కిందపడగా పైనుంచి దూసుకెళ్లిన లారీ

**ఇల్లందు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** శుభకార్యానికి వెళ్తున్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా చీకట్లు ముసురుకున్నాయి. నవ్వుతూ సాగుతున్న ప్రయాణం మృత్యుమార్గంగా మారింది. ఇల్లందు మండలం సుదిమల్ల స్టేజి సమీపంలోని జగదాంబ గుంపిపు వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రమాదం జరిగిందిలా.. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఇల్లందు మండలం కొల్లాపురం గ్రామానికి చెందిన పాయం సురేశ్, పాయం చిన్ని, పాయం ధనలక్ష్మి (45), జయశ్రీ (13) ఒకే కుటుంబ సభ్యులు. వీరంతా కలిసి బుధవారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలపై ఒక వివాహ వేడుకకు హాజరయ్యేందుకు బయలుదేరారు.జగదాంబ గుంపిపు వద్దకు చేరుకోగానే, అనుకోని విధంగా ఈ రెండు బైకులు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. దీంతో బైకులపై ఉన్న నలుగురు నియంత్రణ కోల్పోయి రోడ్డుపై పడిపోయారు. దురదృష్టవశాత్తు అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఒక లారీ, రోడ్డుపై పడిన వారిపై నుండి దూసుకెళ్లింది.ఘటనా స్థలంలోనే ఇద్దరి మృతిఈ భీకర ప్రమాదంలో పాయం ధనలక్ష్మి (45), జయశ్రీ (13) శరీరాలపై నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. రోడ్డుపై రక్తం ఏరులై పారడంతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది. మిగిలిన ఇద్దరు తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి విలవిల్లాడారు.పోలీసుల సత్వర స్పందసమాచారం అందుకున్న వెంటనే ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండటంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంబులెన్సులు అందుబాటులో ఉన్న ఆటోల ద్వారా వారిని వెంటనే ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

# జెఇఇ మెయిన్ ఫలితాలలో రెసోనెన్స్ ప్రభంజనం

### జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు - 63 మంది విద్యార్థులకు 99 పైగా పర్సంటైల్



**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్ 2026 (సెషన్-1) ఫలితాల్లో నగరంలోని రెసోనెన్స్ ప్రభంజనం సృష్టించింది. రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది. తాజా ఫలితాల్లో 63 మంది విద్యార్థులు 99శాతానికి పైగా పర్సంటైల్ సాధించారు. మరో 505 మందికి పైగా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 99శాతం మార్కులతో సత్తా చాటారు. ఐఐటీ జేఈఈ శిక్షణలో రెసోనెన్స్ అగ్రగామి అని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. ఈ సందర్భంగా మాదాపూర్‌లోని ఆశ్రయ్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను, తల్లిదండ్రులను, అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా... రెసోనెన్స్ విద్యా సంస్థల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ... జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1లో రెసోనెన్స్ విద్యార్థులు మరోసారి అసాధారణ ప్రతిభ కనబరిచారన్నారు. క్రమశిక్షణతో కూడిన అభ్యసనం, పట్టుదలే ఈ విజయానికి నిదర్శనమన్నారు. రెసోనెన్స్ నిర్మాణాత్మక పాఠ్య ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, వ్యక్తిగత మార్గదర్శకత్వం ఎంత ప్రభావవంతంగా పని చేస్తాయో? ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఫలితాలు విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో, విద్యార్థుల కలలను సాధించే దిశగా నడిపించడంలో రెసోనెన్స్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయని చెప్పారు. తమ సమగ్ర విద్యా వ్యవస్థ, నిరంతర పని తీరు, పర్యవేక్షణ, కేంద్రీకృత ప్రిపరేషన్ వ్యూహాలు... జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా చేస్తున్నాయని వివరించారు. జేఈఈ మెయిన్ 2026 సెషన్ -1లో రెసోనెన్స్ విద్యార్థులు సమృద్ధి భట్టాచార్య 99.988, రేవంత్ వంగల 99.982, సాకేత్ రెడ్డి బొమ్మడి 99.932, బూనేటి ఆదిత్యారెడ్డి 99.918, శెట్టిపల్లి అన్విత రెడ్డి 99.915 సాధించారని వివరించారు. అనంతరం రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రాల సిఓఓ మార్కండేయ మాట్లాడారు.

# ఫాల్కన్ గ్రూప్ గోల్‌మాల్‌లో కంపెనీ మాజీ సిఓఓ అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రెండేళ్ల క్రితం సైబరాబాద్ కేంద్రంగా వెలుగు చూసిన ఫాల్కన్ గ్రూప్ కంపెనీ గోల్‌మాల్ వ్యవహారంలో కీ లక నిందితుడు మాజీ సిఓఓ వికాస్ కుమార్ సక్కరే (48)ను సిఐడి పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ చారు సిన్హా బుధవారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్‌లో 2024లో ఏర్పాటైన ఈ కంపెనీ అధిక వడ్డీ ఆశచూపి 7056 మంది అమాయకుల ను ంచి 4215 కోట్ల రూపాయల డిపాజిట్లను వసూలు చేసింది. ఇందులో 4065 మంది 792 కోట్ల రూపాయలు నష్టపోయి తాము మోసపోయామ ని గ్రహించి సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీనిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగా ఆ తరువాత బాధితుల సంఖ్య వేలల్లో వుండడం, దేశ వ్యాప్తంగా కంపెనీ అక్రమాలకు పాల్పడడంతో ఈ కేసును సిఐడికి బదలాయించారు. ఈ కేసులో కంపెనీ ఎండి అమర్‌దీప్ కుమార్ సహా పలువురు నిందితులు ఇప్పటికే అరెస్టవగా భారీగా ఆస్తులను జప్తు చేశారు. ఈ కేసుకు సంబంధించి తాజాగా మాజీ సిఓఓ వికాస్ కుమార్ స క్కరే శివార్లలోని హైదర్షాకోట్‌లోని తన ఇంట్లో పట్టుబడ్డాడు.

# తెలుగు రాష్ట్రాల కోర్టులకు మళ్లీ బాంబు బెదిరింపులు

### కోర్టుల కార్యకలాపాలకు అంతరాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు గుర్తు తెలియని అగంతకుల బాంబు బెదిరింపులు ఆగడం లేదు. పది రోజుల క్రితం తెలంగాణతో పాటు ఎపి కోర్టులకు బాంబు బెదిరింపులు రాగా ఆ తరువాత తెలంగాణలోని నాంపల్లి, కరీంనగర్ కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. తాజాగా బుధవారం నాడు తెలంగాణ హైకోర్టుతో పాటు నాంపల్లి సిబిఐ కోర్టుకు వైజాగ్ జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బాంబు బెదిరింపుల కారణంగా పోలీసులు జాగిలాలను రంగంలో దించి ముమ్మరంగా గాలింపు చేబట్టారు. ఇదే సమయంలో పేలుడు పదార్థాల ని పుణులను రప్పించి గాలింపు చేబట్టారు. చివరకు ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ బాంబులు కానీ లేక పోవడంతో అందరు ఊపిరి పీలేఛ్చుకున్నా రు. కాగా బాంబు బెదిరింపుల కారణంగా కోర్టు కార్యకలాపాలకు కొన్ని గంటల పాటు అంతరాయం ఏర్పడింది.

# పసికందు హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం

### - హంతకులకు వత్తాసు పలుకుతున్న డిఎస్పీ, ఎస్సై
### వెంటనే వారిని విధుల నుంచి తప్పించాలి
### - డిజిపిని కోరిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డ హత్య ఘటనలో బాధ్యులపై హత్యానేరం నమోదు కేసును జాప్యం చేస్తున్న నాగర్‌కర్నూలు పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డిని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిపాప హత్య ఘటన విషయమై బుధవారం వారు డిజిపికి ఫిర్యాదు చేశారు.

కుమ్మెర గ్రామంలో దైవ దర్శనం కోసం వెళ్లిన వారిని కులం పేరుతో దూషించి, దౌర్జన్యం, దాడి చేయడంతోపాటు బాధితుడు గణేష్ రెండు నెలల పసి బిడ్డను గ్రామ అగ్రకులానికి చెంది ఉంద్యాల శ్రీనివాస్‌రెడ్డి (తండ్రి నారాయణరెడ్డి), సంగెం మధుసూదన్‌రెడ్డి (తండ్రి తిరుపతిరెడ్డి), గొంది శ్రీకాంత్‌రెడ్డి (తండ్రి జంగారెడ్డి), సంగెం విష్ణువర్ధన్‌రెడ్డి (తండ్రి రుక్మారెడ్డి), దేంది కన్నారెడ్డి (తండ్రి ఉపేందర్‌రెడ్డి), కటికే నరేష్ (తండ్రి జయజి), కంకణాల తుకారాంరెడ్డి (తండ్రి హనుమంత్‌రెడ్డి), కంకణాల సతీష్‌రెడ్డి (తండ్రి తుకారాంరెడ్డి), కంకణాల మదన్‌రెడ్డి (తండ్రి గాలిరెడ్డి) హత్య చేశారని లేఖలో ఆరోపించారు.

# బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ఘటనలపై చర్యలు తీసుకోండి

### శాంతిభద్రతల వైఫల్యంపై డిజిపికి రాష్ట్ర బిజెపి నాయకుల ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వరుస హింసాత్మక ఘటనలు శాంతిభద్రతలపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. ఈమేరకు రాంచందర్ రావు ఆధ్వర్యంలో నాయకుల బృందం రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు లేఖను అందించారు. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు, వేముల అశోక్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, బిజెపి మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ లేఖలో కామారెడ్డి జిల్లా బాన్సు వాడ, కామారెడ్డి పట్టణం, నిజామాబాద్ జిల్లా రుద్రూర్ ప్రాంతాల్లో జరిగిన మూడు తీవ్రమైన సంఘటనలను ప్రస్తావించారు. ఇవన్నీ రాష్ట్రంలో చట్టసువ్యవస్థ పూర్తిగా క్షీణించిందనడానికి నిదర్శనమం అన్నారు. ఈ మూడు ఘటనలపై ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో చట్టంపై విశ్వాసం కలిగించాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అదేవిధంగా బిజెపి కార్యకర్తలపై బనాయించిన తప్పుడు కేసుల ఉపసంహరించుకోవాలని డిజిపికి సమర్పించిన లేఖలో పేర్కొన్నారు. డిజిపి శివధర్ రెడ్డిని కలిసిన అనంతరం మీడియాతో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తీవ్రంగా దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాన్సు వాడ, కామారెడ్డి, రుద్రూర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వరుస ఘటనలు రాష్ట్రంలో మత ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులపై డిజిపికి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. బాన్సు వాడ ఘటనపై మాట్లాడుతూ, ఒక హిందూ యువతి భక్తి గీతాలు వినడాన్ని అభ్యంతరం చెప్పి ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేయడం, అవమానించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తతను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఈ ఘటనకు నిరసనగా హిందూ సంస్థలు బంద్‌కు పిలుపునివ్వగా, ఆ సందర్భంలో ప్రధానంగా భారతీయ జనతా పార్టీకి చెందిన హిందూ యువకులనే లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకపక్షంగా అరెస్టులు చేశారని విమర్శించారు. సుమారు 27 మందిని జైలుకు పంపడమే కాకుండా, మరికొందరిని అప్స్కాండింగ్‌గా చూపుతూ వారి కుటుంబాలను వేధిస్తున్నారని అన్నారు. కామారెడ్డిలో, బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గుంపుగా వచ్చారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-వేలం లీజింగ్ ద్వారా వ్యాపార సంబంధిత ఆర్జన కాంట్రాక్ట్‌లు ఇవ్వటానికి గుంటూరు డివిజన్ యొక్క కంబైన్డ్ నెలవారీ పట్టిక

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు IREPS వెబ్ పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ నమూనా ద్వారా ఇ-బిడ్స్ ఆహ్వానిస్తున్నారు. కేటరింగ్ పట్టిక మరియు వాటర్ వెండింగ్ మెషీన్ (WVMs) యొక్క వివరాలు ఈ క్రింది విధంగా ప్రచురింపబడినవి.

10.03.2026న వాటర్ వెండింగ్ మెషీన్‌లు (WVMs) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ

| క్ర. సం | కాంట్రాక్ట్ యొక్క రకం | స్టేషన్ | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా విలువ | వేలం ప్రారంభించబడు తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| 1 | WVM | క్లస్టర్-4 (SAP, PGRL, NDKD & MCLA) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |
| 2 | WVM | క్లస్టర్-5 (MRGA & NLDA) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |
| 3 | WVM | వినుకొండ (VKN) (ప్లాట్‌ఫారం 1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |
| 4 | WVM | సహాయపురం (SYM) (ప్లాట్‌ఫారం 1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |
| 5 | WVM | దొనకొండ (DKD) ప్లాట్‌ఫారం 1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |
| 6 | WVM | కంబం (CBM) ప్లాట్‌ఫారం 1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |
| 7 | WVM | గిద్దలూరు (GID) ప్లాట్‌ఫారం 1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 10.03.2026 యొక్క 11.00 గం. |

17.03.2026న క్యాటరింగ్ దుకాణం ఇ-వేలం

| క్ర. సం. | కాంట్రాక్ట్ యొక్క రకం | స్టేషన్ / లొకేషన్ | రిజర్వుడు కొరకు | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా విలువ | వేలం ప్రారంభించబడు తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | జ్యూస్ బార్ | మార్కాపూర్-D (PF No.1) | మహిళలు-సాధారణ | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 17.03.2026 యొక్క 12.00 గం. |
| 2 | జ్యూస్ బార్ | గిద్దలూరు-D (PF No.1) | సాధారణ | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 17.03.2026 యొక్క 12.00 గం. |

ఇ-టెండర్‌లలో పాల్గొనటానికి, ఇ-వేలం లీజింగ్ IREPS లో వారంతటవారే రిజిస్టర్ మరియు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందటం టెండర్‌దారుని యొక్క బాధ్యత అయివున్నది. రిజిస్ట్రేషన్ కొరకు ముందుగా అవసరమైనవి మరియు IREPS పోర్టల్ ద్వారా ఇ-వేలం లీజింగ్‌లో పాల్గొనటానికి www.ireps.gov.in పోర్టల్ యొక్క మార్గదర్శకాలు మరియు మేన్యువల్ క్రింద అందుబాటులో ఉన్నాయి. పిలుపు వచ్చినప్పుడు క్రింది సంతకందారుని కార్యాలయానికి టెండరుదారుడు అవసరమైన డాక్యుమెంట్‌లను దాఖలు చేయవలెను. టెండర్‌తో సంబంధించిన అవసరమైన డాక్యుమెంట్‌ల అప్‌లోడింగ్ లేదా చెల్లింపు సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఆటంకాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్‌లో నిర్దేశిత నిబంధనలన్నీ సఫలం చేయని టెండర్లు వచ్చినా అవి మొత్తానికి తిరస్కరింపబడతాయి. www.ireps.gov.in పోర్టల్‌లో యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో పై టెండర్ యొక్క పూర్తి వివరాలు అందుబాటులో ఉన్నాయి.

A2556 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

వార్త


పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్టు లెక్క.

-జాన్సన్

# అన్నదాతకు 'అకాల' కష్టాలు

కాలంకాని కాలంలో పొద్దుపొడిచినా, వాన కురిసినా, చీకటి విప్పారినా విచిత్రమే. అంతే కాదు వరుణదేవుని కరుణాకటాక్షాలకోసంఎదురు చూసి నిరుత్సాహపడే రైతుకు పంట పనమీదనో, పండు చెట్టుకో వేలాడుతున్నప్పుడు వరుణుడు కాస్సేపు బీభత్సం సృష్టించినా మిగిలేది దు:ఖమే. ఆ దుఃఖప్రాప్తికి కారణం వాతావరణ మార్పులే. నిన్న,మొన్న తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విరివిగా కురిసాయి. పంట పరిపక్వ దశలోనూ, దిగుబడులు వచ్చే సమయంలో చిన్నపాటి చినుకయినా పంట ఊపిరి తీస్తుంది. అదే జరిగింది. పగటి పూట ఎండలున్నా రాత్రిపూట తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. కొన్ని చోట్ల ఈదురు గాలులు వీచాయి. ఈదురు గాలికి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడి బాగా విద్యుత్ అంతరాయమయ్యింది. తెలంగాణలోని కాళేశ్వరం, పూస్కపల్లి, మజీద్ పల్లిలో అక్కడక్కడ చేలో ఆరబోసిన మిరపపంట తడిసిపోయింది. మజీద్ పల్లిలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేల కొరిగింది. వాతావరణ మార్పులకు మామిడిపూత రాలిపోతోంది. ఇప్పుడే మామిడి సీజన్. ఈ సీజన్‌లో వాతావరణంలో తేడా వచ్చి పూత రాలిపోతే మామిడి రైతును ఆ దేవుడు కూడా రక్షించలేడు. చెన్నూరు మండలంలోని కన్నెపల్లి గ్రామానికి రహదారిలో ఎల్లబోయిన్ మల్లేష్‌కి ఐదెకరాల మామిడితోట ఉంది. మంచి దిగుబడి, సస్య రక్షణ కోసం ఎంతో ఖర్చుచేశాడు. తీరా వాతావరణంలోని మార్పులు మామిడి పూత మీదపడింది. దాంతో ఇంట్లో పురుగుమందు తాగగా ఆదివారం మృతి చెందాడు. మరెందరో మామిడి రైతులు అకాల వర్షానికి భీతిచెంది ఆందోళనగా ఉన్నారు. ఖానాపూర్ మండలంలో భారీ ఎత్తు మామిడి పూత రాలిపోయింది. నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన పసుపుకొమ్ములు తడిసాయి. మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తీసుకొచ్చిన పసుపు పంట తడిసింది. కాగా రైతులు టార్పిలిన్‌లు కప్పాలని ప్రయత్నించే లోపు బాగా తడిసి, నీరు నిల్వ ఉండిపోయింది. జిల్లాలో 24వేల ఎకరాల్లో పసుపు సాగు జరిగింది. మొత్తమంతా వాన దేవుడిపరమే. ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటకు చాలా నష్టమైంది. ఉత్తర, దక్షిణ కోస్తాల్లో పంటలు నేలనంటాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోని వికారాబాద్, తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు కురిసాయి. గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అకాలవర్షాలు రైతులే కాదుచిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. జొన్న, పత్తి మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. వరి,నువ్వు, శనగ, పెసర,మిర్చి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఈసారి వాతావరణ మార్పు ఏ ప్రాంతాన్నో కాకుండా దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ అకాల వర్షాలు చుట్టుముట్టాయి. దక్షిణ కర్ణాటక నుంచి మరత్వాడ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. పశ్చిమ బెంగాల్ గ్యాంగ్‌టక్ ప్రాంతం నుంచి తూర్పు కోస్తాంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా మరో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. చినుకులు ఉండేది రెండే రోజులైనా వాన బీభత్సం పంటలను వర్షార్పణం చేసింది. వర్షం వస్తున్నప్పుడు వచ్చే శబ్దాలేమిటో తెరిపిచ్చాక కానీ తెలియదు. పంట నష్టమూ అంతే. అకాల వర్ష పర్యవసానం ఎన్నో వృక్షాలను నేలకూల్చింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం మామిడి రైతు పరిస్థితి దుర్భరంగా మారింది. చలి తీవ్రత వలన పూత ఆలస్యమైంది. తీరా పూత మొదలయ్యాకపండయ్యే సమయంలో ఎలాంటి అకాల వర్షాలు వచ్చినా రైతునెత్తి మీద పిడుగుపడినట్లే. నవంబర్‌లో రావాల్సిన పూత జనవరిలో వచ్చింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో పూత మెరుగ్గాఉంది. ఇక తాజా వాతావరణ మార్పులతో చీడపీడలు ఆశించి బూజు పట్టి పిందెలు రాలిపోతున్నాయి. తెలంగాణ జిల్లాల్లో మొన్న రాత్రి మంచి వర్షం కురిసింది. మామిడి దిగుబడులు బాగా తగ్గిపోతాయని రైతాంగంలో ఆందోళన బయలు దేరింది. ఇదిలా ఉంటే ఆయా ప్రాంతాలలో వ్యవసాయ అధికారులు తక్షణమే రైతుకు ఊరటకలిగించే సహాయ సహకారాలు అందించాల్సిన తరుణం ఆసన్నమైంది. తక్షణమే పంట నష్టాలను అంచనా వేసి ఆర్థిక సహాయం అందచేయడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. దీనస్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకుంటే తప్ప మరో పంటపై దృష్టి పెట్టలేడు. చేతికొచ్చిన పంట నేల కొరిగి తడిసిపోయిన కారణంగా మళ్లీ వాటిని ఒబ్బిడి చేసుకునేందుకు తాత్కాలిక సహాయం అందించే నిర్ణయం తీసుకోవాలి. మంగళవారం హైదరాబాద్ నగరంలో కూడా అకాలవర్షం ముంచెత్తింది. నగరమంతా ట్రాఫిక్ జామ్, దాటుకుని ఇల్లు చేరడానికి నగరవాసులకు చాలా కష్టమైంది. కొన్ని ఆరుతడి పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు ఆనందపడ్తున్నారు. తెలంగాణలోని జంటనగరాలు ఆరెంజ్ అలర్ట్ నీడన ఉన్నాయి. మరో రెండురోజులు వర్షాల తప్పవన్నసంకేతమిది.ప్రస్తుత పరిస్థితి నుంచి గట్టెక్కుదామన్నా మళ్లీ వాన రాకడ సమాచారంతో రైతు మళ్లీ వర్షమొస్తే ఎలారా భగవంతుడా! అని ఆకాశం కేసి చూస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతునిక ప్రభుత్వమే ఆదుకోవాలి.

> ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



హెచ్.లాంగ్‌ఫెలో

> ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### కల్తీ పాల వైపరీత్యం

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృత్యువాత పడడం, ఇంకోనలుగురు బాలలు తీవ్ర అస్వస్థతలో ఉండడం,మరి కొంతమంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉండడం తీవ్ర బాధాకరం. ఒక వ్యక్తి ఇంటింటికీ తిరిగి పోసినపాలలో జరిగిన కల్తీ,100కు పైగా ఖాతాదారులైన కుటుంబాలకు అనారోగ్య హేతువుగా మారినట్లు తెలుస్తోంది. రసాయనాలు కలిపిన పాలు తీసుకున్న వారిలో వారిమూత్రపిండాలు పాడైనట్టు నిర్ధారణజరిగింది. ఇలాంటి కల్తీ ద్వారా జరిగిన మరణాలు కేవలం మామూలు మరణాలు కాదు మానవ హత్యలు. వీటికి అడ్డుకట్ట పడాలంటే దొరికిన నేరస్తుణ్ణి శిక్షి ంచడం ఒక్కటే చాలదు. వ్యవస్థాగత సంస్కరణలు అవసరం.

- డా. డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### ప్రభుత్వ సూచనలు పాటించాలి

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న శాంతి చర్చలు ఫలించక రాబోయే ముప్పు దృష్ట్యా ప్రవేశ భారతీయులను వారి సొంత నివాసాలకు వెంటనే రావాలని భారతీయ ఎంబేసీ సరైనసూచలను,సలహాలను ఇవ్వడందేశ పౌరుల పట్ల బాధ్యత సూచకమే. వారిలో చదువుకోసం వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అందరికీ బాధాకరం. ఇది వారి భావి జీవిత సమస్య. యాత్రికులు,పర్యాటకులకు ధనం, సమయం వృథా. ఏదో కుటుంబ మెరుగు కోసం వెళ్ళే వారికి కుటుంబ పోషణ సమస్య. దేశాల మధ్య ఉమ్మడి సహకార, సంఘీభావం, శాంతిఎంతో అనివార్యం.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### బృహత్తర అవకాశం

ఈయూ ఒప్పందంభారత ఔళిరంగానికి బృహత్తర అవకాశం కానుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. 2000లో 6.6 శాతమున్న ఉత్పత్తులు ఇప్పుడు 2023 నాటికి 4.4 శాతానికి తగ్గినాయి. ఇప్పుడు బాంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత భారత్, బాంగ్లాదేశ్ మధ్య కుదిరిన ఒప్పందం స్వేచ్ఛయుత వాణిజ్యఒప్పందం అయితే బాంగ్లాదేశ్‌లో ఉన్న మత ఛందసవాదా పరిస్థితులు కూడా బంగ్లా ఉత్పత్తిదారు హోదా ను కోల్పోవడానికి కారణమైంది. ఆ అవకాశాన్నిభారత్ అంది పుచ్చుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య భీమాపథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం. దీనివలన దాదాపు 8లక్షల మందికి లబ్ధి జరుగుతుందని తెలుస్తున్నది. ఇదేరీతిలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించాలని గత సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నాం. ప్రస్తుతం 40,000 రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి8 లక్షల బీమాసౌకర్యం కల్పిస్తున్నారు.అయితే కొన్నిదీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. సింగరేణి దవాఖానాలలో ఉచితంగా అవుట్‌పేషంట్ వైద్యసౌకర్యాలు అందిస్తున్నారు.దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో కొత్తగా పుట్టుక వస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లిపోతున్నారు.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### పర్యాటక రంగం ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటక రంగం కేవలం వినోద సాధనం మాత్రమే కాదు, అది ఆర్థిక వ్యవస్థకుఊపిరిపోసే శక్తివంతమైనయంత్రం. భారతదేశం పర్వతాలు,అరణ్యాలు,తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్నికలిగిఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. కేవలం హోటళ్లు నిర్మించడమే కాకుండా, మెరుగైనరవాణా,పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించినప్పుడే అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలం. ముఖ్యంగా పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో స్థిరమైన టూరిజం నమూనాలను అనుసరించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హెల్త్ పాలసీ వర్తింపజేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు,రిటైర్డ్ఉద్యోగులకు త్వరలో ప్రవేశపెడుతున్న హెల్త్ పాలసీని పెన్షన్ లేని ఎన్‌పీఎస్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలి.ఈ మధ్యకాలంలో పాత పెన్షన్ విధానాన్నిరద్దుచేసి ఎన్.పి.ఎస్.విధానంలో ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ సమయంలో ఇస్తున్నారు. వీరికిపెన్షన్ రావడంలేదు. కాబట్టి రిటైర్డ్ ఉద్యోగులు అందరికీ,ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారికి,పాతపెన్షన్ విధానంలో వారికి, హెల్త్ పాలసీని వర్తింపజేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

**మన విధాని ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలల సృజనాత్మకతకు గొడుగు పడదాం

**సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం. కుటుంబం జాగృతమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు. ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా.**

మేకిరి దామోదర్

ప్రశ్నలే పురోగతికి పునాది,ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే ఒక ఆలోచనాపరుడు దాగి ఉంటాడు. ఒక చిన్నారి మొదటిసారి ఎందుకు?" అని అడిగే క్షణం నుంచే ఆలోచన ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే తపన, చూసినదాన్ని విచారించాలనే స్వభావం, తెలియని దాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి ఇవే మానవ మేధస్సుకు పునాది. చిన్న పిల్లలను గమనిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక చీమ నడుస్తుంటే దాన్ని ఎందుకు చూస్తుందో, ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో, పక్షులు ఎగరగలుగుతాయో వారి ప్రశ్నలకు అంతం ఉండదు. ఈ ప్రశ్నల వెనుక ఉన్నది అల్లరి కాదు, అది సృజనాత్మక మేధస్సు. కానీ సమాజం, కుటుంబం, వ్యవస్థ ఈమూడింటిలో ఎక్కడో ఒకచోట ఆ ప్రశ్నల ప్రవాహం అడ్డుకుంటూ పోతుంది. ఇంత ప్రశ్నలు అడగకు, నిశ్శబ్దంగా ఉండు, ఇది అలాగే ఉంటుంది. అనే సమాధానాలు చిన్నారి ఆలోచన తలుపులు మూసేస్తాయి. ప్రశ్నించడం ఆగిన చోట ఆలోచన ఆగిపోతుంది. ఆలోచన ఆగిన చోట సృజన క్షీణిస్తుంది. ఇప్పుడేమో మరో సవాలు మన ముందుంది డిజిటల్ ప్రపంచం. ఇది జ్ఞానానికి ద్వారం కూడా. అదే సమయంలో మేధస్సును మాయలో ముంచే శక్తి కూడా దానిదే. అందుకే ఈ ప్రశ్న తప్పనిసరిగా అడగాలి. డిజిటల్ యుగంలో మన పిల్లల ఆలోచనా స్వాతంత్ర్యాన్ని ఎలా కాపాడాలి?. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని మన చేతిలోపెట్టింది. సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. విద్య, వినోదం, సంభాషణ అన్నీ ఒకే పరికరంలో అందుబాటులోకి రావడం వల్ల ఈ సౌలభ్యం మానవ జీవితాన్ని సులభతరం చేసింది. అయితే అదే సాంకేతికత చిన్నారుల సహజ ఆలోచనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. నేటి పిల్లలకు ఆడుకునే మైదానం కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ ఆకర్షణీయంగా మారుతోంది. కథల పుస్తకం కంటే వీడియో ఎక్కువ ఆసక్తికరంగా కనిపిస్తోంది. శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నది ఏమిటంటే ఐదేళ్లలోపు పిల్లలకు ప్రత్యక్ష సంభాషణ, కథలు, పాటలు, అనుభవాత్మక ఆటలు అత్యవసరం. ఇవి మెదడులోని నాడీకణాల అనుసంధానాలను బలపరుస్తాయి. భాషా నైపుణ్యం, జ్ఞాపకశక్తి, భావ వ్యక్తీ సంబంధాల ద్వారానే మెరుగుపడతాయి. కానీ అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో కొన్ని సమస్యలు పెరుగుతున్నాయని అనేక అంతర్జాతీయ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఏకాగ్రత లోపం ఆందోళన, చిరాకు నిద్రలేమి సామాజిక వేరుపాటు తక్షణ ఫలితాలపై ఆధారపడే అలవాటు డిజిటల్ కంటెంట్ ఎక్కువగా వేగవంతంగా, రంగుల మయంగా, తక్షణ స్పందనలతో రూపొందించబడుతుంది. దీనివల్ల పిల్లల మెదడు నిరంతరం ఉత్తేజిత స్థితిలో ఉంటుంది. నెమ్మదిగా ఆలోచించడం, లోతుగా చదవడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలు



తగ్గే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాలు ఈ అంశాన్ని గంభీరంగా పరిగణిస్తున్నాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై పరిమితులు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ డిజిటల్ సేవల చట్టం ద్వారా పిల్లల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఆస్ట్రేలియా వయోపరిమితి అమలులో కఠిన విధానాలు తీసుకొస్తోంది. దక్షిణ కొరియా ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. చైనా మైనర్లకు గేమింగ్ సమయాన్ని పరిమితం చేసింది. ఈ చర్యలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. సాంకేతికతను నిరాకరించడం కాదు, దాన్ని నియంత్రించడం అవసరం. పిల్లల డిజిటల్ అలవాట్ల నియంత్రణ రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు చెప్పిన మాటల కంటే చూసిన ప్రవర్తనను ఎక్కువగా అనుసరిస్తారు. పెద్దలు ఎప్పుడూ ఫోన్‌లో మునిగితే, పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరించడం సహజం. కాబట్టి కుటుంబం నుంచే నియంత్రణ ప్రారంభం కావాలి. ఇంట్లో స్క్రీన్ టైమ్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. భోజనం, నిద్ర సమయంలో పరికరాలను దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులంతా కలిసి సంభాషణకు, పుస్తక పఠనకు, బహిరంగ ఆటలకు సమయం కేటాయించాలి. పిల్లలతో సోషల్ మీడియా గురించి తెరవెనుక చర్చించాలి. ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను వారు స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి. భయం కాకుండా అవగాహన కలిగించాలి. నియంత్రణ కాకుండా దిశానిర్దేశం చేయాలి. పాఠశాలలు కూడా బాధ్యత వహించాలి. డిజిటల్ సాక్షరతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. ఆన్‌లైన్ భద్రత, సమాచార విశ్లేషణ, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలను బోధించాలి. ప్రభుత్వాల స్థాయిలో కూడా కఠిన చర్యలు అవసరం. వయస్సు, ధృవీకరణ విధానాలను కచ్చితంగా అమలు చేయాలి. హానికర కంటెంట్‌పై కఠిన నియంత్రణలు ఉండాలి. డిజిటల్ వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కృత్రిమ మేధస్సు (ఎఐ) విద్యలో ఒక సాధనంగా ఉపయోగపడాలి. కానీ అది స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా మారకూడదు. విద్యార్థి ఆలోచించాలి, సాంకేతికత సహాయం చేయాలి. సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం.కుటుంబం జాగృతమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు.ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా. •

# వృద్ధతరం భారం కాదు.. హారమే!

మల్రాపు వసుంధరా దేవి

భారతదేశం అంటేనే నవయవ్వనానికి చిరునామా. ప్రపంచమంతా ముసలితనంతో వణికిపోతుంటే, మన దేశం మాత్రం తన 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' (యువ శక్తి)తో దూసుకుపోతుందని మనం ఇప్పటివరకు గర్వంగా చెప్పుకున్నాం. కానీ, తెర వెనుక దృశ్యం వేగంగా మారిపోతోంది. వెండి వెలుగుల వెనుక ముంచుకొస్తున్న చీకటిలా.. భారత్లో వృద్ధుల జనాభా పెరగడం, జననాల రేటు తగ్గడం అనేది రానున్న రెండు దశాబ్దాల్లో దేశం ఎదుర్కోబోయే అతిపెద్ద సామాజిక, ఆర్థిక సవాలు కానుంది. గడిచిన దశాబ్ద కాలంలో దేశంలో సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) గణనీయంగా పడిపోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్5) లెక్కల ప్రకారం, భారత సగటు సంతానోత్పత్తి రేటు ఇప్పుడు 2.0కు చేరుకుంది. అంటే, జనాభా స్థిరంగా ఉండటానికి అవసరమైన 2.1 శాతం కంటే ఇది తక్కువ. దీని అర్థం ఏమిటంటే, భవిష్యత్తులో మన దేశంలో పిల్లల సంఖ్య తగ్గి, వయసు పైబడిన వారి సంఖ్య అమాంతం పెరగబోతోంది. గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, 2021 నాటికి దేశ జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారు సుమారు 10.1 శాతంగా ఉండగా, 2036 నాటికి ఇది 15 శాతానికి, 2050 నాటికి ఏకంగా 20 శాతానికి చేరుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యుఎన్ఎఫ్‌పిఎ) నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మెరుగైన వైద్య సదుపాయాలు, పెరిగిన ఆయుర్దాయం ఒక రకంగా శుభపరిణామమే అయినా, దానికి తగ్గట్టుగా మన సామాజిక వ్యవస్థలు సిద్ధంగా లేకపోవడమే అసలైన ఆందోళన. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల నీడలో వృద్ధాప్యం హాయిగా, భరోసాగా గడిచేది. కానీ నేడు సమాజం పూర్తిగా 'అణు కుటుంబాల' (న్యూక్లియర్ ఫ్యామిలీస్) మయమైపోయింది. ఉపాధి కోసం, ఉన్నత చదువుల కోసం యువత పట్టణాలు, విదేశాలకు తరలిపోతుండటంతో పల్లెల్లోనూ, నగరాల్లోనూ వృద్ధులు ఒంటరివారవుతున్నారు. ఈ క్రమంలోనే 'ఎమ్టీ నెస్ట్ సింద్రోమ్' అనే మానసిక రుగ్మత నేడు భారతీయ ఇళ్లలోకి నిశ్శబ్దంగా ప్రవేశిస్తోంది. పిల్లలు దూరమయ్యాక ఖాళీ అయిన ఇళ్లలో, ఒంటరితనంతో కుమిలిపోతున్న వృద్ధుల సంఖ్య పెరగడం భవిష్యత్తులో తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభానికి దారితీయవచ్చు. ఈ విపత్కర పరిస్థితుల్లోనే 'సిల్వర్ ఎకానమీ' అనే సరికొత్త ఆర్థిక కోణంపై చర్చ మొదలవ్వాలి. వృద్ధులను కేవలం



సామాజిక భారంగా చూడకుండా, వారి అవసరాలను ఒక ఆర్థిక చోదక శక్తిగా మలచుకోవడమే ఈ వ్యవస్థ ఉద్దేశ్యం. తల నెరిసిన వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల వారి కోసం ప్రత్యేకమైన ఉత్పత్తులు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. జపాన్, జర్మనీ వంటి దేశాలు ఇప్పటికే వృద్ధాప్యానికి అనువైన గృహ నిర్మాణాలు, ప్రత్యేక ఆరోగ్య పరికరాలు, వృద్ధులకు సరిపడే పౌష్టికాహారం,వినోద సాధనాల ద్వారా భారీ ఎత్తున 'సిల్వర్ మార్కెట్'ను సృష్టించాయి. భారత్ కూడా వృద్ధులను కేవలం పెన్షన్ల మీద ఆధారపడే వర్గంగా కాకుండా, ఉత్పాదక రంగంలో భాగస్వాములుగా మార్చాలి. శారీరక శక్తి ఉన్నంత వరకు వారి అనుభవాన్ని వాడుకోవడానికి ప్రభుత్వాలు 'రీస్కిల్లింగ్' కార్యక్రమాలను చేపట్టాలి. ఆర్థిక కోణంలో చూస్తే యువత శాతం తగ్గడం వల్ల దేశ ఉత్పాదకత దెబ్బతినే ప్రమాదం ఉంది. పన్నులు కట్టే శ్రామిక శక్తి తగ్గి, ప్రభుత్వం నుండి సాయం ఆశించే వృద్ధుల సంఖ్య పెరిగితే ఖజానాపై మోయలేని భారం పడుతుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉండటం వల్ల, ఉత్తరాది కంటే ముందే దక్షిణాది రాష్ట్రాలు వృద్ధాప్యం వైపు అడుగులు వేస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన వంటి రాజకీయ అంశాల్లోనూ అసమానతలు తలెత్తవచ్చు. వైద్య రంగంపై ఒత్తిడి కూడా ఊహాతీతం కానుంది. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వృద్ధుల కోసం ప్రత్యేకమైన 'జెరియాట్రిక్ కేర్' (వృద్ధాప్య వైద్యం) వ్యవస్థలు మన దగ్గర ఇప్పటికీ శైశవ దశలోనే ఉన్నాయి. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్రమైన జాతీయ వృద్ధాప్య విధానాన్ని (నేషనల్ పాలసీ ఫర్ ఓల్డర్ పీపుల్స్) పటిష్టం చేయాలి. కేవలం పెన్షన్ నిధులు పెంచడం పరిష్కారం కాదు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ అత్యాధునిక వృద్ధాశ్రమాలు, డేకేర్ సెంటర్లు, హోమ్‌కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. సామాజికంగా చూస్తే, వృద్ధులను భారంగా కాకుండా ఒక 'జ్ఞాన నిధి'గా చూసే సంస్కృతిని పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో పెంపొందించాలి. యువత కొరతను అధిగమించేందుకు పరిశ్రమల్లో ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి. జనాభా లాభం (డెమోగ్రఫీ డివిడెండ్) అనేది ఎల్లకాలం ఉండదు. అది 'జనాభా భారం' (డెమోగ్రఫీ బర్)గా మారకముందే మేల్కొనడం మనందరి బాధ్యత. మనసున్న సమాజంగా మనం వృద్ధాప్యానికి భరోసానిచ్చినప్పుడే, అభివృద్ధి చెందిన భారత్ కల సాకారమవుతుంది. •

# 'పద్మవ్యూహం'లోకి కవిత అడుగులు!



పురుషోత్తం నారగౌని

రాజకీయాలు ఎప్పుడూ పూల పాన్పు కావు, అది నిరంతరం సాగే ఒక చదరంగం.ఒకప్పుడు అధికార దర్పంతో, ప్రజాభిమానంతో వెలుగొందిన నాయకులు సైతంఅనూహ్యమైన కష్టకాలంలో పడటం, ఆటుపోట్లను ఎదుర్కోవడం ప్రజాస్వామ్య చరిత్రలో కోకొల్లలు. సరిగ్గా ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా అచ్చం ఇలాంటిదే. ఇది కవిత రాజకీయ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం అని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. అయితే, ఒక నాయకురాలి రాజకీయ ప్రస్థానాన్ని కేవలం ఒక పరాజయం లేదా ఒక సంక్షోభం ఆధారంగా మాత్రమే బేరీజు వేయడం అసంపూర్ణ విశ్లేషణే అవుతుంది. ఆమె ప్రస్తుత పరిస్థితిని, భవిష్యత్ వ్యూహాలను అర్థం చేసుకోవాలంటే ఆమె రాజకీయ ఉదంతాన్ని, క్షేత్రస్థాయిలో ఆమెకున్న అనుభవాన్ని కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. కవిత కేవలం ఒక ముఖ్యమంత్రి కుమార్తెగా రాజకీయాల్లోకి పారాచూట్ ద్వారా దిగిన నాయకురాలు కాదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, సాంస్కృతిక అస్తిత్వాన్ని ఒక రాజకీయ ఆయుధంగా మలచడంలో ఆమె చూపిన చొరవను ఎవరూ కాదనలేరు.'తెలంగాణ జాగృతి' అనే సంస్థను స్థాపించి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడమే కాకుండా, మహిళలను, యువతను ఉద్యమంవైపు నడిపించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆ క్షేత్రస్థాయి నెట్‌వర్క్ సంస్థాగత నిర్మాణమే ఆమెను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలిగా, ఆ తర్వాత శాసనమండలి సభ్యురాలిగా చట్టసభల్లోకి అడుగుపెట్టేలా చేసింది. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఆమె పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ అత్యంత క్రియాశీలకమైన, బలమైన నాయకురాలిగా చెరగని ముద్ర వేశారు. కానీ,కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. గెలుపు ఒక మాయ అయితే, ఓటమి ఒక గుణపాఠం. ఒకప్పుడు ఆమె కనుసన్నల్లో నడిచిన అధికార యంత్రాంగం, ఆమె చుట్టూ ఉన్న రాజకీయ వాతావరణం నేడు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని బీఆర్ఎస్ నాయకత్వం వేసిన అడుగులు అనూహ్యంగా బెడిసికొట్టాయి. ఆ జాతీయ వ్యూహాల వైఫల్య ప్రభావం నేరుగా కవిత రాజకీయ భవిష్యత్తుపై తీవ్రంగాపడింది. ముఖ్యంగా ఢిల్లీమద్యం కుంభకోణం ఆరోపణలు, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ విచారణలు,ఎవరూ ఊహించని విధంగా తీహార్ జైలు జీవితం గడపాల్సి రావడం ఆమె ఇమేజ్‌ను, ప్రతిష్టను మూలమట్టంగా కుదిపేశాయి. ప్రజాజీవితంలో ఉన్న ఒక నాయకురాలికి ఆర్థికపరమైన ఆరోపణలు రావడంఅనేది అతి పెద్ద అవరోధం. తన నాయకత్వ లక్షణాలను మరింతగా నిరూపించుకోవాల్సిన తరుణంలో, ఇలాంటి న్యాయపరమైన చిక్కుల్లో కూరుకుపోవడం ఆమె కెరీర్‌కు ఊహించని బ్రేక్‌వేసింది. దీనికి తోడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంఆమె సంక్షోభాన్ని రెట్టింపు చేసింది. అధికారంలో ఉన్నప్పుడు వెన్నంటి నడిచిన వారు, పదవులు అనుభవించిన వారు సంక్షోభ సమయంలో దూరంజరగడం లేదా మౌనం వహించడం రాజకీయాల్లో సహజమే. ఆ కఠినవాస్తవాన్ని ఇప్పుడు ఆమె స్వయంగా అనుభవిస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తన సంక్షేమ పథకాలతో ప్రజల్లో బలం పెంచుకునే ప్రయత్నం చేస్తుం డగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇక్కడ ప్రధాన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ రెండు జాతీయ పార్టీలమధ్య, బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. ఇలాంటి సంక్లిష్టమైన తరుణంలో, కవిత తన వ్యక్తిగత రాజకీయ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కత్తిమీద సాము లాంటిదే. ఆమెముందున్న దారి పూలపాన్పు కాదు, పక్కా పద్మవ్యూహం.ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె ప్రాధాన్యత అంతా క్రియాశీలక రాజకీయాల కంటే ముందు, తన చుట్టూ బిగుసుకున్న న్యాయపరమైన ఉచ్చునుంచి సురక్షితంగా బయటపడటం పైనే ఉండకతప్పదు. కోర్టుకేసుల నుంచి క్లీన్‌చిట్ సాధించకుండా, మళ్లీ పాత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి పూర్వవైభవం సాధించడం అనేదిఆచరణాత్మకంగాఅసాధ్యం. తెలంగాణ ఉద్యమ సమయంలో సాధించిన సానుభూతి ఇప్పుడు ఆమెకు శాశ్వతరక్షణ కవచంగా నిలిచే అవకాశం లేదు.ఎందుకంటే, నేటి ఓటర్లుగతాన్ని పక్కనపెట్టి, ప్రస్తుత వాస్తవాల ఆధారంగా, జవాబుదారీతనం ఆధారంగా నాయకులను అంచనా వేస్తున్నారు. అయితే, ఇంతటి సంక్షోభం ఆమె రాజకీయ జీవితానికి ముగింపు అని భావిస్తే అది విశ్లేషకుల పొరపాటే అవుతుంది. నిజానికి, ఒక నాయకుడి అసలైనసామర్థ్యం అధికారంలో ఉన్నప్పుడు కాదు, అధికారానికి దూరమైనప్పుడు, ఇలాంటి కష్టకాలంలోనే బయటపడుతుంది.కవిత ముందు ఇప్పుడు ఒక స్పష్టమైన లక్ష్యంఉంది. గత వైభవం మీద ఆధారపడకుండా, వాస్తవాలను అంగీకరించి, కొత్త రాజకీయ వ్యూహాలతో ఆమె అడుగులు వేయాల్సి ఉంటుంది. న్యాయపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూనే, చెదిరిపోయిన పార్టీ కేడర్‌ను తిరిగి కూడగట్టుకుని, ప్రతిపక్షంలో ఒక బలమైన గొంతుకగా తనను తాను పునరావిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. ఆమె తనలోని పాత ఉద్యమకారిణిని మళ్లీ మేల్కొల్పి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే, భవిష్యత్తులో మరింత పరిణతి చెందిన, రాటుదేలిన నాయకురాలిగా మారే అవకాశం మెండుగా ఉంది. రాజకీయాల్లో ఎవరూ శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు, అలాగే శాశ్వత పరాజయాలు కూడా ఉండవు. ఇది ఆమెకు కేవలం అగ్నిపరీక్ష మాత్రమే కాదు, భవిష్యత్ రాజకీయ ప్రస్థానానికి సరికొత్త పునాది వేసుకునే ఒక గొప్ప అవకాశం. ఈపద్మవ్యూహాన్ని ఆమె ఎలా ఛేదిస్తారు,ఎలాంటి పోరాట పటిమను ప్రదర్శిస్తారు అనే దానిపైనే తెలంగాణ రాజకీయాల్లో ఆమె భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. •



కల్వకుంట్ల కవిత

(రచయిత:సీనియర్ జర్నలిస్ట్)

# ఇజ్రాయెల్‌లో ప్రధాని పర్యటన ఆరంభం



## టెల్‌అవీవ్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

### తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ వచ్చిన మోడీ

**టెల్ అవీవ్, ఫిబ్రవరి 25:** భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. టెల్ అవీవ్‌లోని బెన్‌గురియన్ అంతర్జాతీయ విమా నాశ్రయంలో ప్రధాని మోడీకి ఆ దేశప్రధాని బెంజమిన్ నెత న్యాహు స్వయంగా విచ్చేసి, ప్రోటోకాల్‌ను పక్క నపెట్టి మరీ ఘనస్వాగతం పలికారు. 2017లో తొలిసారి ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ, మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టం ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించనుండటం. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించబోతున్న మొట్ట మొదటి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని నెస్సెట్ భవనాన్ని భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించారు. ఈ గౌరవం ప్రపంచంలోని అతికొద్ది మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. పర్యటనలో భాగంగా ఇరువురు నేతలు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. గురువారం జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్థిక, భద్రత, రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో కీలక ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత బదిలీపై చర్చలు జరగనున్నాయి. మరోవైపు, మోడీ రాకను పురస్కరించుకుని ఇజ్రాయెల్ మీడియా నమస్తే షాలోమ్ అంటూ ఫ్రంట్ పేజీ కథనాలతో స్వాగతం పలికింది. మోడీ, నెతన్యాహుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కేవలం ఇద్దరు నేతల మధ్య సంబంధం మాత్రమేకాదు, ఇది రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధమని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పేర్కొంది. పర్యటనలో భాగంగా మోడీ ప్రవాస భారతీయులతో కూడా సమావేశమై, వారితో సంభాషించనున్నారు.

# జార్ఖండ్ సిఎం సొరేన్‌కు సుప్రీంలో ఊరట

## పిఎంఎల్‌ఏ కేసులో ట్రయల్ కోర్టు చర్యలపై స్టే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) జారీ చేసిన సమన్లను పాటించలేదనే ఆరోపణలపై దాఖలైన కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌కు సుప్రీంకోర్టు బుధవారం మధ్యంతర ఉపశమనం కల్పించింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ రాంచీలోని ఎంపీ- ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టులో పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేసి, ఈ విషయంలో స్పందన కోరుతూ ఇడికి నోటీసు జారీ చేసింది. రాంచీలోని బార్గైన్ ప్రాంతంలో జరిగిన భూ కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ దర్యాప్తునకు సంబంధించి సొరెన్‌కు సమన్లు జారీ చేసి నప్పటికీ విచారణకు హాజరుకావడం లేదని ఆరోపిస్తూ ఇడి 2024, ఫిబ్రవరి 19న రాంచీ లోని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సిజెఎం) కోర్టులో పిటిషన్‌దాఖలు చేసింది. దాదాపు పదికి పైగా సమన్లు జారీ చేసినప్పటికి స్పందన లేదని ఇడి ఆరోపించింది. మనీలాం డరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని సెక్షన్ 63, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 174లను ఉల్లం ఘించారని ఆరోపిస్తూ అతను రెండుసార్లు మాత్రమే హాజరయ్యాడని ఏజెన్సీ పేర్కొంది. మార్చి 4, 2024న సిజెఎం కోర్టు ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంది, ఆ తర్వాత కేసును ఎంపి- ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టుకు బదిలీ చేసింది.

# ప్రముఖ సిపిఐ నేత ఆర్. నల్లకన్ను కన్నుమూత

## తమిళనాడు'గాంధీ'గా ఖ్యాతి, రాజకీయాలకతీతంగా సంతాపాలు



**చెన్నై, ఫిబ్రవరి 25:** తమిళనాడు రాజకీయ రం గంలో అత్యంత గౌరవనీయమైన వ్యక్తులలో ఒకరు. సిపిఐ జీవితకాల సభ్యుడు, ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు ఆర్. నల్లకన్ను(101) బుధవారం కన్నుమూశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మధ్యాహ్నం 1.55గంటలకు తుది శ్వాస విడిచారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సహ పార్టీలకు అతీతంగా నాయకులు సంతాపం తెలియజేశారు. ఆర్ నల్లకన్ను సైద్ధాం తిక నిబద్ధత, సరళతకు ప్రతీకగా గుర్తుచేసు కుంటూ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 1925లో తిరునల్వేలి జిల్లాలోని తిరువైకుండంలో నిరాడం బరమైన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నల్లకన్ను, కాలేజీ రోజుల్లోనే క్రియాశీలత వైపు ఆకర్షితుడయ్యాడు. క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా యువతను చురుకుగా సమీకరించాడు, ఇది అతనిని కళాశాల నుండి బహిష్కరించడానికి దారితీసింది. కమ్యూనిస్ట్ ఆదర్శాల నుండి ప్రేరణపొందిన ఆయన 1943లో 18 సంవత్స రాల వయస్సులో సిపిఐలో చేరారు, ఎనిమిది దశాబ్దాలకు పైగా సాగిన రాజకీయ ప్రయాణాన్ని సిపిఐలోనే కొనసాగించారు. 1967, 1977, 1999లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ విజయం సాధించలేక పోయారు. తమిళనాడు ప్రభుత్వ తగైసల్ తమిళ్ అవార్డు, అంబేద్కర్ అవార్డు అందుకున్నారు.




# న్యాయవ్యవస్థలో అవినీతిపై పాఠమా?

## సుప్రీం సీరియస్ సుమోటోగా స్వీకరిస్తామని హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇది అందరినీ కలవరపాటుకు గురిచేసిందని, న్యాయవ్యవస్థను కించపరచే ఎలాంటి చర్యలను అనుమతించేది లేదని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. దీనిపై సుమోటో చర్య తీసుకుంటామన్నారు. కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటో విచారణ చేపడతాను. సంస్థను అప్రతిష్ఠపాలు చేసే ఎలాంటి చర్యను అనుమతించేది లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని సీజేఐ అన్నారు. దీనితో కేంద్రం వెంటనే స్పందించింది. ఈ పాఠ్యాంశాన్ని తొలగించాలని కూడా కేంద్ర మానవ వనరులశాఖ ఆదేశించింది. దీనితో ఇప్పటికిప్పుడు ఈ వివాదం సద్దుమణిగింది. 8వ తరగతి విద్యార్థులకు న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు స్పందించింది. దీనికి ముందు, కపిల్ సిబల్ సామాజిక మాధ్యమంలో ఒక పోస్ట్ పెట్టారు. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో న్యాయవ్యవస్థపై అవినీతి అంశం చేర్చారు. మంత్రులు, ప్రభుత్వోద్యోగులు, విచారణ సంస్థలు సహా రాజకీయవేత్తలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. ప్రభుత్వాలు ఎందుకు వీటిని దాచిపెడుతున్నాయి అని సిబల్ ప్రశ్నించారు. న్యాయ మంత్రిత్వ శాఖ సైతం 2016–2025 మధ్య సుప్రీంకోర్టుహైకోర్టు సిట్టింగ్ జడ్జిలపై సీజేఐ కార్యాలయానికి 7,528 ఫిర్యాదులు వచ్చి నట్టు ఇటీవల వెల్లడించింది.

# పేరులో అక్షరం తేడాతో నిలిపివేసిన పెన్షన్: పోరాటం చేస్తున్న మహిళ!



**లక్నో, ఫిబ్రవరి 25:** తండ్రి మరణం తర్వాత వచ్చే పింఛన్ కోసం ఓ మహిళ నాలుగు దశాబ్దాలకు పైగా పోరాటం చేస్తున్నారు. పేరులో ఒక్క అక్షరం తేడా ఉందనే కారణంతో పింఛన్ ఇచ్చేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. దీంతో ఆమె అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. సంబంధిత పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం అధికారుల తీరుపై మండిపడింది. సమస్య పరిష్కారానికి వారంలోగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు చెందిన మంజూరాయ్ తండ్రి స్థానిక మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేశారు. 1975లో పదవీ విరమణ చేశారు. 1980లో మృతిచెందగా అప్పటివరకు పింఛన్ సరిగ్గానే వచ్చేది. అనంతరం ఫ్యామిలీ పెన్షన్ కోసం కుటుంబసభ్యులు దరఖాస్తు చేసుకోగా ఆయన పేరులో అక్షరం తేడా ఉందనే కారణంతో నిరాకరించారు. సర్వీస్ రికార్డుల్లో ఆయన పేరు శిఖర్ నాథ్ శుక్లాగా నమోదై ఉండగా దరఖాస్తు, ఇతర పత్రాల్లో శేఖర్ నాథ్ శుక్లాగా ఉంది. ఐ, ఇ తేడాతో ఫ్యామిలీ పెన్షన్ మంజూరు కావడం లేదు. 45 ఏళ్లుగా సమస్య అలాగే కొనసాగుతోంది. దీంతో మంజూరాయ్.. అలహాబాద్ హైకోర్టు లో పిటిషన్ వేశారు. పేరులో ఒక్క అక్షరమే తేడా ఉందని, దీనిపై అఫిడవిట్ కూడా నమర్పించినట్లు పేర్కొన్నారు. వారసత్వ ధ్రువీ కరణ పత్రం, ఇతర పత్రాలను కూడా జతచేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు వారం రోజుల్లోగాసమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది. లేనిపక్షంలో తదుపరి విచారణకు మున్సిపల్ కమిషనర్ స్వయంగా హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# కాలిఫోర్నియాలో కిడ్నాప్ అయిన సిక్కు వ్యక్తి దారుణ హత్య



**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 25:** అమెరికాలోని కాలిఫోర్నియాలో కిడ్నాప్‌కు గురైన భారత సంతతి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. 57 ఏళ్ల అవతార్ సింగ్ మృతదేహాన్ని బెర్రేస్సా సరస్సు సమీపంలో అధికారులు కనుగొన్నారు. గత వారం ట్రేసీ నగరంలోని ఓ గురుద్వారా వెలుపల ఆయన్ను అపహరించుకుపోయిన నాలుగు రోజుల తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నెల 17న ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు అవతార్ సింగ్‌ను బలవంతంగా ఓ తెల్లని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఆయన ప్రతిఘటించినా దుండగులు అపహరించుకుపోయారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా కిడ్నాప్ దృశ్యాలు రికార్డయ్యాయి. కిడ్నాప్ అయిన అవతార్ సింగ్ మరణించినట్లు ధ్రువీకరిస్తున్నాం. ఈ దారుణానికి పాల్పడిన వారిని గుర్తించేందుకు మా డిటెక్టివ్‌లు దర్యాప్తు చేస్తున్నారు అని శాన్ జోక్విన్ షెరిఫ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడి యాదృచ్ఛికంగా జరగలేదని, దుండగుల అసలు లక్ష్యం అవతార్ సింగ్ కాకపోవచ్చని పోలీసులు భావిస్తున్నారు. వారు ఒక ప్రత్యేకమైన కారణంతో వేరొక వ్యక్తిని లక్ష్యంగా చేసుకున్నారు. ఆ కారణం త్వరలోనే వెలుగులోకి వస్తుందని ఆశిస్తున్నామని షెరిఫ్ పాట్రిక్‌విత్‌రో స్థానిక మీడియాకు తెలిపారు. ఇదిలాఉండగా ఈ నెలలో అమెరికాలో భారత సంతతి వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించడం ఇది రెండోసారి. ఈ నెల 9న అదృశ్యమైన సాకేత్ శ్రీని వాసయ్య (22) అనే భారత విద్యార్థి మృత దేహం బర్కిలీ హిల్స్‌లోని అంజా సరస్సులో లభ్యమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం పోలీ సులు అవతార్ సింగ్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం చేశారు.

# బంజాల్ ప్రయాగరాజ్ పర్యటన వివాదం: కేంద్ర మంత్రి సింధియా సీరియస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్ వివాదంలో చిక్కుకున్నారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఆయన విస్తృత ఏర్పాట్లు చేసుకోవడం, ఇందుకు సంబంధించిన ఆయన చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్రం సీరియస్ అయింది. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అధికారి వివరణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం వివేక్ బంజాల్ ఈనెల 25 ,26 తేదీల్లో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. సుమారు 50 మంది బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొ న్నారు. సిబ్బందికి 20 పనులు కూడా కేటాయించారు. ప్రయాగ్‌రాజ్‌లో అడుగుపెట్టగానే సంగమంలో స్నానం, పడవపై విహారం, హనుమాన్ మందిరం, అక్షయ్ వాత్, పాతల్పురి ఆలయాల దర్శనం చేయించడం వంటి పనులు సిబ్బంది చూసుకోవాల్సి ఉంటుంది. తువాలు, అండర్ గార్మెంట్స్, చెప్పులు, దువ్వెన, అద్దం, షాంపూ, ఆయిల్ బాటిల్, ఘాట్ వద్ద వినియోగానికి ఒక బెడ్‌షీటు వంటివి అందు బాటులో ఉంచాలి. హోటల్, సర్క్యూట్ హౌస్ వంటి సదుపాయాలు కల్పించాలి. బంజల్ పర్యటనకు సంబంధించిన ఆదేశాలు ఆన్‌లైన్‌లో వెలుగుచూడటంతో ఈ వ్యవహారం సంచలనమైంది. కేంద్ర వెంటనే చర్యలకు దిగడం, షోకాజ్ నోటీస్ జారీచేయడంలో బంజల్ పర్యటన రద్దయింది. అధికారిక పర్యటనలో ఇచ్చే స్థాయి ఉత్తర్వులనే తాము ఇచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ ఇండియా వర్గాలు చెబుతున్నాయి. బంజల్ 1987 బ్యాచ్ ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ అధికారి. ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ చేసారు. ఎంబీఏ కూడా చదివారు. ఇండియాలో టెలికామ్ నెట్‌వర్క్ నిర్వహణలో 34 ఏళ్ల అనుభవం ఉంది.

# అతడో అవినీతి అనకొండ!

## లంచంకేసులో పట్టుబడిన మైన్స్ డిప్యూటీ డైరెక్టర్

### సోదాల్లో వెలుగులోకి వచ్చిన కోట్ల విలువైన నోట్లు



**భువనేశ్వర్, ఫిబ్రవరి 25:** ఒడిశా విజిలెన్స్ అధికారుల చేతికి భారీ అవినీతి తిమింగలం దొరికింది. 30వేల రూపాయలు లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ ఉన్నతాధికారి ఇంట్లో కోట్ల రూపాయల సొమ్ము బయట పడింది. మంగళవారం రాత్రి వెలుగుచూసిన ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళితే కటక్‌కు చెందిన దేబబ్రత మొహంతి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. దేబబ్రత లంచాలకు అలవాటు పడ్డాడు. తన దగ్గరకు అనుమతుల కోసం వచ్చే వారినుంచి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకునే వాడు. ఈ నేపథ్యంలోనే స్థానిక బొగ్గు వ్యాపారి ట్రాన్స్ పోర్ట్ పర్మిషన్‌ల కోసం దేబబ్రత దగ్గరకు వెళ్లాడు. ట్రాన్స్ పోర్ట్ పర్మిషన్ ఇవ్వడానికి దేబబ్రత 30 వేల రూపాయలు లంచం అడి గాడు. దీంతో ఆగ్రహానికి గురైన బొగ్గు వ్యా పారి విజిలెన్స్ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రాత్రి 30 వేల రూపాయల లం చం తీసుకుంటూ ఉండగా అధికారులు దేబ బ్రతను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. భువనేశ్వర్, పటియాలోని దేబబ్రత ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారుల కళ్లు చెదిరేలా భారీ స్థాయిలో డబ్బు, బంగారం దొరికింది. లెక్కల్లో చూపని నాలుగు కోట్ల రూపాయల్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ డైరెక్టర్ యశ్వంత్ జెత్వా మీడియాతో మాట్లాడుతూ ఇది ఒక సాధారణ లంచం కేసు అనుకున్నాం. కానీ, లంచం కేసులో ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరుకుతుందని ఊహించలేదు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకటం ఇదే మొదటి సారి అని అన్నారు.

# శిఖర్ ధావన్‌కు రూ.5.72 కోట్లు వెనక్కిచ్చేయండి

## మాజీ భార్యకు ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** శిఖర్ ధావన్‌కు తన మాజీ భార్య ఐషా ముఖర్జీతో జరుగుతున్న న్యాయ పోరాటంలో భారీ విజయం లభించింది. ఐషాకు గతంలో చెల్లించిన సుమారు రూ. 5.72 కోట్లను తిరిగి ధావన్‌కు అప్పగించాలని ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2023లో విడాకులు పొందిన నాటి నుంచి న్యాయపరమైన వివాదాల్లో చిక్కుకున్న ధావన్‌కు ఈ తీర్పు పెద్ద ఊరటనిచ్చింది.

**వివాదానికి కారణమైన ఆస్ట్రేలియా కోర్టు తీర్పు:** ఈ వివాదం వెనుక ఆస్ట్రేలియా ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పు ఉంది. ఆస్ట్రేలియా పౌరసత్వం ఉన్న ఐషా ముఖర్జీ, అక్కడి కోర్టులో 'ప్రాపర్టీ సెటిల్‌మెంట్' కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఆ దేశ చట్టాల ప్రకారం విడాకుల తర్వాత భార్యాభర్తల మధ్య ఆస్తుల పంపిణీ జరగాలి. ఈ నిబంధన కింద ధావన్ తన మాజీ భార్యకు రూ.5.72 కోట్లు బదిలీ చేయాల్సి వచ్చింది. అయితే, ఆస్ట్రేలియా కోర్టు ఆదేశాలను ఢిల్లీ ఫ్యామిలీ కోర్టు సవాలు చేసింది. ఆస్ట్రేలియాలో ఉన్న 'ప్రాపర్టీ సెటిల్‌మెంట్' అనే భావన భారత న్యాయ వ్యవస్థకు, ముఖ్యంగా హిందూ వివాహ చట్టానికి పూర్తిగా విరుద్ధమని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. భారత చట్టాల్లో ఇలాంటి ఆస్తి పంపిణీకి ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేశారు. ఈ కారణంగా ఆస్ట్రేలియా కోర్టు తీర్పు ఇక్కడ చెల్లదని పేర్కొంటూ, ఐషా ముఖర్జీ ఆ డబ్బును తిరిగి ధావన్‌కు చెల్లించాలని ఆదేశించారు. తాజా కోర్టు తీర్పుతో గబ్బర్ తన కొత్త జీవితాన్ని ప్రారంభిస్తూ, పాత ఆర్థిక వివాదాలకు ముగింపు పలికినట్టయింది.



# అమెరికాను ఢీకొనే క్షిపణులు ఇరాన్ వద్ద రెడీ!

## అణ్వాయుధ కార్యక్రమాన్ని ఇరాన్ విరమించుకోవాలన్న ట్రంప్

### పార్లమెంటులో అధ్యక్షుని సుదీర్ఘ ప్రసంగం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రికార్డు క్రియేట్ చేశారు. వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ హిల్‌లో ఉభయ సభలను ఉద్దేశించి ఆయన అతి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సుమారు గంటా 50 నిమిషాల పాటు ట్రంప్ మాట్లాడారు. తన ప్రసంగాల్లో ఇదే అతిసుదీర్ఘమైందిగా రికార్డుకెక్కింది. 2000 సంవత్సరంలో అప్పటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ అత్యధికంగా 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఇప్పుడు ఆ రికార్డును ట్రంప్ బ్రేక్ చేశారు. గత ఏడాది మార్చిలో కూడా ట్రంప్ సుమారు 100 నిమిషాల పాటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన విషయం తెలిసిందే. ట్రంప్ తన ప్రసంగంలో ఎక్కువగా ఆర్థిక ఎజెండా గురించి ప్రస్తావించారు. ఇక ఇరాన్ అంశంలో వార్నింగ్ ఇచ్చారు. వాస్తవానికి ఆ సమ్యను దౌత్యం ద్వారా పరిష్కరించేందుకు ఇష్టపడుతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ అణ్వాయుధాలను సమీకరిస్తున్న ఇరాన్ వైఖరిని మాత్రం ట్రంప్ ఖండించారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ విరమించుకోవాలన్నారు. అమెరికాను తాకే క్షిపణులను ఇరాన్ డెవలప్ చేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. కానీ దీనిపై ఆయన తన ప్రసంగంలో ఎటువంటి ఆధారాలను బయటపెట్టలేదు. యురోప్‌కు ప్రమాదంగా మారే కొన్ని మిస్సైల్స్‌ను ఇప్పటికే ఇరాన్ డెవలప్ చేసిందన్నారు. ఇతర దేశాల్లో ఉన్న అమెరికా బేస్‌లను కూడా టార్గెట్ చేసే రేంజ్ ఇరాన్‌కు ఉందన్నారు. ఇక అమెరికా భూభాగానికి చేరుకునే స్థాయికి తగ్గ క్షిపణులను కూడా ఇరాన్ అభివృద్ధి చేస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. మిడిల్ ఈస్ట్‌పై ట్రంప్ ఎక్కువగా ఫోకస్ చేయడం వల్ల ఇరాన్‌తో యుద్ధానికి ఆ దేశం సిద్ధం అవుతుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే తాము ఇచ్చిన డిమాండ్లను ఒకవేళ ఇరాన్ అంగీకరించకపోతే, అప్పుడు ట్రంప్ అనుకున్నంత పనిచేసే అవకాశాలు ఉన్నాయి. గత ఏడాది ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడి చేశామని, ఆ దాడి వల్ల ఆ దేశ న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్ స్తంభించినట్లు ట్రంప్ చెప్పారు. న్యూక్లియర్ వెపన్ అంశంలో ఇరాన్ ఇంకా ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. అణ్వాయుధాలను తయారు చేయమన్న వ్యాఖ్యలు ఇంకా ఇరాన్ నుంచి రావడం లేదన్నారు.

# భారత్-పాక్ యుద్ధం ఆపి 3.5 కోట్ల మందిని రక్షించా..

## ఉభయసభల ప్రసంగంలో అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపానని, దాంతో పాటు మొత్తం 8 యుద్ధాలను ఆపినట్లు డోనాల్డ్ ట్రంప్ మరోసారి వెల్లడించారు. క్యాపిటల్ హిల్‌లో ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన ట్రంప్ ఆపరేషన్ సింధూర్ సమయంలో ఒకవేళ అమెరికా జోక్యం చేసుకోకుంటే, అప్పుడు సుమారు మూడున్నరకోట్ల మంది మరణించేవారని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పినట్లు ట్రంప్ గుర్తు చేశారు. దేశంలోనే, ఇతర దేశాల్లో ఉన్న అమెరికా పౌరులకు రక్షణ కల్పిస్తున్నామని, దీని పట్ల గర్వపడుతున్నామని, గత పదినెలల్లో 8 యుద్ధాలను ఆపానని, పాకిస్థాన్ భారత్ మధ్య అణ్వాయుధ యుద్ధం జరిగేందని ట్రంప్ తన ప్రసంగంలో వెల్లడించారు. 9వ యుద్ధాన్ని కూడా ఆపేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య భీకర మానవహననం జరుగుతోందని, ఒకవేళ తాను ప్రెసిడెంట్‌గా ఉండి ఉంటే, ఈ యుద్ధం జరిగేది కాదు అని ఆయన అన్నారు. భారత్,పాక్ మధ్య యుద్ధాన్ని ఆపినట్లు ఇప్పటికే 80కన్నా ఎక్కువ సార్లు ట్రంప్ చెప్పారు. అయితే 200శాతం ట్రేడ్ టారిఫ్ విధిస్తానని బెదిరించడంవల్ల ఆ రెండుదేశాలు యుద్ధాన్ని విరమించుకున్నట్లు గతంలో ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. అలాగే పాక్ ప్రధానిని ప్రాణాపాయంనుంచి కూడా తప్పించానని ట్రంప్ తన ప్రసంగంలో పేర్కొనడం గమనార్హం.


## సంక్షిప్తంగా..

### భారత్ సహా 40 దేశాల కోడిగుడ్లపై సౌదీ నిషేధం



**రియాద్, ఫిబ్రవరి 25:** ప్రజారోగ్యం, ఆహారభద్రతను దృష్టిలో ఉంచుకుని గల్ఫ్ దేశం సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 దేశాల నుండి కోళ్లు, గుడ్ల దిగు మతిపై సౌదీ ఫుడ్ అండ్ డ్రగ్ అథారిటీ సంపూర్ణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంతర్జాతీయంగా వ్యాపిస్తున్న వివిధ రకాల అంటువ్యాధులు, ముఖ్యంగా ప్రమాదకరమైన బర్డ్‌ఫ్లూ తదితర వైరస్‌ల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సౌదీ ప్రభుత్వం విడుదల చేసిన ఈ తాజా జాబితాలో భారత్‌తో పాటు చైనా, జర్మనీ, బ్రిటన్, జపాన్, ఇండోనేషియా, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 16 దేశాల్లోని నిర్దిష్ట ప్రాంతాలపై పాక్షిక ఆంక్షలు విధించింది. వీటిలో అమెరికా, ఆస్ట్రేలియా, ఇటలీ, ఫ్రాన్స్ వంటి దేశాలు ఉన్నాయి.

### బిష్ణోయ్ గ్యాంగ్ లీగల్ టీమ్‌పై కాల్పులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశరాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్‌టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసా రిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడినుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచార మందుకున్న వెంటనే ఢిల్లీపోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధా రంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

### పార్టీకి ద్రోహంచేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం: పన్నీర్‌సెల్వం



**చెన్నై, ఫిబ్రవరి 25:** తాను అన్నాడీఎంకేకు ద్రోహం తలపెట్టినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం పుచ్చుకుంటానని మాజీముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్) ప్రకటించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత 78వజయంతి సందర్భంగా తేని జిల్లా బోడినాయకనూరులో ఆమె చిత్రపటానికి పూలుచల్లి ఓపీఎస్ నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించిన జయలలిత, చివరి వరకు ప్రజల సంక్షేమాన్నే కాంక్షించి ఆమె జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలుచేశారని, రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి పీహెచ్‌డీ వరకు ఉచితంగా అందజేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత లబ్ధిపొందారన్నారు.

### పెళ్లి వేదికపైనే వధువును కాల్చిన మాజీ ప్రియుడు



**పాట్నా, ఫిబ్రవరి 25:** బీహార్‌లోని బక్సర్ పెళ్లి వేదికపై వధువును మాజీ ఆమె ప్రియుడు కాల్చి చం పాడు. ఆ వ్యక్తిని దీనబంధుగా గుర్తించారు. పెళ్లి కుమార్తె 18 ఏళ్ల ఆర్తికుమారి వేదికపై కాబోయే భర్తతో ఉన్న సమయంలో అకస్మాత్తుగా ఓవ్యక్తి వచ్చి పిస్తోల్‌తో కాల్చాడు. వధువు చెల్లెలు బావకు తిలకం దిద్దుతున్న సమయంలో ఆమె వెనుక నుంచి షూట్‌చేశాడు. ఆర్తికుమారి కడుపులో బుల్లెట్ దిగింది. ఆమె బొడ్డు సమీపంలో గాయమైంది. స్పృహకోల్పోవడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. నిందితుడు మాత్రం అక్కడనుంచి పరారయ్యాడు. సదర్ ఆస్పత్రిలో వధువుకు ప్రథమచికిత్స చేసి, అనంతరం ఆమెను వారణాసి ట్రామాసెంటర్‌కు తరలించారు.

### దొంగ సర్టిఫికెట్లతో ఐదేళ్లు జడ్జిగా చెలామణీ



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 25:** తారిక్ ముహమూద్ జహంగిరి ఇస్లామాబాద్ హైకోర్టులో జడ్జిగా పనిచేశాడు. డిసెంబర్ 2020లో అతడిని జడ్జిగా నియమించారు. ఐదేళ్లు జడ్జిగా పలు తీర్పులు ఇచ్చాడు. అయితే, అతడు విద్యార్హతకు సంబంధించి మాత్రం దొంగ సర్టిఫికెట్లే. ఈ విషయం వెరిఫికేషన్‌లో బయటపడింది. జడ్జిగా నియామకమైన తర్వాత డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకోసం జహం గిరిని అధికారులు పలుసార్లు కోరినప్పటికీ సరైన సర్టిఫికెట్లు సమర్పించడంలో విఫలమయ్యాడు. దీంతో అతడిపై విచారణ జరిపారు. కరాచీ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌అతడి విద్యార్హతకు సంబంధించి డాక్యుమెంట్లు తనిఖీ చేయగా ఫేక్ అని తేలింది.

# అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



## - రైతులకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి న- మార్కెట్ యార్డుల్లో టార్పాలిన్లు ఉచితంగా పంపిణీ - వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులందరు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మార్కెట్ యార్డులకు తీసుకొచ్చిన పంట ఉత్పత్తులకు అక్కడే అందుబాటులో ఉన్న టార్పలిన్ కవర్లు అందించామని చెప్పారు. రైతుల ఉత్పత్తులకు నష్టం కలగకుండా సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఆదేశించారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తుల రాకపోకలు అధికంగా కొనసాగుతున్న దృష్ట్యా ఆకస్మిక వాతావరణ మార్పులు, అధిక తేమ, పురుగు సమస్యలు, అగ్ని ప్రమాదాలు, ఇతర అనుకోని నష్టాల నేపథ్యంలో గోదాముల్లో సురక్షిత ప్రదేశాలు అందుబాటులో ఉంచాలని నిర్దేశించారు. వర్షాల నేపథ్యంలో ఉత్పత్తులను నేరుగా నేలపై నిల్వ చేయకుండా చెక్క పలకలు లేదా ఎత్తైన వేదికలను వినియోగించాలని సూచించారు. మార్కెట్ షెడ్లు, గోదాముల పైకప్పులు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు.

వర్షం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడిన వెంటనే నిల్వలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రతిరోజు వాతావరణ సూచనలను గమనించి రైతులు, వ్యాపారులకు సమాచారం అందించడంతోపాటు ఆకస్మిక వర్షాల సమయంలో తక్షణ స్పందన చర్యలు తీసుకునేందుకు టార్పాలిన్ బృందాలను సిద్ధంగా ఉంచాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట సీజన్‌లో మార్కెట్ సెక్రటరీలు స్వయంగా పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ మార్కెట్‌లలో భద్రతా పరంగా రాత్రి సమయంలో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని, నిల్వల రక్షణ కోసం భద్రతా సిబ్బందిని నియమించాలన్నారు. సాధ్యమైనచోట్ల సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మార్కెట్ యార్డులో స్పష్టంగా రైతులకు అవగాహన కలిగేలా జాగ్రత్తల విషయమై సూచనలను ప్రదర్శించాలని ఆదేశించారు. మార్కెట్‌కు తీసుకు రావడానికి ముందే పంట ఉత్పత్తులను బాగా ఎండబెట్టడం, శుభ్రపరచడం, గ్రేడింగ్ చేయడంపై కర్షకులకు అవగాహన కల్పించాలన్నారు.

తూకం,లేలం ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# బ్రెజిల్‌లో లీథియం మైనింగ్‌కి సింగరేణికి ఆహ్వానం

### సిఎండి బుద్ధప్రకాష్‌తో బ్రెజిల్ సంస్థ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** : తాము చేపట్టిన లీథియం మైనింగ్ లో సింగరేణి సంస్థ భాగస్వామిగా చేరాలని కోరుతూ బ్రెజిల్ దేశానికి చెందిన ప్రముఖ సి.బి.ఎల్ సంస్థ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని కోరింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి కార్యాలయంలో బుద్ధప్రకాశ్‌తో బ్రెజిల్ బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా వాటికి సంబంధించిన వివరాలను తెలియజేసింది. బ్రెజిల్ కంపెనీ బోర్డు డైరెక్టర్ డేనియల్ లెమే, సి.బి.ఎల్ సీఈవో వినీసియస్ అల్వారెంగా తమ కంపెనీ వివరాలను, లీథియం గనులను గూర్చి తెలియచేసింది. బ్రెజిల్ దేశంలో ఇప్పటికే తాము లిథియం మైనింగ్ చేపట్టామని, సింగరేణి సంస్థ కీలక ఖనిజాల పట్ల ఆసక్తితో ఉన్న నేపథ్యంలో తమ కంపెనీలో భాగస్వామిగా చేరినట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సింగరేణితో పాటు దేశంలోని ప్రముఖ కంపెనీలను కూడా సంప్రదిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అవసరాల దృష్ట్యా ప్రపంచంలో లిథియం కీలక ఖనిజానికి ప్రాధాన్యత పెరిగిందని పేర్కొన్నారు. లీథియం వెలికితీత విషయంల్నో లాభదాయకత గురించి వివరించారు. సింగరేణి సంస్థకు సంబంధించిన వివరాలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్‌ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్‌పొట్రుగౌతమ్ వివరించారు.

# త్వరలోనే ఐవిఎఫ్ కేంద్రాల విస్తరణ

### : డిఎంఇ డాక్టర్ నరేందర్‌కుమార్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** వరంగల్ సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రి, అదిలాబాద్ రిమ్స్ ల్లో త్వరలోనే ఐవీఎఫ్ కేంద్రాలను అందుబాటులోకి తేనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ నరేందర్‌కుమార్ స్పష్టం తెలిపారు. సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి సంతాన సాఫల్య కేంద్రంలో ఐవీఎఫ్ ద్వారా సంతానోత్పత్తి కలిగిన నేపథ్యంలో ఎంసీహెచ్ భవనం సెమినార్ హాలులో బుధవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలిపారు. ప్రస్తుతం గాంధీ, పేట్లబురుజు ఆస్పత్రుల్లో ఐవీఎఫ్ సేవలు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే వరంగల్, అదిలాబాద్‌కు ఈ సేవలు విస్తరిస్తామన్నారు. తెలంగాణలో ప్రభుత్వ సెక్టార్‌లో ఇదే మొట్టమొదటి ఐవీఎఫ్ జననం అన్నారు. 2024 అక్టోబర్‌లో గాంధీ, డిసెంబర్‌లో పేట్లబురుజు ఐవీఎఫ్ కేంద్రాల్లో సేవలు అందుబాటులోకి రాగా, ఇప్పటి వరకు సంతానంలేని 27,327 మందికి అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్యసేవలు అందించామన్నారు. సంతానసాఫల్యానికి ఐయుఐ, ఐవీఎఫ్, ఏఆర్‌టీ, సరోగసీ అనే నాలుగు పద్ధతులు ఉన్నాయని, వీటిలో ప్రభుత్వపరంగా ఐయుఐ, ఐవీఎఫ్ సేవలు అందిస్తున్నామన్నారు. ఐవీఎఫ్‌లో క్లిష్టతరమైన ప్రొసీజర్స్ ఉంటాయని, మొదటి ఐవీఎఫ్ జననం గాంధీ వైద్యుల ఘనతేనని, అందుకు కృషి చేసిన గాంధీ వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మీ రుణం తీర్చుకోలేనిది... ఐవీఎఫ్ ద్వారా సంతానోత్పత్తి కలిగిన శృతి, శ్రీకాంత్‌లు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం, గాంధీ వైద్యుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆల్వాల్‌కు చెందిన వీరికి ఏడేళ్ల క్రితం వివాహమైంది. సంతానోత్పత్తి కోసం పలు ప్రైవేటు క్లినిక్‌లు, ఫెర్టిలిటీ సెంటర్లను ఆశ్రయించిన ఫలితం రాలేదు. 18 నెలల క్రితం గాంధీఆస్పత్రికి రాగా, పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఐవీఎఫ్ చేయాలని నిర్ణయించారు, మే 2వ తేదిన ఓవీయుఎం, జూన్30న ఎఫ్‌ఈటీలను ప్రవేశపెట్టారు. ఈనెల 7వ తేదిన 2 కేజీల బరువుగల పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. గాంధీలో ఒక్క పైసా కూడా ఖర్చు కాలేదని శృతి, శ్రీకాంత్‌లు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్, గైనకాలజీ హెచ్‌ఓడీ, సంతానసాఫల్య కేంద్రం డైరక్టర్ ప్రొ.శోభ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. ఇందిర, వైద్యులు మురళీధర్, వాసుదేవ్, అబ్బయ్య, ఆర్‌ఎంఓలు శేషాద్రి, సుధార్‌సింగ్, రజనీ, కళ్యాణచక్రవర్తి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ సుమిత్రి, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ ఫాతిమ, క్లినికల్ సీనియర్ ఎంబ్రియాలజిస్ట్ శివకృష్ణ, ఎంబ్రియాలజిస్ట్ అశోక్, నర్సింగ్ ఆఫీసర్లు పద్మ, శిరీషా, లావణ్య, షిరిన్, కౌన్సిలర్ కవితలు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురవుతున్న సీడ్‌ఫామ్‌ల భూములు

### రాష్ట్రంలో 8 సీడ్ ఫామ్‌లకు 1629 ఎకరాలు కేటాయింపు
### ఆక్రమణదారుల చేతిలో 85 ఎకరాలు
### త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న రైతు కమిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వ్యవసాయ విత్తనోత్పత్తికి కేటాయించిన భూములు ఆక్రమణలకు గురవుతుండడంపై రైతు కమిషన్ సీరియస్‌గా ఉంది. సీడ్‌ఫాం భూముల ఆక్రమణలకు సంబంధించిన వివరాలు, చేపట్టాల్సిన చర్యల విషయంలో సూచనలతో నివేదికను ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించనుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సైతం కలిసి ఆక్రమణలపై వివరించనున్నట్లు తెలిసింది. సీడ్ ఫాం భూములను కాపాడితేనే నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించవచ్చని రైతు కమిషన్ స్పష్టం చేస్తోంది. లేనిపక్షంలో రైతులు ప్రయివేటు కంపెనీలను ఆశ్రయించి నష్టపోయే ప్రమాదముందని హెచ్చరిస్తోంది. రాష్ట్రంలో 8 సీడ్ ఫామ్స్ ఉండగా ప్రభుత్వం 1629 ఎకరాలను కేటాయించింది. కామారెడ్డి జిల్లా బొప్పానపల్లిలో 472.33 ఎకరాలు, ముల్తుమేడలో 706.07 ఎకరాలు, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో 24.8 ఎకరాలు, గద్వాల జిల్లాలోని డిండిలో 176.02 ఎకరాలు, చెరుకుపల్లిలో 54.3 ఎకరాలు, నిర్మల్ జిల్లా కడెంలో 29.13 ఎకరాలు ఉన్నాయి.అయితే వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కామారెడ్డి జిలాల్లో 60 ఎకరాలు ఆక్రమణకు గురికాగా భూభారతిలో సైతం క్రమబద్ధీకరించుకున్నట్టు కమిషన్ గుర్తించింది. అయితే సీడ్ ఫామ్స్ భూముల విషయంలో జిల్లా యంత్రాంగాల వద్ద పహనీ మాత్రమే ఉన్నట్లు సమాచారం. సీడ్ ఫామ్స్‌కు చెందిన 85 ఎకరాలకు ఆక్రమణలకు గురవడంతో అధికారులపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. విత్తనోత్పత్తి కేంద్రాల భూములను కాపాడేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతోంది.

# తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

### రెవెన్యూ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



బుధవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి25:** రాష్ట్రం లో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్న తాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగు తున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్య వంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు.స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్ మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి

# రాష్ట్రాభివృద్ధిలో పాడిపరిశ్రమ కీలకం

## పాడి రైతుల కోసం మరిన్ని కొత్త పథకాలు

### - పశుగణాభివృద్ధి మంత్రి వాకిటి శ్రీహరి - బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష



సచివాలయంలో బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పశుగణాభివృద్ధిశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ రంగానికి బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామన్న విషయాన్ని ఆలోచించాలని అధికారులకు సూచించారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని, పాడి రైతులు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని సూచించారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధిపరచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధకశాఖలో మార్పులు తీసుకురాగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. పశుసంవర్ధకశాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలకు రూప కల్పన చేయాలని సూచించారు. ఎలాంటి పథకాలు తీసుకొస్తే పాడి పరిశ్రమ అభివృద్ధిలో విజయం సాధిస్తామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరగాలని, అధికారులంతా బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని గుర్తుచేశారు. పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బడ్జెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దీంతో పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌళిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు వివరించారు.

# గోదావరి పుష్కరాల భద్రతా ఏర్పాట్లపై డిజిపి సమీక్ష



గోదావరి పుష్కరాల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తున్న డిజిపి శివధర్ రెడ్డి. చిత్రంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ తదితరులున్నారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జూన్‌లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణతో పాటు భద్రతా ఏర్పాట్లపై డిజిపి శివధర్ రెడ్డి బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైల జా రామయ్యర్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల ఎస్పిలు, కమిషనర్లతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణకు ఇప్పటి నుంచే ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, భక్తులకు సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించాలని కోరారు. గోదావరి నదీ తీరం వెంట వున్న జిల్లాల పోలీసు అధికారులు ఈ విషయంలో ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మొదటిసారి జరుగుతున్న రెండవ గోదావరి పుష్కరాలు ఇదే కావడంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. మేడారం జాతరలో వాడిన సాంకేతికతను గోదావరి పుష్కరాలకు వాడాలని ఆయన కోరారు. గోదావరి నది ప్రవహించే నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, కొత్తగూడెం తదితర జిల్లాలలో పనులను వెంటనే ప్రారంభించాలని డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, గజారావు భూపాల్, ఏఐజి రమణ పాల్గొన్నారు.

**పోలీస్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌పై సమీక్ష:** ఇదిలా వుండగా వచ్చే మార్చి 23వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరగనున్న 74వ బిఎన్ ముల్లిక్ అఖిల భారత పోలీసు ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహణపైనా డిజిపి సమీక్షించారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు సమయం దగ్గర పడుతుండడంతో ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఇందుకోసం ఏర్పాటైన కమిటీలను ఆయన ఆదేశించారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలతో పాటు పారా మిలటరీ విభాగాల జట్లు ఇందులో పాల్గొంటున్నాయని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన కోరారు. హైదరా బాద్‌కు వచ్చే జట్లకు ఘన స్వాగతం పలకాలని, వారి వెంట హిందీ, ఇంగ్లీష్ భాషలు తెలిసిన వారిని లైజనింగ్ అధికారులుగా నియమించాలని డిజిపి కోరారు. మ్యాచ్‌ల కోసం వచ్చే జట్లు తిరిగి వెళ్లేంత వరకు లైజనింగ్ అధికారులు వారి వెంట వుండాలని ఆయన తెలిపారు. సమావేశంలో పోలీసు అకాడమి డైరక్టర్ అభిలాష్ బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, గ్రే హౌండ్స్ అదనపు డిజి అనిల్ కుమార్, ఐజిలు గజారావు భూపాల్ సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు రమేష్, అవినాష్ మొహంత సహా ఇతర అధికారులు పాల్గొన్నారు,

# బిసిలపై దాడులు ఆపకపోతే ఉద్యమం తప్పదు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్ ఫిబ్రవరి 25 ( ప్రభాతవార్త ) :** రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న అగ్రవర్ణాల దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైతే పెద్ద ఎత్తున తిరుగుబాటు తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం విద్యానగర్ బిసి భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు ఆయన మద్దతు ప్రకటించారు. గతంలో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఈ దారుణం గుర్తు చేస్తోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సిట్ ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా హత్యకు గురైన చిన్నారి కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలి, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించడంతో పాటు బి.సి వర్గాలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి డిమాండ్ చేసారు. ఈ దాడులు ఇలాగే కొనసాగితే కులాల మధ్య వైషమ్యాలు పెరిగి అంతర్యుద్ధం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# హెల్త్‌స్కీం అమలు కోసం స్వయంప్రతిపత్తితో ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలి

### ఉద్యోగ, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా చర్చించాలి, ప్రభుత్వానికి బిసిటిఏ వినతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయుల హెల్త్ కార్డులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడాన్ని బిసిటిఏ స్వాగతించింది. ఈ మేరకు బిసిటిఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా చర్చించి ప్రీమియం మొత్తాన్ని 1శాతం ఉద్యోగుల నుండి, 2శాతం ప్రభుత్వం చెల్లించేవిధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులు అయితే ఒక్కరి నుండే ప్రీమియం తీసుకోవాలని విన్నవించారు. అదే సమయంలో హెల్త్ స్కీం కొరకు స్వయం ప్రతిపత్తి గల ట్రస్టును ఏర్పాటు చేసి, ఒక కమిటీ వేసి ప్రభుత్వ పెద్దలతోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులు కూడా ట్రస్టీలుగా నియమించాలని కోరారు. ఈ కమిటీకి నిర్ణయ అధికారాలు తీసుకునే అవకాశం కల్పించాలని విన్నవించారు. హెల్త్ కార్డు విధి విధానాలు రూపొందించేటప్పుడు రాష్ట్రంలో ఉన్న అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాల ప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అది ప్రభుత్వ నిర్ణయంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు భావిస్తారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో హెల్త్ స్కీమ్‌కు ప్రభుత్వం చెల్లించే పైసలు సక్రమంగా చెల్లిస్తేనే హెల్త్ కార్డు చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేశారు. గతంలో ఉన్న హెల్త్ కార్డు ఎక్కడ చెల్లడం లేదని, ఈసారి జారీ చేసే కార్డులు అన్నిచోట్ల చెల్లుబాటు అయ్యేలా పకడ్బంధీగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణను మావోయిస్ట్ ముక్తగా మార్చాలి

## కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోంది- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు- బిజెపిలో చేరిన పలువురు నేతలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణను కూడా మావోయిస్ట్ ముక్తగా చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పూర్తి కట్టుబాటుతో పనిచేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతా రావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువతతో పాటు వివిధ పార్టీల కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి రథసారధి ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి కిషోర్ గారు, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా పార్టీలో చేరిన వారిలో, బిఆర్ఎస్ నుంచి గతంలో కార్పొరేటర్‌గా పోటీ చేసిన లంకల రమేశ్ రెడ్డి, విజేశ్వర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు శివ్నశకర్, వేణుగోపాల్ రెడ్డి, శివప్రసాద్, నరేష్ కుమార్‌తో పాటు న్యాయవాది శివకుమార్, బృందం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎన్.రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. వివిధ పార్టీల నుంచి, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరడం, పార్టీపై మరింత పెరుగుతున్న ప్రజా విశ్వాసానికి నిదర్శనం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న సుపరిపాలనను చూసి, దేశం కోసం, ధర్మం కోసం, మన సంస్కృతి, ఐక్యత,అఖండత కోసం బిజెపి మాత్రమే భారతదేశాన్ని రక్షించగలదనే నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్.

# సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు ఆపరేషన్ క్రాక్ డైన్ చేబట్టిన టిజిసిఎస్‌బి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో సైబర్ నేరాలను నివారించేందుకు, నేరగాళ్ల భరతం పట్టేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) ఆపరేషన్ క్రాక్‌డౌన్ చేబట్టింది. బుధవారం నాడు మొదలైన ఈ స్పెషల్ ఆపరేషన్ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలోనూ రాబోయే నెలలపాటు కొనసాగుతుంది. మొదటి విడతగా తెలంగాణలోని 16 జిల్లాలలో బుధవారం మొదలయ్యింది. గత ఏడాది రాష్ట్రంలో వెలుగు చూసిన సైబర్ నేరాలలో 4775 మ్యూల్ ఖాతాలు వున్నట్లు తేలింది. బుధవారం రాష్ట్రంలో 137 బ్యాంకుల్లో వున్న అనుమానిత 1888 ఖాతాలను తనిఖీ చేశారు. ఖాతాలు దేశవ్యాప్తంగా జరిగిన 9431 సైబర్ నేరాలలో నిందితుల కోసం పనిచేసినట్లు తేలింది. ఇందులో తెలంగాణకు సంబంధించి 782 నేరాలు వున్నాయి. మ్యూల్ ఖాతాలను తనిఖీ చేసేందుకు 137 పోలీసుబృందాలను దించారు. 512 మంది పోలీసు అధికారులున్నారు. సుల్తాన్ బజార్‌లోని బ్యాంకులో గల మ్యూల్ ఖాతా 496 సైబర్ నేరాలకు సంబంధించి నిందితులున్నారు.

# కెసిఆర్ అప్పులు తీరుస్తున్న రేవంత్ సర్కార్

**- ఒక్క నెలలో వడ్డీ రూపంలో రూ.417 కోట్లు చెల్లింపు**

**- ఆర్‌టిఐ రిపోర్టులో బట్టబయలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి25:** టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన భారీ అప్పులను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రమంగా క్లియర్ చేసుకుంటూ వస్తుంది. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు కోసం తీసుకున్న రుణాలకు సంబంధించి గత రెండేళ్లలో రికార్డు స్థాయిలో చెల్లింపులు జరిగినట్లుగా తాజాగా సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా వెల్లడైన వివరాలు స్పష్టం చేస్తున్నాయి. గత ప్రభుత్వం తీసుకున్న రుణాల అసలు, వడ్డీలను చెల్లించడంలో ప్రస్తుత ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను వస్తోంది. రెండేళ్ల రేవంత్ పాలనలో అత్యధికంగా రుణ విముక్తికే అత్యంత ప్రాధన్యతను ఇచ్చినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. కేవలం 2025 సంవత్సరంలోనే తెలంగాణ ప్రభుత్వం రూ.33,574 కోట్లను రుణాల కోసమే వెచ్చించింది. ఇది గతేడాది చెల్లింపులతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువే. ఇక 2020 నుంచి చూస్తే ఒక ఏడాదిలో జరిగిన అత్యధిక వార్షిక రుణ చెల్లింపు ఇదే కావడం విశేషం. ఇక అప్పుల భారం ఏ స్థాయిలో ఉందంటే.. 2026 సంవత్సరంలో కేవలం ఒకే ఒక్క నెలలో రూ.417 కోట్లను ప్రభుత్వం కేవలం వడ్డీ రూపంలోనే చెల్లించాల్సి వచ్చింది.

# ఫిబ్రవరిలోనే రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు

**- యాసంగి సాగుకు మొదలైన సాగునీటి కష్టాలు న- నీటి విడుదల కోసం అన్నదాతల ఎదురు చూపులు - ఈ యాసంగిలో 43లక్షల ఎకరాలకు సాగునీటిని లక్ష్యంగా పెట్టుకున్న నీటిపారుదలశాఖ - ప్రధాన ప్రాజెక్టుల్లో వేగంగా పడిపోతున్న నీటి నిల్వలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే రికార్డుస్థాయిలో 35డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో పంటలకు సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. పది రోజులుగా రాష్ట్రంలో భూగర్భ జలాలు వేగంగా పడిపోతుండడంతో ప్రాజెక్టుల కాలువల పరిధిలో ఉన్న అన్నదాతలు సాగునీటి విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నీటి వనరుల్లో నీటి మట్టాలు సైతం వేగంగా పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో యాసంగి వరి, మొక్కజొన్న పంటలకు సాగునీరు అందించడం నీటిపారుదలశాఖకు సవాల్‌గా మారుతోంది. ఈ ఏడాది రబిలో (యాసంగి) రాష్ట్రంలో అధికారికంగా 53లక్షలకు పైగా విస్తీర్ణంలో వరి సాగయింది. లెక్కల్లోకి రాని వరి విస్తీర్ణం మరో 10లక్షల ఎకరాల దాకా ఉంటుందని, అంతా కలిపితే 63లక్షల ఎకరాల్లో వరిసాగవుతున్నట్టు వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడో వారం నుండి ఏప్రిల్ 15 వరకు వరికి సాగునీరు అందించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే గరిష్ట ఉష్ణోగ్రతల కారణంగా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సాగునీటికి కటకట నెలకొంది. సాగునీటి విడుదల కోసం అన్నదాతలు రోడ్డెక్కి ధర్నాలు కూడా చేస్తుండడం మొదలైంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది యాసంగి సీజన్‌లో 43లక్షల ఎకరాలకు సాగు నీరందాల్వాలన్న నీటిపారుదలశాఖ లక్ష్యం నెరవేరుతుందా..? అన్నది ఇప్పుడు ఆసక్తికర అంశంగా మారింది. కృష్ణా,గోదావరి బెసిన్‌లోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులతోపాటు చిన్ననీటి వనరుల్లో సాగునీటి వినియోగానికి 370 టిఎంసిల నీరు అందుబాటులో ఉన్నట్టు నీటిపారుదలశాఖ గుర్తించింది. ఈ నీటితో 43లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని నిర్ణయించింది. ఎస్ఆర్ఎస్పి, ఎల్లంపల్లి, లోయర్ మానేరు డ్యామ్, మిడ్ మానేరు, కడెం, నిజాంసాగర్, సింగూరు, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులో తాగునీటి అవసరాలు మినహాయిస్తే 288.64 టిఎంసిలు అందుబాటులో ఉన్నట్లు తేల్చారు. ఈ ప్రాజెక్టుల కింద 30,97లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని నిర్ణయించారు. ఇక మధ్యతరహా ప్రాజెక్టుల్లో 2.87లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. చిన్ననీటి వనరుల కింద 41.11టిఎంసిలతో 7.5లక్షల ఎకరాకు, ఐడిసి లిఫ్టుల కింద 10 టిఎంసిలతో లక్షా 72వేల ఎకరాలకు సాగునీరు అందించొచ్చని అంచనా వేసింది. అయితే ఫిబ్రవరి నెలలోనే నాగార్జునసాగర్, ఎల్లంపల్లి, శ్రీశైలం, సింగూరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు వేగంగా పడిపోతుండడంతో ఇక మార్చి, ఏప్రిల్ నెలలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉండొచ్చని నీటిపారుదలరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.వాస్తవానికి యాసంగి సాగుకు ప్రాజెక్టుల్లోని నీటి నిల్వలు సరిపోని కారణంగా నీటిపారుదలశాఖ ఏటా వారాబంది విధానాన్ని అమలు చేస్తోంది. అయితే 43లక్షల ఎకరాకు సరిపోను నీరు ఉందని చెబుతూనే ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడు కూడా యాసంగి పంటలకు సాగునీటి విడుదలపై నీటిపారుదలశాఖ వారాబంది (ఆన్అండ్ఆఫ్)విధానాన్ని అమలు చేస్తుండడం గమనార్హం. రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టులు అయిన శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్ కింద చివరి ఆయకట్టుకు సాగునీరును యాసంగిలో అందించాల్సి ఉంది. ఎస్సారెస్పీ, దేవాదుల ఎత్తిపోతల, మధ్య, దిగువ మానేరు జలాశయాల నుంచి ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని నియోజకవర్గాలు, నాగార్జునసాగర్ నుండి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని నియోజకవర్గాల ఆయకట్టుకు సాగునీటిని అందించాల్సి ఉంది. ఎస్సారెస్పీ (శ్రీరాంసాగరన) కింద 12.37లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా నాగార్జునసాగర్ పరిధిలో తెలంగాణలో 6.37లక్షల ఎకరాలు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద 2.80లక్షల ఎకరాలు, నిజాంసాగర్ ప్రాజెక్టు కింద 1.24లక్షల ఎకరాల ఆయకట్టు కుంది. రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు...నాగార్జునసాగర్ 312.05 టింసిలకు 126.22 టిఎంసిలు, ఎల్లంపలి 20.18 టిఎంసిలకు 11.56 టిఎంసిలు, శ్రీశైలం 215.81టిఎంసిలకు, 58.59టిఎంసిలు, సింగూరు 29.92కు 13.72 టిఎంసిలు ఉన్నాయి.

# మణిపూర్ కాంగ్రెస్ నాయకుడు వుంగ్‌జాగిన్‌కు నివాళులు అర్పించిన హర్కర వేణుగోపాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలోని థాన్లోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే వుంగ్ జాగిన్ గల్టె మృతికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ తీవ్ర విచారం వ్యక్తంచేసింది.



తెలంగాణ ప్రభుత్వ సలహాదారు సంగతన్ శ్రీజన్ అభియాన్ ఎఐసిసి చురాచంద్‌పూర్ పరిశీలకుడు హర్కవేణుగోపాలరావు, మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ మంగవైఫైతో కలిసి మృతిచెందిన ఎమ్మెల్యే పార్థివశరీరానికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా హర్కవేణుగోపాల్‌రావు మాట్లాడుతూ బాధిత కుటుంబంకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని తెలిపారు. ఆయనలేని లోటు కాంగ్రెస్ పూడ్చుకోనిదనీ అన్నారు. వుంగ్‌జాగిన్ గల్టె ఆత్మశాంతించాలని కోరారు.

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పదవీకాలం పొడిగింపు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి25:** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్‌రెడ్డి పదవీకాలాన్ని మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 ఫిబ్రవరి 26న రెండేళ్ల కాలానికి గాను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కె.శ్రీనివాస్‌రెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. తాజా ఉత్తర్వుల ప్రకారం ఆయన మరో రెండేళ్ల పాటు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగనున్నారు.

# రిటైర్మెంట్ తర్వాత ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తేనే ఇహెచ్ఎస్ కు 1.5శాతం చందా చెల్లిస్తాం!

**హైదరాబాద్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** అరకొర సిపిఎస్ పెన్షన్‌తో వృద్ధాప్యంలో వైద్య ఖర్చులు భరించడం సాధ్యం కాదని రిటైర్మెంట్ తరువాత ఉచిత ఆరోగ్య భీమా కల్పిస్తామనే హామి ఇస్తేనే ఎంప్లామెంట్ హెల్త్ స్కీమ్‌లో 1.5శాతం చందా చెల్లిస్తామని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ,రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ లు తెలిపారు. బుధవారం ఇహెచ్ఎస్ ప్రభుత్వ విధానంపై కార్యవర్గసమావేశం హైదరాబాద్‌లో జరిపారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ప్రస్తుతం సిపిఎస్ విధానంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులను ఈ.హెచ్.ఎస్ లో కొనసాగించేందుకు బేసిక్ పే నుండి 1.5 చందాను మినహాయించాలనే ప్రభుత్వం నిర్ణయంపై సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని తెలిపారు. అసలే సిపిఎస్ విధానం వల్ల రిటైర్మెంట్ తర్వాత వచ్చే నామమాత్రపు పెన్షన్‌తో వృద్ధాప్యంలో పూటగడవడమే కష్టంగా మారిందని,ఇలాంటి దుస్థితిలో, రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి ఉచిత ఆరోగ్య భద్రత కల్పించకుండా ఇప్పుడు మా జీతాల నుండి 1.5శాతం చందా వసూలు చేయడం దారుణమని ఆవేదన చెందారు.ఇప్పటికే సిపీఎస్ విధానం కోసం 10 బేసిక్+ డి.ఏ లో కోత విధిస్తున్నారని వాపోయారు. వృద్ధాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యలకు ఈ అరకొర పెన్షన్‌తో లక్షల రూపాయల వైద్య ఖర్చులు ఎలా భరించాలి? ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని స్థితప్రజ్ఞ తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య భీమా సదుపాయం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇస్తేనే, బేసిక్ పే నుండి 1.5శాతం మొత్తాన్ని కట్ చేయడానికి రాష్ట్రంలో ని 2.6 లక్షల సిపీఎస్ ఉద్యోగులు సమ్మతి తెలుపుతారన్నారు.

# అధికార పార్టీకి తొత్తులుగా పోలీసులు

**- నిందితులను అరెస్టు చేయకపోతే అసెంబ్లీలో నిలదీస్తాం - ఇది అరాచక పాలన - కుమ్మెర బాధితులను పరామర్శించిన కెటిఆర్**



బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందజేస్తున్న కేటీఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని అరాచక పాలన అని, పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై అసెంబ్లీ సాక్షిగా నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కుమ్మెర ఘటనలు రెండు నెలల చిన్నారిని కోల్పోయిన కుటుంబం చేస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం కేటీఆర్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన విషయాలను బాధితులు చంద్రకళ, గణేష్, మౌనికలను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని న్యాయం జరిగే వరకు పోరాడుతామని కేటీఆర్ భరోసా అందించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర మల్లన్న జాతరలో దర్శనం కోరిన చంద్రకళ కుటుంబాన్ని అధికారం,రాజకీయ అహం, స్థానిక ఎమ్మెల్యే అండలు చూసుకుని వేలాదిమంది ప్రజల సమక్షంలో ఆ కుటుంబాన్ని సూటిపోటి మాటలతో అవమానించడమే కాకుండా ఈ విషయాన్ని ప్రశ్నించిన చంద్రకళ కుమారుడు గణేష్ ను జాతరలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొబ్బరికాయల దుకాణంలోకి తీసుకువెళ్లి 8 మంది విచక్షణారహితంగా బండ బూతులు తిడుతూ చంద్రకళ, మౌనిక గణేష్ లపై దాడికి దిగడమే కాకుండా తన రెండు నెలల చిన్నారి ముఖం చూసి అయినా తన భర్తను వదిలి పెట్టాలని కాళ్ళ వేళ్ళపడి తన కూతురిని శ్రీనివాస్ రెడ్డి తుకారాంరెడ్డి తదితరుల కాళ్లపై చిన్నారిని పెట్టి వేడుకుంటుండగా అదే కాలితో దయా దాక్షిణ్యం లేకుండా తన్నడం ద్వారా చికిత్స పొందుతూ రెండు నెలల చిన్నారి ప్రాణాలు వదిలిందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన తనను కలిచి వేసిందని బాధితుల నోటితో వారి మాటలు వింటుంటే కళ్ళు చెమర్చాయి అన్నారు. రాష్ట్రంలో సాగుతున్నది పేరుకే ప్రజా పాలన అని సాగుతున్నది మాత్రం అరాచక పాలన అని కేటీఆర్ దిగబట్టారు. కుమ్మెర ఘటన మాటలకు అందని మహావిషాదమని నిందితులకు అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇతర రాజకీయ నాయకులపై కూడా కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీ కి ఆ పార్టీ నాయకులకు గులాములుగా మారి పోలీసు యూనిఫారంకు గౌరవం లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18వ తేదీన ఘటన జరిగితే అదే రోజు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వస్తే బాధితుల దరఖాస్తులు పక్కనపెట్టి సదరు డి.ఎస్.పి అధికార పార్టీకి చెందిన కుమ్మెర సర్పంచ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చి కౌంటర్ ఫిర్యాదులు తీసుకొని బాధితులపైనే తప్పుడు కేసులు బనాయించి పోలీసులు కాంగ్రెస్ పార్టీ పట్ల తమకు ఉన్న విధేయతను చాటుకున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గణేష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున తక్షణ సహాయంగా లక్ష రూపాయలు అందించడం జరిగిందని భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటూ ఇంటిని నిర్మించి పాలు పొంగించే కార్యక్రమానికి తానే స్వయంగా వస్తానని కేటీఆర్ సభ ముఖంగా హామీ ఇచ్చారుమ్మేన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చొరవతో తిరిగి విధుల్లోకి స్పోర్ట్స్ కోటా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న స్పోర్ట్స్ కోటా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకాలకు మార్గం సుగమమం కావడంపై తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంబంధిత ఫైల్‌ను ప్రత్యేక చొరవ తీసుకుని క్లియర్ చేపించారని మంత్రి సీతక్కకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్. నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదానికి 98 మందిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగాలను కోల్పోయారని గుర్తు చేశారు. ప్రభుత్వ తప్పుకు వ్యక్తులు నష్టపోవడం సహజ నాయ సూత్రాలకు విరుద్ధమని, నోషనల్ బెనిఫిట్స్‌తో స్పోర్ట్స్ కోటా జూ.పంచాయతీ కార్యదర్శులకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వాలని నాడు కోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి సీతక్క చొరవ తీసుకుని మళ్లీ ఉద్యోగాలు వచ్చేలా చేశారని సంతోషం వ్యక్తం చేశారు.

## వరంగల్, ఆదిలాబాద్‌లో పత్తి పరిశోధన

**ఏర్పాట్లలో వ్యవసాయ పరిశోధనా మండలి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** తెలంగాణలో పత్తి పంటకు సంబంధించి రెండు అఖిల భారత సమన్వయ పత్తి పరిశోధన కేంద్రాల (ఎఐసిఆర్పి) పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీటిని రాష్ట్రంలో అందుబాటులోకి తెచ్చేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) గతంలోనే ఆమోదం తెలిపింది. రాష్ట్ర విభజన అనంతరం భారత వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలో పత్తి పరిశోధన చేసే సమన్వయ కేంద్రాలు తెలంగాణ రాష్ట్రం పూర్తిగా కోల్పోయింది. ఫలితంగా గత పది ఏళ్లలో జాతీయస్థాయిలో పత్తి పరిశోధన వ్యవస్థలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం భాగస్వామి కాలేకపోయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఈ కేంద్రాలు ప్రధానంగా వరంగల్ (ప్రధాన కేంద్రం) మరియు ఆదిలాబాద్ (ఉప కేంద్రం) లలో ఏర్పాటు కానున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు పని చేస్తాయి. వరంగల్ చుట్ట పక్కల ప్రాంతాల్లో పత్తి సాగు ఎక్కువగా ఉండటంతో, ఇక్కడ ఒక ప్రధాన పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుంది. ఇది కొత్త పత్తి రకాలు, సాంకేతిక మద్దతుపై దృష్టి పెడుతుంది. అలాగే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడమే కాకుండా నాణ్యమైన పత్తి పంటకు ప్రసిద్ధి గాంచిన ఆదిలాబాద్ జిల్లాకు ప్రభుత్వం పత్తి పరిశోధన ఉప కేంద్రాన్ని మంజూరు చేసింది. ఇది స్థానిక వాతావరణానికి తగిన పరిశోధనలు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో అగ్రో క్లైమేట్ రీసెర్చ్ సెంటర్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు కూడా పత్తి సాగు మెరుగుదలపై పనిచేస్తున్నా, ఈ రెండు కేంద్రాలు (వరంగల్, ఆదిలాబాద్) ప్రత్యేకంగా కాటన్ కోసం రూపొందించినవి కావడం విశేషం.

## అలిగి వచ్చిన బాలుడు సురక్షితంగా అప్పగింత

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి వచ్చిన బాలుడ్ని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద టిటిడి భద్రతా సిబ్బంది గుర్తించి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తెలంగాణ ఘట్‌కేసరికి చెందిన లావేటి రఘునందన్, మానస దంపతుల కుమారుడు లావేటి సుజిత్ కుమార్ ఈనెల 14న ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి చేరు కున్నాడు. అలిపిరి చెక్‌పాయింట్ వద్ద అనుమా నాస్పదంగా ఉన్న బాలుడిని గమనించిన టిటిడి భద్రతా సిబ్బంది అక్కున చేర్చుకున్నారు.

# భారీగా పడిపోయిన కూరగాయల ధరలు.. తీవ్ర నష్టాల పాలవుతున్న రైతులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు భారీగా పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ధరలు తగ్గుముఖం పట్టడంతో సామాన్యులు ఊరటచెందుతుండగా రైతులు మాత్రం నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. రెండు నెలల క్రితం కేజీ టమాటా రూ.30 వరకు పకలగా ఇప్పుడు ఏకంగా రూ.10కి పతనమమైంది. ఇక కేజీ రూ.100 పలికే క్యారెట్, బీట్ రూట్ ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం కేజీ రూ.30లోపే లభిస్తున్నాయి. ఇక రైతు మార్కెట్లో అయితే మరింత తక్కువకు దొరుకుతున్నాయి. రూ.70 పలికిన బీన్స్ కూడా ఇప్పుడు కిలో రూ.30 అయ్యింది. ముఖ్యంగా టమాటా ధరలు మరింతగా తగ్గాయి. ప్రస్తుతం కిలో 10 రూపాయలకే లభిస్తున్నాయి. హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రధాన మార్కెట్లలో టోకు ధరల్లో కిలో టమాట రూ. 8 చొప్పున అమ్ముడుపోతుండటంతో రైతుల కష్టం చేతికి రాకుండాపోతోంది. కూలీల కొరత, ధరలు, రవాణా సమస్యలతో పాటు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసినా తీరా మార్కెట్‌కు వచ్చే సరికి ధరలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోందని రైతులు వాపోతున్నారు. ఏటేటా కూరగాయల సాగుకు పెట్టుబడి కూడా ఎక్కువ అవుతోందని, కూలీల ఖర్చులు, సరఫరా సమయంలో ఆటో కిరాయిలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కూరగాయల ధరలు కూడా ఒకేసారి తగ్గుముఖం పట్టడంతో రైతులు గగ్గోలు పెడుతోన్నారు. మరో రెండు వారాలపాటు టమాట, ఇతర కూరగాయల ధరలు ఇలా కొనసాగుతాయని టోకు వర్తకులు, చిరువ్యాపారులు, మార్కెటింగ్ శాఖ వర్గాలు అంచనా వేస్తున్నారు. ఇక బీరకాయ రూ.40, క్యాబేజీ రూ.12, క్యాలీఫ్లవర్ రూ.25, క్యారెట్ రూ.20, దొండకాయ రూ.50, బీన్స్ రూ.30, పచ్చి మిర్చి రూ.60, ఉల్లిగడ్డ రూ.18, సొరకాయ రూ.15, క్యాప్సికం రూ.40కి లభిస్తున్నాయి. ఇక బెండకాయ రూ.28, కాకరకాయ రూ.38, క్యారెట్ రూ.21, చిక్కుడుకాయ రూ.35, గొకర రూ.28, కీరదోస రూ.18, బీట్ రూట్ రూ.15, చామ రూ.33, ఆలు రూ.16, గోబీ రూ.13, పొట్ల రూ.18 పలుకుతున్నాయి.

# ఇరాన్ గుట్టుచెప్పాలంటే అమెరికా సిఐఎ పిలుపు!

## వివిధ దేశ భాషల్లో సందేశాలు.. ఎలా చేయాలో వివరణ

**టెహ్రాన్, ఫిబ్రవరి 25 :** ఇరాన్‌పై అగ్రరాజ్యం అమెరికా ఏ క్షణంలోనైనా సైనిక చర్య చేపట్టేందుకు వీలుగా అమెరికా అన్నిరకాల ఎత్తులు వేస్తోంది. అమెరికా నిఘా సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(సీఐఏ) ఓ ఆఫర్‌ను ప్రకటించింది. ఇరాన్ గుట్టు చెప్పాలని తెలిపింది. ఇరాన్ నిరసనలు చేపడుతున్న ఆందోళకారుల గొంతు వినాలనుకుంటోందని, వారికి సాయం చేయాలని అనుకుంటుందని తెలిపింది. సీఐఏను రహస్యంగా ఎలా సంప్రదించాలో విషయంపై పార్సీ భాషలో సూచనలు ఇస్తూ ప్రకటనలు జారీచేసింది. పార్సీ భాషలో విడుదల చేసిన సందేశంలో సీఐఏ ఇలా పేర్కొంది హాలో. సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మీ మాట వింటోంది. మేం సహాయం చేయాలనుకుంటున్నాం. మాతో సురక్షితంగా వర్చువల్ కాల్ ఎలా చేయాలో కొన్ని సూచనలు ఇవి అని పోస్ట్ చేసింది. ఈ పోస్టుకు కొన్ని గంటల్లోనే లక్షలాది వీక్షణలు వచ్చాయి. ఇంతకుముందు పార్సీతో పాటు కొరియన్, రష్యన్, మాండరిన్ భాషల్లో సురక్షితంగా సంప్రదించేందుకు సీఐఏ సూచనలు జారీ చేసింది. అయితే మంగళవారం ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వేదికల్లో పోస్టు చేసిన తాజా ఫార్సీ సందేశం అమెరికాఇరాన్ సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న సమయంలో వెలువడింది. ఇదే సమయంలో ఇరాన్ ప్రభుత్వంపై అంతర్గత నిరసనలు కూడా ఉధృతమవుతున్నాయి. సీఐఏ విడుదల చేసిన సూచనల్లో ఇంటర్నెట్ ఆంక్షలు, పర్యవేక్షణను తప్పించేందుకు వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ (వీపీఎన్) ఉపయోగించాలన్న సూచన ఉంది. వ్యక్తిగత వెబ్ బ్రౌజర్లు వినియోగించడం, బ్రౌజింగ్ చరిత్రను తొలగించడం వంటి జాగ్రత్తలు కూడా సూచించింది. సీఐఏ పబ్లిక్ వెబ్‌సైట్ ద్వారా లేదా వినియోగదారుల గుర్తింపును దాచే ప్రత్యేక సాధనాలతో మాత్రమే చేరగలిగే డార్క్‌నెట్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది.



ఇలాంటి సూచనలు రష్యన్ భాషలోనూ విడుదల చేసినట్లు పేర్కొంది. ఇరాన్‌తో ఉద్రిక్తతలు పెరగడంతో, అమెరికా గత కొన్ని దశాబ్దాల్లోనే అతిపెద్ద సైనిక బలగాలను పశ్చిమాసియాలో ప్రాంతంలో సమీకరించింది. ఇరాన్ సమీపంలో అత్యాధునిక యుద్ధనౌకలు, యుద్ధ విమానాలను మోహరిస్తున్నారు. 2003 ఇరాక్ యుద్ధం తరువాత అతిపెద్ద సైనిక సమీకరణ ఇదే అని నిపుణులు చెబుతున్నారు. జనవరిలో దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలపై ఇరాన్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిన నేపథ్యంలో ట్రంప్ సైనిక చర్యకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఆయన దృష్టి ఇరాన్ వివాదాస్పద అణు కార్యక్రమంపైకి మళ్లింది. అణు ఒప్పందంపై ముందుకు రావాలని ఇరాన్‌ను హెచ్చరించారు. ఇరాన్ ఒప్పందానికి రాకపోతే దాడులు చేస్తామని చెప్పారు.

మరోవైపు ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ పట్టించుకోవడం లేదు. ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధమేనని పేర్కొంది. తాము అగ్రరాజ్యం ఒత్తడికి లొంగబోమని, దౌత్యమే ప్రధాన మార్గమని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఈ వారాంతంలో మరో విడత అణు చర్చలు జరగనున్నాయి. వాస్తవానికి జనవరి ప్రారంభంలో జరిగిన హింసాత్మక నిరసనలను సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రభుత్వం అణచివేసింది.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులు సహించం

**- కుమ్మెర బాధితులకు అండ - కేసు సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు - పోలీసులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీకమిషన్ స్పష్టం చేసింది. కుమ్మెర బాధితులకు అండగా నిలిచి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశాలు జారీ చేశారు. నిందితులపై హత్య కేసుతో పాటు, ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ మేరకు బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో కుమ్మెర బాధితులను కమిషన్ సభ్యుడు శంకర్‌తో కలసి ఆయన పరామర్శించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి వివిధ అంశాలను గూర్చి ఆయన వివరాలు సేకరించారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మోనిక కుటుంబ సభ్యులతో మాట్లాడి అందుకు దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితులకు అన్ని విధాలుగా హామీ ఉంటామని హామీ ఇచ్చారు. నిందితులకు కఠిన శిక్షలు అమలు జరిగే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతల పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు. దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అలాగే 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కులను రక్షి ంచడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కుమ్మెర ఘటనపై సీఎం, జిల్లా ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కుమ్మెర కేసును త్వరగా పరిష్కరించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం కుమ్మెర బాధితులకు తక్షణ ఖర్చుల నిమిత్తం గణేష్, మోనికకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అంతే గాకుండా వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశించారు. బాధితులకు డబెల్ బెడ్ రూమ్ ఇల్లు ఏర్పాటు చేసి గణేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.

# ఎన్డీడిబికి మదర్ డెయిరీ ప్రతిపాదన

**సంస్థకు రూ.70 కోట్ల నష్టాలు..**

**సర్కార్‌కు పాలకవర్గం విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** అప్పుల్లో కూరుకుపోయిన నల్లగొండరంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార యూనియన్ (నార్ముల్‌మదర్ డెయిరీ)ను వృద్ధిలోకి తీసుకువచ్చే బాధ్యతను జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ (ఎన్డీడిబి)కు అప్పగించాలని సీఎం రేవంత్‌రెడ్డికి డెయిరీ పాలక వర్గం, స్థానిక ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ కొన్ని నిబంధనలను కఠినంగా అమలు చేసి మదర్ డెయిరీని వృద్ధిలోకి తెస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులు కలిశారు.

ప్రస్తుతం డెయిరీ తీవ్ర నష్టాలు, సమస్యలను ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు శాశ్వత పరిష్కారంగా జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థకు దీన్ని అప్పగించడమే మార్గమని స్పష్టం చేశారు. అలాగే మదర్ డెయిరీని పరిశ్రమాభివృద్ధి సంస్థకు అప్పగించేందుకు అవసరమైన నో అభ్యక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) ఇప్పించాలని పాలకవర్గ సభ్యులు విన్నవించారు.

# కేటాయింపులకు మించి కృష్ణా జలాలను తరలించుకుపోతున్న ఎపి

**ఇప్పటికే 28.64 టీఎంసీలు అధికంగా వినియోగం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కేటాయింపులకంటే అధికంగా కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా వినియోగిస్తోన్నా చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారని కృష్ణా బోర్డు (కేఆర్ఎంబీ)పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ఏపీ తమ వాటాకు మించి 28.64 టీఎంసీలను అధికంగా వాడుకుందని తెలంగాణ నీటిపారుదలశాఖ ఆరోపిస్తోంది. ఏపీ అధికంగా నీటిని తరలించుకుపోతుండడంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో వేగంగా నీటి నిల్వలు పడిపోతున్నాయని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం శ్రీశైలంలో కనీస మట్టానికి ఎగువన 72.186 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో కనీస మట్టానికి ఎగువన 56.65 టీఎంసీలే మిగిలి ఉన్నాయని గుర్తు చేస్తోంది. అదే సమయంలో ఏపీ అధిక నీటిని వాడుకుంటున్న నేపథ్యంలో కృష్ణాబోర్డు వాస్తవ విరుద్ధంగా లెక్కలు నమోదు చేస్తోందని తెలంగాణ ఈఎన్‌సీ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ఏపీ అధికంగా కృష్ణా జలాల వినియోగంపై కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నెలలోనే రెండుసార్లు లేఖల ద్వారా తమ అభ్యంతరాన్ని తెలిపింది.

ఈ నెల 6న, తిరిగి ఈ నెల 21న తెలంగాణ ఈఎన్‌సీ రమేష్‌బాబు కేఆర్ఎంబీకి లేఖలు రాశారు. ఈ ఏడాది ఏపీ ఇప్పటికే 668.34 టీఎంసీల నీటిని తరలించుకుపోగా బోర్డు 55.50టీఎంసీలే తరలించిందని లెక్కలు చూపడంపై తెలంగాణ మండిపడుతోంది. కృష్ణా డెల్టా సిస్టం, గుంటూరు ఛానెల్, కేసీ కెనాల్, సుంకేశుల బ్యారేజీ ద్వారా ఏపీ కృష్ణా జలాలను అధికంగా వినియోగించుకుంటోందని బోర్డుకు రాసిన లేఖల్లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గత జనవరి 29 నాటికే ఏపీ తన వాటా జలాలను వినియోగించుకుందని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం శ్రీశైలం, సాగర్‌లో మిగిలి ఉన్న నీటి నిల్వలు పూర్తిగా తెలంగాణ హక్కుగా ఉన్న వాటా జలాలేనని స్పష్టం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో శ్రీశైలం, నాగార్జునసాగర్ నుండి ఏపీ ఇకపై నీటిని తరలించకుండా అడ్డుకోవాలని కేఆర్ఎంబీకి తెలంగాణ స్పష్టం చేస్తోంది. ఇప్పటికైనా కోటా మేరకు తెలంగాణ అవసరాల కోసం నీటిని కేటాయించాలని కేఆర్ఎంబీని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది. వేసవి తాగునీటి అవసరాల కోసం వెంటనే త్రిసభ్య కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలన్నారు.

# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఎపి



ఎపిలో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

- రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్‌గా ఎపి నిలవబోతోంది
- మైనింగ్ మాత్రమే కాకుండా వాల్యూ యాడెడ్ చైన్ అభివృద్ధి చేయాలి
- బీచ్ శాండ్ మినరల్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం
- రేర్ ఎర్త్ మినరల్స్ వర్క్ షాపులో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు సాగుతోందని గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాలు రాష్ట్రానికి సహజ వరమని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే భారీ పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఖనిజాలను తవ్వి ఎగుమతి చేసే దశను దాటుకుని, రాష్ట్రం లోనే శుద్ధి, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి విలువ పెంపు గొలుసును నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ నోవోటెల్‌లో బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, శాశ్వత అయస్కాంతాలు, ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి కొల్లు మాట్లాడుతూ, టైటానియం, రేర్ ఎర్త్ పదార్థాలు రక్షణ, అంతరిక్ష, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు కీలకమని వివరించారు. భవిష్యత్ సాంకేతిక రంగాలన్నీ ఈ వ్యూహాత్మక ఖనిజాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానం, వేగవంతమైన అనుమతులు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, పెట్టుబడి దారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణయాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది.

# తిరుమల సమాచారం

## నకిలీ వెబ్‌సైట్లతో అప్రమత్తంగా ఉండాలి

### - అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్స్ చేయాలి



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి నిర్వహించే అధికారిక వెబ్‌సైట్ ద్వారానే తిరుమలలో వసతి, దర్శనం సౌకర్యం పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. తిరుమలలో గదులు ఇప్పిస్తామంటూ భక్తులను మోసం చేస్తున్న దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై టిటిడి అప్రమత్తమైంది. కేరళకు చెందిన భక్తుడు సి.కె. సురేష్ బాబు తిరుమలలో "కర్ణాటక ప్రవాసి సౌధ" పేరుతో గదులు ఏర్పాటు చేస్తామని చెప్పిన వ్యక్తి చేత మోసపోయిన ఘటనపై ప్రభుత్వానికి ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో టిటిడి విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టింది. విచారణలో తిరుమల శ్రీవారి ఆలయ చిత్రాలు, టిటిడి పేరును అనధికారికంగా వినియోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి భక్తులను తప్పుదారి పట్టిస్తున్నట్టు గుర్తించారు. గూగుల్ సెర్చ్‌లలో ఈ నకిలీ వెబ్‌సైట్లు కనిపిస్తూ, భక్తుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తేలింది. దీంతో నకిలీ వెబ్‌సైట్లపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు టిటిడి ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిటిడి చిహ్నాలు, ఆలయ చిత్రాలను అనధికారికంగా ఉపయోగిస్తున్న వెబ్‌సైట్లపై కాపీరైట్ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. దర్శనం, వసతి గదులు, సేవా టికెట్లను 'టిటిడి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్' ద్వారానే బుకింగ్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## 3న అన్నప్రసాద వితరణ కేంద్రాల మూసివేత



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం తిరుమల, తిరుపతి, తిరుచానూరులోని టిటిడి ఆధ్వర్యంలోని అన్నప్రసాద వితరణ కేంద్రాలను మూసివేయనున్నారు. తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్స్‌లో ఉన్న ఎస్వీ నిత్య అన్నప్రసాద భవనం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి విశ్రాంతి భవనంలోని క్యాంటీన్, అలాగే శ్రీనివాసం, విష్ణునివాసం వసతి సముదాయాల్లో భక్తులకు అందించే ఉచిత అన్నప్రసాద వితరణను తాత్కాలికంగా నిలిపివేస్తారు. అంతేగాక తిరుపతిలో ప్రభుత్వ వైద్యశాలలు, వివిధ ప్రథమ చికిత్స కేంద్రాల్లో రోగులు, వారి సంరక్షకులకు అందించే అన్నప్రసాదాలను ముందస్తుగా పంపిణీ చేయనున్నారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, ఇతర ప్రాంతాల్లో ఫుడ్‌కౌంటర్లను మూసివేసి భక్తులకు పులిహోర వితరణ చేస్తారు.

## 2నుండి ఆన్‌లైన్‌లో వస్త్రాల వేలం

తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన, పాక్షి కంగా దెబ్బతిన్న (287) లాట్ల ఆర్ట్ సిల్క్ చీరలు, హాఫ్ సారీస్, సిల్క్ చీరలు ఆర్డినరీ చీరలు ఆన్‌లైన్‌లో టిటిడి వేలం వేయనుంది. మార్చి 2వ తేదీ నుండి 9 తేదీ వరకు టిటిడి ఆన్‌లైన్‌లో ఇఎ ఐడి ఎన్‌ఓఎస్ 25597 నుండి 25602, 25604 నుండి 25609 ద్వారా ఈ వేలం వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్‌లో రిజిస్టర్ అయిన ఆసక్తి కల్గిన బిడ్డర్లు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు) ఎఇఒ (వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో 0877 2264429 / 9959988470 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.


## 'వెంకటపతి విద్యా దీవెన'తో సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ



తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పేద, వెనుకబడిన వర్గాల యువత రాష్ట్ర, కేంద్ర సివిల్ సర్వీసుల్లో ప్రవేశించేందుకు ఉచితంగా మూడు సంవత్సరాలపాటు కోచింగ్ అందించనున్న 'వెంకటపతి విద్యా దీవెన' అందరూ వినియోగించుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిదులు భాగవతుల రవికుమార్, చెన్ను రమేష్, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య గ్రూప్ సంస్థల గౌరవ చైర్మన్ డాక్టర్ పి.వి. లక్ష్మయ్య, ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మార్గదర్శకత్వంలో సివిల్స్ పరీక్షలు రాసినట్లు సిఎండి శివశంకర్ తెలిపారు. వ్యక్తిత్వం, పేదల పట్ల ఉన్న మక్కువ, సమాజ సేవా దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంపై ఎటువంటి అపోహలు లేకుండా ఉండేందుకు అనేక ప్రశ్నలు అడిగి స్పష్టత పొందారు. డాక్టర్ లక్ష్మయ్య ప్రతీ ప్రశ్నకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం యువతీ యువకులకు కలిపి మొత్తం 200 మందికి అందించబడుతుందన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలోని పిపిఆర్ ఎడ్యుకేషన్ సిటీలో బాలురకు పరీక్ష కేంద్రంగా, బాలికలకు సిబిఆర్ ఎడ్యుకేషన్ సిటీ, కేతన కొండ విజయవాడలో పరీక్షాకేంద్రం ఉంటుందాన్నరు. బాలురు దరఖాస్తులకు మార్చి 31 తుది గడువుగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 5న జరుగుతుంది. బాలికలకు దరఖాస్తుల చివరి తేదీ మార్చి 10, ప్రవేశ పరీక్ష మార్చి 15న ఉంటుందన్నారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో చేరలేని పేద సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. నమోదుకోసం 78420 54669కు మెసేజ్ చేయాలన్నారు.

## జెఇఇ మెయిన్ బిలో ఎపి టాపర్‌గా తిరుమల విద్యార్థి హార్షాదిత్య

### తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి ఆర్క్, బి ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరులోని తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ టాపర్‌గా నిలిచారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. బి ప్లానింగ్ విభాగంలో పైలా హార్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఆంధ్రప్రదేశ్ టాపర్ గా నిలిచాడని, గొల్లా ప్రభవ్ తేజ 99.92 పర్సంటైల్, గన్నమనీడి వాత్సల్య 99.57 పర్సంటైల్, గెడ్డం రాజ నవీన్ తేజ 99.42 పర్సంటైల్, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ సాధించారని ఆయన తెలిపారు. 95 పర్సంటైల్ పైన 51 మంది, 90 పర్సంటైల్ పైన 123 మంది విద్యార్థులు సాధించారని ఆయన అన్నారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వీ.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.



అభిషేక్

## లండన్‌లో పెద్దాపురం విద్యార్థి మృతి

### బిల్డింగ్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకున్న యువకుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఎంబీఏ విద్యాభ్యాసం చేసేందుకు లండన్‌కి వెళ్ళిన ఆంధ్ర విద్యార్థి మంటల్లో చిక్కుకొని మృతి చెందిన విషాద సంఘటన బుధవారం చోటుచేసుకుంది పెద్దాపురం కొండయ్య పేటకు చెందిన ఎంబిఎ చదువుతున్న అభిషేక్ (26) ఆకస్మిక మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మూడు సంవత్సరాల క్రితం ఉన్నత విద్య అభ్యసించేందుకు అభిషేక్ లండన్ వెళ్ళాడు. తాను నివాసం ఉంటున్న బిల్డింగ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకోవడంతో ఆ మంటల్లో చిక్కుకుని మృతి చెందాడు. అతనితోపాటు అది అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్న వేరొక యువకుడు మంటలనుంచి ప్రాణాలతో తప్పించుకుని బయటపడ్డాడు ప్రమాదం నుంచి తప్పించుకున్న యువకుడి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ విషాద ఘటనలో అభిషేక్‌కు ఊపిరాడక మృతి చెందాడని తెలియడంతో కొండయ్య పేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. అభిషేక్ తండ్రి భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఎంబీఏ పట్టా చేత పట్టుకుని తిరిగి స్వదేశానికి వస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులు మంటల్లో చిక్కుకుని అభిషేక్ మృతి చెందాడని తెలియడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# భూదాన్ కూల్చివేతలకు బాధ్యులెవరు?

### లక్షల్లో నష్టపోయిన నిరుపేదలు

### నేడు ఖమ్మానికి రానున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్ల రెవిన్యూలో గల సర్వే నెంబర్ 147,148,149 లలోని భూధాన్ (వినోబా నగర్)లో నిరుపేదల ఇండ్ల కూల్చివేత ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన అయిన విషయం విధితమే... అయితే ఈ పాపం వెనక బాధ్యులు ఎవరు? అనేది చర్చనీయాంశంగా మారింది.. భూదాన్ భూముల్లో నిరుపేదలు గుడిసెలు, రేకుల షెడ్లు వేసుకొని పక్కా భవనాలు నిర్మిస్తుంటే గత పది సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారులు ఏం చేశారనేది సర్వత్ర వినిపిస్తున్న ప్రశ్న... ప్రభుత్వ భూముల్లో గజం స్థలం ఆక్రమించుకుంటే ఆ విషయం తెలియగానే గద్దల్లా వాలే రెవెన్యూ అధికారులు సాక్షాత్తు 30 ఎకరాల భూదాన్ భూముల్లో వందలకొద్దీ ఇండ్ల నిర్మాణం జరుగుతుంటే కండ్లకు గంతలు కట్టుకున్నారా లేక కండ్లుండి కబోదిలా మారారా లేక మామూళ్ల మత్తులో ఊగుతున్నారా ఏమిటి అనేది ప్రతి ఒక్కరిని కదిలిస్తున్న ప్రశ్న... అందులోనూ కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో కోట్ల రూపాయల విలువ చేసే భూముల్లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. మరి ఆ ప్రాంతానికి విద్యుత్తు లైన్లు ఎలా వచ్చాయి ? విద్యుత్ స్తంభాలు ఎవరు పాతారు? మీటర్లు ఎవరు ఇచ్చారు ?రోడ్లు ఎవరు చేశారు..? రేషన్ కార్డులు ఇచ్చింది ఎవరు ? వారికి ఆధార్ కార్డుల్లో వినోబా నగర్ అని వచ్చేలా చేసింది ఎవరు? వీటన్నిటికీ కారకులు ఎవరు.. ఇప్పుడు దీనికి బలైంది ఎవరు అనేది చర్చించాల్సిన అంశం... రాజకీయ ప్రయోజనాల కోసం, నాయకుల ఆర్థిక ప్రయోజనాల కోసం నిరుపేదల కడుపు కొట్టిన రాజకీయ బ్రోకర్లు ఇప్పుడు ఏమయ్యారు ఎక్కడ ఉన్నారు ? 100 గజాల స్థలానికి లక్షల్లో దండుకున్న నేతలు ఇప్పుడు ఆ పేదలకు ఎందుకు భరోసా ఇవ్వకుండా ముఖం చాటేశారు అంటే ఈ భూములు ఏనాటికైనా ప్రభుత్వ వశం అవుతాయనే విషయం వారికి తెలుసు కనుక వారు అందినకాడికల్లా దండుకొని కోట్ల రూపాయలు వెనకేసుకున్నారు అనేది జగమెరిగిన సత్యం..

**లక్షల్లో నష్టపోయిన పేదలు...**

భూదాన్ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న వారిలో అత్యధిక మంది ప్రజలు నిరుపేదలే కావడం విశేషం.. ఎక్కడెక్కడ నుండో వచ్చి ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. రోజువారి కూలి పనులు చేసుకొని బ్రతుకు బ్రతుకుతున్న వారు కొందరైతే మరికొందరు అసంఘటిత రంగ కార్మికులు గా జీవనం కొనసాగిస్తున్నారు. వీరందరూ లక్షల రూపాయలు వెచ్చించి ఇంటి నిర్మాణాలు చేసుకున్నారు కొందరైతే పక్కాభవనాలను నిర్మించారు. దాదాపు రూ. 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఉంటుంది. ఇంత పకడ్బందీగా ఇంటి నిర్మాణాలు చేసుకుంటుంటే రెవెన్యూ అధికారులు చూస్తూ ఎందుకు ఊరుకున్నారనేది ఎవరికి అర్థం కాని విషయం. గుడిసెలు వేసుకున్న మొదట్లోనే వాటిని తొలగించినట్లయితే వారికి లక్షల రూపాయల నష్టం వాటిల్లేది కాదని ఆ దృశ్యాలను చూసిన బంధువులు. ఇతరులు పేర్కొంటున్నారు.. ఒకవేళ ఏ రాజకీయ పార్టీ అయితే వారికి పట్టాలు ఇచ్చిందని చెబుతున్నారో ఆ పట్టాలు ఎంతవరకు నిజం అనే విషయంమో రెవిన్యూ అధికారులు తెలియజేయక పోవడం కూడా ఒక కారణంగా పేర్కొంటున్నారు. ఏది ఏమైనా బ్రోకర్ల మాటలు నమ్మి అధికారుల నిర్లిప్తత కారణంగా నష్టపోయింది మాత్రం నిరుపేదలే...

భూదాన్ భూముల చుట్టూ బడా బాబుల భూములు.. భూదాన్ భూముల కు నలువైపులా ఖమ్మం నగరానికి చెందిన బడా బాబుల భూములు ఉన్నాయనేది ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం. వారి ప్రోత్బలంతోనే అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అందులో వాస్తవం ఎంత అవాస్తం ఎంత అనేది పరిశీలించాల్సిన అవసరం ఉన్నది. సదరు భూముల యజమానులు కొంతమంది రియల్ వ్యాపారులు జిల్లాకు చెందిన మంత్రుల అనుచరులని వారి కొరకే పోలీస్ రెవిన్యూ అధికారులు హుటాహుటిన నిరుపేదల ఇండ్లను కూల్చివేశారని ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అధికార పార్టీ నాయకులు కొట్టివేస్తున్నారు. వాస్తవంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోర్టు ఆదేశాల మేరకే తాము వ్యవహరించామని ఇందులో ఎలాంటి ఇతరత్రా కోణం లేదని ఆయన స్పష్టం చేశారు. 2014లో భూదాన్ బోర్డు తమకు పట్టాలు ఇచ్చిందని అందుకనే తాము ఇంటి నిర్మాణాలు చేస్తున్నామని నిరుపేదలు పేర్కొంటూ చెబుతూ వచ్చారు. కాగా భూదాన్ చట్టం ప్రకారం సదరు భూములను కొనుగోలు చేయడం కానీ విక్రయించడం కానీ చట్టరీత్యా నేరం అంటే దాదాపు నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఏ విధంగా ఇస్తారో అదే మాదిరి నిబంధనలు భూదాన భూములకు కూడా వ్యవహరిస్తాయి. ఇదే క్రమంలో భూదాన్ భూములకు సంబంధించి 32 ఎకరాల భూముల పక్కనే ఖమ్మం నగరానికి చెందిన కొంత మంది వ్యక్తులకు చెందిన భూములు కూడా ఉన్నాయి. అయితే నిరుపేదలు వారి భూముల్లో కూడా గుడిసెలు వేయడం వివాదంగా మారింది..2023 జులై 24న సదరు భూముల్లోని గుడిసెలను తొలగించడానికి రెవెన్యూ అధికారులు, పోలీసులు భారీగా తరలి రావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి..ఆ తర్వాత 2024 ఆగస్టు 27న కూడా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు పోలీసులతో కలిసి ఆ షెడ్లను తొలగించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఆ ప్రాంతాల నుండి పేదలను ఖాళీ చేయించలేక పోయారు. ఇదే క్రమంలో అంతకుముందు 2019లోనే సంబంధిత భూముల్లోని ఆక్రమణలను ఖాళీ చేయాలని ఖమ్మం అర్బన్ తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసులను ఆధారంగా నిరుపేదలు హైకోర్టును ఆశ్రయించారు కాగా గ గత నెల 17వ తేదీన తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు తాము వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 147 148 149లలో పట్టాలు ఎవరికి ఇవ్వలేదని 10 ఎకరాల భూమిని మాత్రం ఇతర వ్యక్తులకు కేటాయించామని ఆ భూములు మినహా మిగతా భూముల్లో ని అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది. అయితే 2023లో రిట్పిటిషన్ దాఖలు చేసిన తొమ్మిది మంది వ్యక్తులకు సంబంధించిన గృహాలను మాత్రం తొలగించవద్దని భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశించిన నేపథ్యంలో మంగళవారం రెవెన్యూ పోలీస్ అధికారులు సంబంధిత కట్టడాలను కూల్చివేశారు. అయితే ప్రభుత్వం కూల్చివేసిన నిరుపేదలకు మరొక చోట ఇళ్ల స్థలాలు ఇస్తారనేది రెవిన్యూ అధికారులు చెబుతున్న విషయం. ఈ మేరకు సంబంధిత అధికారులు జాబితాను సిద్ధం చేస్తున్నారు.....

**నేడు కేటీఆర్ రాక..**


భూదాన్ భూముల బాధితులను పరామర్శించేందుకు బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ గురువారం ఖమ్మం వస్తున్నారు. దీంతో ఖమ్మం జిల్లా రాజకీయం వేడెక్కింది.

**వెలుగుమట్ల భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షవెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైనవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హైకోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 24 నాడు నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## ఎసిబి వలలో చిక్కిన రూరల్ సిఐపై మరో కేసు

పులివెందుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రెండు లక్షలు డిమాండ్ చేసి ఎసిబి వలలో చిక్కిన పులివెందుల రూరల్ సిఐ ఎస్వీ రమణపై ఎక్సైజ్ శాఖ పోలీసు అధికారులు మరో కేసు నమోదు చేశారు. సింహాద్రిపురంలో మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ కేసుకు సంబంధించి మోటార్ బైక్ విక్రయదారుడైన అనంతపురం జిల్లా కదిరికి చెందిన వెంకట బాలాజీ కన్సల్టెన్సీ నిర్వాహకుడు బ్రహ్మం వద్ద నుండి ఈనెల 23న సింహాద్రిపురం ఎస్.ఐ అనిల్ కుమార్ రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డి.ఎస్పీ సీతారామారావు ఆధ్వర్యంలో రెడ్ హ్యాండ్‌గా పట్టుకొని అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ కేసులో సి.ఐ ఎస్వీరమణ ఇంట్లో నిర్వహించిన సోదాల్లో 20 తులాల బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలు, విలువైన ఆస్తి పత్రాలు, 59 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నంద్యాలలో డూప్లెక్స్ ఇళ్లు వున్నట్లు గుర్తించారు. కీలక ఆధారాలను ఏ.సి.బి అధికారులు సేకరించారు. సిఐ ఇంట్లో నుంచి పత్రాలు తీసుకెళ్తున్న హోంగార్డును అదుపులో తీసుకున్నారు. అతని వద్ద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సి.ఐ ఎస్వీ రమణ ఇంట్లో 59 మద్యం బాటిళ్లు లభించడంతో ఎక్సైజ్ శాఖ తరఫున కేసు నమోదు చేసినట్లు పులివెందుల ఎక్సైజ్ సి.ఐ చెన్నారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని సి.ఐ చెన్నారెడ్డి తెలిపారు.



# 'సేవ్ పునర్వికా' సక్సెస్

- చికిత్సకు అవసరమైన డబ్బు వచ్చినట్లే... ఇక ఎవరూ విరాళాలు ఇవ్వొద్దు
- తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరించే చాన్స్
- కర్నూలులో పోలీసులను కలిసిన పాప తండ్రి సురేష్

కర్నూలు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: పసిపాప ప్రాణం కాపాడే ఆపరేషన్ 'సేవ్ పునర్వికా' కార్యక్రమం సక్సెస్ అయ్యింది. తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల వరకు దాతలు స్పందించారు. ఎందరో దాతలు వారికి తోచిన సహాయం అందించారు. పాప చికిత్సకు అవసరమైన డబ్బు సమకూరింది. ఆసుపత్రిలో ఉన్న చిన్నారి పునర్వికకు అవసరమైన రూ.16 కోట్ల విలువచేసే జోల్ జెన్ స్మా ఇంజక్షన్ అందించనున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి సురేష్ కర్నూల్‌కి వచ్చారు. చికిత్సకు, విదేశాల నుంచి మందుల కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పనుల్లో అధికారులను కలిశారు. అదే క్రమంలో పోలీస్ అధికారులను కలిసి పాప చికిత్సకు సేకరించిన విరాళాలపై వివరణ ఇచ్చారు. అంతేగాక తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరిస్తుండడంతో విరాళాలు ఇవ్వడం ఆపేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రకటించినట్లు పోలీసులకు చెప్పారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్తె పేరు పునర్వికశ్రీ. 2025 మే 12న జన్మించింది. ఆ చిన్నారి ఆరు నెలలైనా తన శరీరాన్ని కదిలించలేకపోయేది. తల్లిదండ్రులు వెంటనే కర్నూలులోని ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చిన్నారిని పరీక్షించిన డాక్టర్లు.. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని చెప్పారు. ఈ సమస్య ఉన్నవారి వెన్నెముకలోని కణాలు దెబ్బతిని కండరాల బలహీనత, క్షీణత ఉంటుంది. అందుకే ఆ పాప తన శరీరాన్ని కదిలించలేకపోయింది. ఈ వ్యాధికి సంబంధించి ఒకే ఒక్కసారి జోల్‌జెన్‌స్మా ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని విలువ అక్షరాలా రూ.16 కోట్లు. చిన్నారి పునర్వికశ్రీ తండ్రి సురేశ్ వెల్దుర్తి కొత్తబస్టాండ్ సమీపంలో చిన్న షాపులో సెలూన్ నిర్వహించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి కనీసం వైద్య ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితి. ఏకంగా రూ.16 కోట్ల ఇంజక్షన్‌ను కొనుగోలు చేయడం కష్టమైన పని. పాపం ఆ చిన్నారిని ఎలా బతికించుకోవాలో తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు. సురేష్ దంపతులు పాపను బతికించుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరిని కలిసి సహాయం కోరారు. ఆమె పిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.50 లక్షలు సహాయం తెప్పించింది. మంత్రి టిజి భరత్‌ను కలిసి సాయం చేయమని కోరగా ఆయన సాయం కోసం ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అమరావతికి వెళ్లి అధికారుల్ని కూడా కలిసి తమ బిడ్డను బతికించేందుకు సాయం చేయమని అడిగారు. అలాగే ఫండ్ రైజింగ్ కూడా చేశారు. అలా కొంత డబ్బు వచ్చింది. పునర్వికకు వచ్చిన కష్టం గురించి తెలిసి తెలుగు రాష్ట్రాలకు చెందిన సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్లు చలించిపోయారు. అందరూ కలిసి సేవ్ పునర్విక పేరుతో ఫండ్ కలెక్ట్ చేసేందుకు క్యాంపెయిన్ ప్రారంభించారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం సేవ్ పునర్విక పేరుతో హ్యాష్‌ట్యాగ్ వైరల్ అయ్యింది. పెద్ద వాళ్ల నుంచి స్కూల్ పిల్లల వరకు అందరూ తమకు తోచిన సాయం చేశారు. తన కూతురి ప్రాణాలు కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది చేస్తున్న ప్రయత్నాన్ని చూసి పునర్విక తండ్రి సురేష్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం పాప వైద్యానికి అవసరమైన డబ్బు దాతల నుంచి వచ్చిందని సురేష్ ప్రకటించారు. కాగా సేవ్ పునర్విక పేరుతో తప్పుడు వ్యక్తులు ఫండ్ రైజింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కావున సేవ్ పునర్విక ఫండ్ రైజింగ్‌ను ఆపేయాలని తాను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశానని వివరించారు. ఏది ఏమైనా తన పాప చికిత్స కోసం సహకరించిన అందరికీ ఆయన పాదాభివందనాలు తెలియజేశారు.

# ప్రతిష్టాత్మక అవార్డును సొంతం



సాధారణంగా అంతరిక్ష పరిశోధనలకు పంపిన రోవర్లను శాస్త్రవేత్తలు భూమి నుంచే నియంత్రిస్తుంటారు. కానీ ఐదేళ్ల క్రితం నాసా మార్స్ పైకి పంపిన 'పర్సెవరెన్స్' రోవర్ అంతరిక్ష చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం లిఖించింది. కృత్రిమ మేధను ఉపయోగించి తయారుచేసిన ఈ రోవర్.. ఈ సాంకేతికతను ఉపయోగించుకొని స్వతంత్రంగా వినియోగించినట్లు ఇటీవలే నాసా అధికారిక ప్రకటన చేసింది. భారత సంతతికి చెందిన అంతరిక్ష రోబోటిక్స్ నిపుణురాలు వందనా వర్మ ఇందులో కీలక పాత్ర పోషించారు. ఈ మార్స్ మిషన్ రోబోటిక్ ఆపరేషన్స్ చీఫ్ ఇంజనీర్ గా ఆమె వ్యవహరించారు. ఈ ముందడుగు భవిష్యత్తులో మరిన్ని అంతరిక్ష యాత్రలను అధునాతనంగా తీర్చిదిద్దడంలో సమర్థంగా ఉపయోగపడుతుందంటూ నాసా ఇటీవలే వందనాన్ని పరోక్షంగా ప్రశంసించింది.

ఆ రోవర్లకు... లేడీ బాస్! 2021లో నాసా అంగారక గ్రహం పైకి పర్సవరెన్స్ రోవర్న ప్రయోగించిన సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ ప్రయోగంలో కృత్రిమ మేధ సాంకేతికతను వాడారు. అయితే ఈ రోవర్ దీన్ని అంతరిక్ష చరిత్రలోనే ఓ మైలురాయిగా అభివర్ణించింది. ఇందులో కీలక పాత్ర పోషించిన అంతరిక్ష శాస్త్రవేత్త వందన కృషిని కొనియాడింది. మార్స్ మిషన్ రోబోటిక్ ఆపరేషన్స్కు ఆమె చీఫ్ ఇంజినీర్గా వ్యవహరించారు. వివిధ రోవర్ మిషన్ల రోబోటిక్ కార్యకలాపాల్లో పాత్ర పోషించిన వందన.. రోవర్లను మరింత తెలివైన, స్వతంత్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమంటున్నారు. ఏఐ సాంకేతికత రోవర్ ఆపరేటర్లకు పనిభారాన్ని తగ్గిస్తుంది. అలాగే ఎక్కువ దూరం ప్రయాణించే రోవర్ డ్రైవ్‌లకు ఈ టెక్నాలజీ మరింత ఉపయుక్తం. ఇక వేగవంతమైన అన్వేషణ, విలువైన శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది. అందుకే దీన్ని ఉపయోగించి రోవర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా..అంటున్నారు. వందన.

**తండ్రి స్ఫూర్తితో..!** వందన తండ్రి భారత వాయు సేనలో పనిచేశారు. ఆయన స్ఫూర్తితోనే అంతరిక్షంపై మక్కువ పెంచుకున్నారామె. ఈ లక్ష్యంతోనే తన చదువు కొనసాగుతుంది. చండీగఢ్ని పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన వందన.. పైచదువుల కోసం యూఎస్ వెళ్లారు. కార్నగీ మెలన్ యూనివర్సిటీలో రోబోటిక్స్ రీసెర్చ్ చేశారు. ఆపై అక్కడే ఇదే డిగ్రీ మాస్టర్స్ డిగ్రీ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 2007లో నాసా జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలో చేరారు. ముందుగా మార్స్ రోవర్ ఆపరేషన్స్ బృందంలో భాగమైన వందన వివిధ రోవర్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం మార్స్ మిషన్ రోబోటిక్స్ ఆపరేషన్స్ చీఫ్ ఇంజనీర్ గా ఉన్నారు. నేను చేసే ఈ ఉద్యోగం ప్రపంచంలోనే అత్యంత గొప్పది.. ప్రశాంతమైనది అని నేను ఎప్పుడూ అనుకుంటా.. అంటూ తన కెరీర్ నిబద్ధతను, అంకితభావాన్ని ప్రదర్శించే వందన.. తన సేవకు గుర్తింపుగా నాసా నుంచి పలు ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకుంది. పలు స్పేస్ డాక్యుమెంటరీలోనూ మెరిశారు. □

# శాపాలు కావు, ఒత్తిడి లక్షణాలు

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న** : మా కుటుంబాన్ని ఏవో శాపాలు వెంటాడుతున్నాయి. లేదా ఎవరైనా గిట్టని వారు చెరుపు చేసి ఉంటారు అనిపిస్తోంది. మంచి భర్త, ఇద్దరు పిల్లలు, జీతం ఉన్నా గత కొన్ని నెలలుగా మనశ్శాంతి కరువయ్యింది. బాధ, భయం, దుఃఖం వెంటాడుతోంది. ఏడాది క్రితం మా అత్త చనిపోయారు. ఆదితట్టుకోలేక మా మామ స్ట్రోక్‌కు గురయ్యారు. ఆయన వైద్యానికి చాలా ఖర్చు అయ్యింది. దీనితో పాటు గుడులు గోపురాలు తిరగడానికి, మొక్కులు చెల్లించడానికి లక్షలు ఖర్చు చేసాము. దీనితో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీని వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందన్న ఆందోళన ప్రారంభం అయ్యింది. మానసిక ఒత్తిడి పెరిగింది.మాకే ఎందుకు ఇలా జరుగుతున్నదో అర్థం కాలేదు. పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తున్నాయి. ఈ ఆలోచనల నుంచి బయట పడటానికి రోజుకు 15 గంటలు పని చేస్తున్నాను. నా వయస్సు 45 ఏళ్ళు. నేను నా భర్త ఇద్దరం పెద్ద సంస్థలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాము. నా సమస్యలు తీరడానికి సరైన మార్గం చెప్పండి.

- ఒక సోదరి హైదరాబాద్



**జవాబు :** మీరు తెలిపిన విషయాలను జాగ్రత్తగా చదివిన తర్వాత ఒక విషయం ముందుగా చెప్పాలి అనిపిస్తోంది మీరు బలహీనులు కాదు. మీరు చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ధైర్యంగా ఉన్నారు. నిపుణుల సహాయం తీసుకుంటే మీ సమస్య త్వరలో తగ్గిపోతుంది. మీరు బాధ, భయం, ఆందోళన, బాధ్యతల ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. మీ భావోద్వేగ స్థితిని గమనిస్తే, మీరు అనుభవిస్తున్నది సాధారణమైన ప్రతిస్పందన మాత్రమే. అత్త మరణం, వెంటనే మామగారికి స్ట్రోక్ రావడం, ఆర్థిక భయం, బాధ్యతలు వల్ల మనసుపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో 'ఏదో చెడు జరుగుతుందేమో' అనే భావన రావడం కూడా ఆందోళనలో సాధారణ లక్షణం. ఇది నిజం కాదని తెలుసుకున్నా, మెదడు ప్రతికూల పరిస్థితులను గురించి ఊహించడం మొదలుపెడుతుంది.రోజుకు చాలా గంటలు పని చేయడం మీ ఆలోచనల నుంచి తప్పించుకోవడానికి మెదడు తీసుకునే ఒక తాత్కాలిక మార్గం. ఇది కొంతసేపు ఉపశమనం ఇస్తుంది కానీ దీర్ఘకాలంలో ఆందోళనను పెంచుతుంది. అలాగే అనారోగ్యంతో ఉన్నవారిని చూసుకోవడం వల్ల వచ్చే భావోద్వేగ అలసట, అపరాధ భావం మీ మాటల్లో కనిపిస్తున్నాయి. ఎక్కువగా ఏడవడం, ప్రతికూల ఆలోచనలు భవిష్యత్తుపై భయం ఆందోళన లేదా డిప్రెషన్ ప్రారంభ సంకేతాలు కావచ్చు.ఇది చికిత్స చేయగలిగే పరిస్థితి.కొన్ని చిన్న చర్యలు ఉపశమనం ఇస్తాయి. భయ పెట్టే ఆలోచన వచ్చినప్పుడు"ఇది నిజమేనా? దానికి ఆధారం ఏమిటి?" అని మీరే మీను ప్రశ్నించుకోండి.సానుకూలంగా ఆలోచించడం ప్రారంభించండి. పని గంటలను తగ్గించి విశ్రాంతి, నడక, వ్యాయామం, ధ్యానం, నలుగురితో మాట్లాడటం వంటి వాటికి సమయాన్ని కేటాయించండి. అవసరం అయితే మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం మంచిది. □

# గృహమే సాయి మందిరం !



శ్రీ ప్రహ్లద్ హుల్యాల్‌కర్ గా3రి తాత గారు, తండ్రి గారు కూడా సాయి భక్తులే. ఒకనాడు వారింటికి షిరిడీ యాత్రచేసి ప్రసాదమును ఇచ్చుటకు ఒక స్నేహితుడు వచ్చినాడు. ప్రహ్లద్ గారి భార్య అతనితో 'షిరిడీ నుండి సాయిబాబాను మా ఇంటికి ఎందుకు తీసుకురాలేదు? అని నవ్వుతూ అడిగింది. ఆ స్నేహితుడు కూడా నవ్వుతూ 'మార్గ మధ్యములో ఉన్నారు' అని చెప్పాడు. ఇది జరిగిన ఒకటి రెండు రోజులయినది. ఒకనాటి రాత్రి ప్రహ్లద్ గారి భార్యకు స్వప్నంలో 'నీ భర్త సోదరుడు వచ్చుచున్నాడు, నీవు వెంటనే ఒక రొట్టె పెట్టి దృష్టి దోషము తొలగించు అను స్వరము వినబడినది. ఆమె అట్టే చేసినది. ఇంకా కాషాయ వస్త్రములు ధరించిన సాయిబాబా వారి గృహములో ప్రవేశించాడు. స్వప్నము ముగిసినది. అది జూన్ 22వ తారీకు (1977). మధ్యాహ్నం అందరూ నిద్రిస్తున్నారు. ఇంతలో ఎవరో తలుపు తట్టినట్టయినది. అందరూ నిద్ర లేలచినారు. తలుపు తెరవగా ఇంటి ముదు రెండు కార్లు ఆగి ఉన్నాయి. సుమారు 25 మంది వచ్చారు. వారిలో ఒకరు మిమ్మలను చూచుటకు వచ్చా ము. అన్నాడు. వారినందరిని గృహము లోపలకు ఆహ్వానించి కూరునచండబెట్టారు. ఆబాజీ పన్సీకర్ అనే వ్యక్తి ప్రహ్లద్‌తో 'మాస్టరనఈట! ఈ సాయిబాబా విగ్రహమును మందిరములో ప్రతిష్టించవలెనని తెచ్చితిమి. ఇంకను మందిరములో ఏర్పాట్లు పూర్తి కాలేదు. నేటి నుండి రెండవ రోజున మంచి మూహూర్తమున్నది. కనుక ఈ ఒక్క రాత్రికి ఈ విగ్రహమును మీ ఇంట్లో ఉంచాలనే తలంపుతో తెచ్చినాము అన్నాడు. అందుకు ప్రహ్లద్ సంతోషముతో అంగీకరించాడు. సాయినాథుని విగ్రహాన్ని అక్కడ ఉంచి వెళ్లిపోయారు వచ్చినవారు. ఆ కుటుంబంలోని పిల్లలు ఆ విగ్రహాన్ని అక్కడ ఉంచి వెళ్లి పోయారు వచ్చినవారు. ఆ కుటుం బంలోని పిల్లలు ఆ విగ్రహాన్ని చూస్తూ 'బాబా నీవు మావాడివైతే మా ఇల్లు విడిచిపెట్టి వెళ్ళవు అన్నారు. మందిరములో అనేక అడ్డంకులు కలుగుతున్నాయి. ఈలోగా ఎందరో ప్రహ్లద్ గారి ఇంటికి వచ్చి సాయిని దర్శించసాగారు. అందరూ కలిసి అబాపాన్సీకర్‌ను కోరగా సాయి విగ్రమను ప్రహ్లద గారి ఇంట్లోనే ఉంచుటకు అంగీకరించెను. ప్రహ్లద్‌గారి భార్య, పిల్లలు కోరినట్టు సాయి బాబా, ప్రహ్లద్ గారింటికి వచ్చాడు.

**- యం.పి.సాయినాథ్**

# చింతచిగురు తియ్యపచ్చడి

**కావలసిన పదార్థాలు:** చిలగడ దుంపలు: పావుకిలో
చింతచిగురు: అరకప్పు పచ్చిమిరపకాయలు: నాలుగు
ఆవాలు: అరటీస్పూను మెంతులు: పావుస్పూను పచ్చిశనగపప్పు,
మినప్పప్పు: స్పూను చొప్పున ఎండుమిరప
కాయలు: నాలుగైదు
నూనె: రెండు టేబుల్ స్పూన్లు
ఇంగువ: కొద్దిగా
కొత్తిమీర: నాలుగు రెబ్బలుపసుపు: చిటికెడు
ఉప్పు: తగినంత



చింత చిగురు తియ్యపచ్చడి **తయారీ విధానం :** ముందుగా బాణల్లో కొద్దిగా నూనె వేసి కాగాక పచ్చి శనగపప్పు, మినప్పప్పు వేయాలి. బంగారు రంగులోకి మళ్లుతుండగా...ఆవాలు, మెంతులు కూడా జోడించి చిటపటలాడనివ్వాలి. ఇంతలో ఎండుమిరపకాయల్ని మధ్యకు విరిచి పోపులో వేయాలి. అవి కూడా ఎర్రబడి తేలుతుంటే చిటికెడు ఇంగువను చటుక్కున వేశామంటే ఘుమఘుమలాడే సువాసన వస్తుంది. అప్పుడు పొయ్యి ఆపేసి ఆ మిశ్రమాన్ని ప్లేట్లోకి తీసుకొని ఆరబెట్టుకోవాలి.ఇంతలో చిలగడ దుంపల్ని శుభ్రంగా చెక్కుదీసి తురుముకోవాలి. చింతచిగురుని కూడా కడిగి ఆరబెట్టుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్‌లోకి ఇందాక వేయించి పెట్టుకున్న పోపు మిశ్రమాన్ని తీసుకొని కచ్చాపచ్చాగా పొడి పట్టాలి. ఇప్పుడే పసుపుతో పాటు, పచ్చడికి సరిపడా ఉప్పు వేయడం మర్చిపోకూడదు. ఇప్పుడు బాణల్లో నూనెవేసి చిలగడ దుంపల తురుము, చింతచిగురు వేయించుకోవాలి. వాటిని కూడా మిక్సీలో ఉన్న మిశ్రమానికి జోడించి వేసి మరీ మెత్తగా కాకుండా ఓ పట్టు పట్టి ఆపేసి చివర్లో పచ్చిమిరప కాయల పోపు పెట్టి, కొత్తి మీర చల్లు కుంటే.. ఇక మనం పట్టు పట్టడమే తరువాయి! □

# ఇంట్లోనే హెర్బల్ బ్లీచ్.. ఇలా !



**ఫేషియల్ బ్లీచ్ అనగానే అందరి చూపూ బ్యూటీ పార్లర్ల వైపే ఉంటుంది. కానీ, కాస్త ఓపిక చేసుకుంటే ఇంట్లోనే సులభంగా బ్లీచ్ తయారు చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..**

చర్మం బాగు కావాల్సినవి ..
పుల్లటి పెరుగు పావుకప్పు ఆరోగ్యమస్తు ..
పసుపు పావు టీస్పూన్ కూర్చొని నిలో చందనం
పౌడర్ పావు టీస్పూన్ అదే మూలం..
నిమ్మరసం ఒక టీస్పూన్, తేనె 2 టీస్పూన్లు,
నిమ్మ తొక్కల పొడి పావు టీస్పూన్ పాపం...
నారింజ తొక్కల పొడి పావు టీస్పూన్ బ్లీచ్ వేసుకునే విధానం.. పైన చెప్పినవన్నీ ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. ముఖాన్ని చేసుకొని, పొడిగా తుడుచుకొని.. ఆపై ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల పాటు నెమ్మదిగా, మృదువుగా మర్దన చేయాలి. ఇలా వారానికి ఒకసారి వేసుకోవచ్చు. అయితే సున్నిత చర్మతత్వం ఉన్న వారు ఈ బ్లీచ్ వాడే విషయంలో సొంత నిర్ణయం తీసుకోవడం కాకుండా.. ముందుగా ఓసారి సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. □


# 'ఆయా షేర్' సాంగ్ రిలీజ్



కల్ట్ హిట్ దసరా తర్వాత నేచురల్ స్టార్ నాని, విజనరీ మేకర్ శ్రీకాంత్ ఓదెల బిగ్ కాన్వాస్‌పై బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ కోసం రెండవసారి కలిశారు. SLV సినిమాస్ ఆధ్వర్యంలో సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని ప్రపంచ స్థాయి స్థాయిలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ ప్రోమో వైరల్ అయ్యింది, అంచనాలను భారీగా పెంచింది. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం "షేర్" రాకను సూచిస్తూ ఆకలి, ఆధిపత్యం, టెర్రిటోరియల్ పవర్‌తో నిండిన అంథమ్‌లా వినిపిస్తుంది. నాని ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ పాటలో హైలెట్ గా నిలిచింది. జడలతో కూడిన హెయిర్ స్టైల్, గడ్డం, రెడ్ బ్లేజర్‌తో రగ్గడ్ లుక్‌లో ఆయన వారియర్, ఐకాన్‌లా కనిపిస్తున్నారు. నాయకుడిగా ఆయన స్వాగ్ అదిరిపోయింది. సుధన్ మాస్టర్ కొరియోగ్రఫీ ఈ పాటకు మరింత మ్యాడ్ ఎనర్జీని జోడించింది. నాని డాన్స్ అదిరిపోయింది. హుక్ స్టెప్ నుంచి ఫ్లోర్ మూవ్స్ వరకు అన్నీ వైరల్ అవుతున్నాయి. బిర్యానీ హాండీలతో వచ్చే ఎంట్రీ నుంచి చివర్లో సింహాసనంపై కూర్చునే ఎగ్జిట్ వరకు ప్రతి ఫ్రేమ్ లో ఆయన ప్రెజెన్స్ నెక్స్ట్ లెవల్‌లో వుంది.శ్రీకాంత్ ఓదెల ఇక్కడ సృష్టించిన విజువల్ యూనివర్స్ అద్భుతంగా, రఫ్‌గా కనిపిస్తున్నాయి. భారీ స్థాయి, ఇంటిమేట్ ఎమోషన్స్ రెండింటినీ కలిపిన ఈ వరల్డ్, ఈ జానర్‌లో ఇప్పటివరకుఎన్నడూ చూడదని అద్భుతంగా కనిపిస్తోంది. అనిరుధ్ రవిచందర్ ఆల్బమ్‌ను వైరల్ బ్యాంగర్‌తో ప్రారంభించగా, మిగతా పాటలపై అంచనాలు ఇప్పుడు నెక్స్ట్ లెవల్ కి చేరాయి.ఈ చిత్రంలో మోహన్‌బాబు, బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయాల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు

తెర

# 'భోగి' షాకింగ్ మాస్సీ రగ్డ్ ఫస్ట్ లుక్



'భోగి' షాకింగ్ మాస్సీ రగ్డ్ ఫస్ట్ లుక్ రిలీజ్, 2026 ఆగస్టు 28న థియేట్రికల్ రిలీజ్ చార్మింగ్ స్టార్ శర్వా తొలిసారిగా యాక్షన్ మావెరిక్ సంపత్ నందితో కలిసి భారీ పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా భోగి సినిమా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ ్మ రాధామోహన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం శర్వా కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక మైన వెంచర్‌లలో ఒకటిగా రూపొందుతోంది. ఈరోజు మేకర్స్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫస్ట్ లుక్‌లో శర్వా ఇప్పటివరకు కనిపించని రగ్గడ్, ఫెరోషస్ మాస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. రగ్గడ్ గడ్డం, మీసం, కర్లింగ్ జుట్టుతో రా రఫ్ లుక్‌లో కనిపించడం అదిరిపోయింది. భారీ మాచెట్‌లాంటి ఆయుధం వెనుక కూర్చుని ఉన్న శర్వా లుక్, సినిమాలోని హింసాత్మక ప్రపంచాన్ని సూచిస్తుంది. ఎంబర్స్, స్పార్క్స్‌తో నిండిన డార్క్ బ్యాక్‌డ్రాప్ సినిమాకి A Blood Fest ట్యాగ్‌లైన్ పర్ఫెక్ట్ యాప్ట్.ఈ సినిమాకోసం శర్వా పూర్తిగా ట్రాన్స్‌ఫార్మేషన్ అయ్యారు. ఇది ఆయనలోని కొత్త కోణాన్ని చూపించే కంప్లీట్ రీ ఇన్వెన్షన్. ప్రతి ఫ్రేమ్‌లోనూ శర్వా"బీస్ట్ మోడ్‌లోకి అడుగుపెడుతున్నారని స్పష్టమవుతోంది.డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రాన్ని 1960ల కాలంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ సెట్‌పై ముఖ్యమైన యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ స్టంట్ మాస్టర్ దిలీప్ సుబ్బరాయన్ ఈ భారీ యాక్షన్ ఎపిసోడ్‌లను డిజైన్ చేశారు.ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' మార్చి 6న విడుదల



ప్రముఖ నటుడు శివాజీ నిర్మాతగా, హీరోగా శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న క్రైమ్ కామెడీ ఫ్యామిలీ థ్రిల్లర్ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. ఇంతకు ముందు శివాజీ గారితో పలు హిట్ చిత్రాల్లో నటించి హిట్ జోడిగా ఖ్యాతి పొం దిన శివాజీ, లయలు ఈ సినిమాలో మరోసారి జోడిగా కనిపిస్తున్నారు. శివాజీ, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్‌లు కలిసి నిర్మించిన ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటిలు తమ సంస్థల ద్వారా మార్చి 6న థియేటర్స్‌లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాహీరో, నిర్మాత శివాజీ మాట్లాడుతూ 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.మార్చి 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్‌లో రిలీజ్ కానుంది. లక్కీ కాంబినేషన్ ఈటీవీ విన్, బన్నీవాస్, వంశీ నందిపాటి ఆధ్వర్యంలో ఈ సినిమా విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాను మొదటగా థియేటర్ కోసమే ప్రారంభించాం. .ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ ఖిఖి ఈ సినిమాలో శివాజీ, లయ గారు చాలా గ్యాప్ తరువాత కలిసి నటించడం హ్యాపీగా ఉంది. కథానాయిక లయ మాట్లాడుతూ ఓటీటీలో వస్తుంది ఈ సినిమా అనగానే ఒక హ్యాపీనెస్‌తో పాటు ఎక్కడో ఒక అసంతృప్తి ఉండేది. చిన్నప్పటి నుంచి సినిమాలు అంటే థియేటర్ అనే అలవాటు.. బన్నీవాస్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదల చేయడానికి కారణం దర్శకుడు అనిల్ రావిపూడి గారు. ఈ సినిమాను చూసిన ఆయన ఇది పక్కా థియేట్రికల్ సినిమా, థియేటర్‌లో రిలీజ్ చేయమని చెప్పారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ శివాజీ, లయది హిట్ కాంబినేషన్ మరోసారి ఈ జంట ఈసినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ జంట అప్పుడు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఇలాగే ఉన్నారు. లయ నా అభిమాన నటి. నా అభిమాన నటి సినిమాతో అసోసియేట్ అవ్వడం ఆనందంగా ఉంది.

# ప్రపంచ శాంతి కోసం 'కింగ్ బుద్ధ'



ప్రపంచ శాంతి కోసం థాయ్‌లాండ్ కి చెందిన 60 మంది బౌద్ధ బిక్షువులు(మాంక్స్) 22 నుంచి కర్ణాటక రాష్ట్రం స్వర్ణభూమి నుండి తెలంగాణ రాష్ట్రం నాగార్జున సాగర్ బుద్ధభూమి వరకు 400 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ నుంచి తుర్కయాంజిల్ వరకు 17 కిలోమీటర్ల పాదయాత్రలో కింగ్ బుద్ధ హాలీవుడ్ డైరెక్టర్ సత్యారెడ్డి మరియు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం కింగ్ బుద్ధ చిత్రాన్ని హాలీవుడ్ లో నిర్మిస్తున్న డైరెక్టర్ సత్యారెడ్డి మెడలో గౌతమ బుద్ధుడి లాకెట్‌ను ధరింప"జేసిన సీనియర్ మాంక్స్ కింగ్ బుద్ధ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఘనవిజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సత్యారెడ్డి మాట్లాడుతూ... "అమెరికాలో ప్రారంభించిన కింగ్ బుద్ధ (We Want World Peace)" హాలీవుడ్ చిత్రాన్ని శరవేగంగా పూర్తి చేస్తున్నాము. ఇప్పటివరకు 10 దేశాల్లో షూటింగ్ పూర్తయ్యిందని, ఇంకా 15 బౌద్ధ దేశాల్లో చిత్రీకరణ జరపాల్సి ఉంది. ఈ చిత్రంలో హాలీవుడ్, బాలీవుడ్, సౌత్ ఇండియా ప్రముఖ నటులు నటిస్తున్నారు. ప్రపంచంలోని 100కి పైగా భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయాలనే లక్ష్యం" అన్నారు. సత్యారెడ్డి మాట్లాడుతూ గత తన 'ఉక్కు సత్యాగ్రహం" శతదినోత్సవ చిత్రంలో విప్లవకవి గద్దర్ గారు తనకి బౌద్ధిజం నేర్పించారని,అందుకే ఆ సినిమాలో బుద్ధుని సీన్లు పెట్టమని చెప్పారు.

# 'హైకూ' ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్

విజన్ సినిమా హౌస్ బ్యానర్ మీద డాక్టర్ డి. అరుళ నందు, మాథ్యూ అరుళనందు నిర్మిస్తున్న చిత్రం"హైక్యూ. ఈ సినిమాలో ఏగన్, శ్రీదేవి, అడ్రిచి అరుణ్, కలైవాణి బాస్కర్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ మూవీకి యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్నారు. జో ఫేమ్ హరిహరణ్ రామ్ అడిషనల్ స్క్రీన్ ప్లేని అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన మొదటి షెడ్యూల్ సక్సెస్ ఫుల్‌గా పూర్తయింది. ఈ మేరకు చిత్రయూనిట్ ఆనందంతో ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.ఈ ఫస్ట్ షెడ్యూల్‌లో ఏగన్, శ్రీదేవి, అడ్రిచి అరుణ్, కలైవాణి బాస్కర్ మీద కీలక సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ సజావుగా, సమయానికి ముగిసిందని టీం చెబుతోంది. ఈ కమిట్మెంట్‌ను చూస్తుంటే.. ఈ మూవీ జర్నీపై మరింత నమ్మకం ఏర్పడిందని, ఎంతో ఆశాజనంగా అనిపిస్తోందని మేకర్స్ తెలిపారు.మొదటి షెడ్యూల్‌లోని ఫుటేజ్‌తో సంతృప్తికరంగా ఉన్నామని టీం చెబుతోంది. ముఖ్యంగా సినిమాటోగ్రాఫర్ ప్రియేష్ గురుస్వామి అందించిన మ్యాజికల్ విజువల్స్ అందరినీ ఆకట్టుకున్నాయట. క్వాలిటీ మేకింగ్, టీం ఎఫెర్ట్స్ పట్ల నిర్మాతలు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇక రెండో షెడ్యూల్‌ను త్వరలో చెన్నైలో ప్రారంభించనున్నారు. చెన్నైలోని పరిసర ప్రాంతాల్లో కథలోని కీలకమైన భాగాలను చిత్రీకరిస్తామని తెలిపారు. "హైక్యూ సెప్టెంబర్ 2026లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



# మార్చి 13న రాబోతోన్న 'బ్యాండ్ మేళం'



కోర్ట్ ఫేమ్ హర్ష్ రోషన్, శ్రీదేవీ జంటగా మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కోన వెంకట్ రూపొందించిన చిత్రం'బ్యాండ్ మేళం' సతీష్ జవ్వాజీ ఈ మూవీకి దర్శకత్వం వహించారు. శివాజీ మాట్లాడుతూ.. ..'బ్యాండ్ మేళం' మంచి లవ్ స్టోరితో తెరకెక్కింది. ఇందులో కూడా నన్ను ఓ పాత్ర చేయమని అడిగారు. కానీ రొటీన్ అవుతుందని వద్దని చెప్పాను. శ్రీదేవీ చాలా మంచి నటి. రోషన్ మంచి టాలెంట్ ఉన్న యాక్టర్. భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్తాడు. 'బ్యాండ్ మేళం'తో వీరంతా మరోస్థాయికి వెళ్లబోతోన్నారు. మన్ మాట్లాడుతూ.. .. కోన గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. 'దూకుడు'తో నా కెరీర్ ఇంకా కొనసాగుతూనే వెళ్తోంది. కోన గారి చేతికి గోల్డ్ ఉండటం కాదు.. ఆయన హ్యాండే.. గోల్డెన్ హ్యాండ్. 'బ్యాండ్ మేళం' కోసం నేను ఈ రోజు ఇక్కడకు రావడం ఆనందంగా ఉంది. కోన వెంకట్ మాట్లాడుతూ.. .. గుండెలోంచి వచ్చే ప్రేమ కథకు ఎలాంటి ఆదరణ దక్కుతుందని"నిన్ను కోర్టుతో తెలిసింది. ఈ నిన్ను కోర్టు వల్లే ఇప్పుడు"బ్యాండ్ మేళం నిర్మించాను. నాని ఫిల్మోగ్రఫీలో"నిన్ను కోర్టు ఓ మెమరబుల్ ఫిల్మ్‌గా నిలిచింది. శివ నిర్వాణ ఈ కథను గుండెతో చెప్పాడు. నాకు సతీష్ ఈ కథను చెప్పినప్పుడు కూడా అదే ఫీలింగ్ కలిగింది. ఈ కథలోని సంఘర్షణ చాలా కొత్తగా ఉంటుంది. క్లైమాక్స్ అందరినీ కట్టి పడేస్తుంది. నందినీ రెడ్డి మాట్లాడుతూ.. ..'బ్యాండ్ మేళం'టీజర్ నచ్చింది. డైరెక్టర్ ఈ రోజు కాకుండా సినిమా రిలీజ్ రోజు, సక్సెస్ రోజు మాట్లాడతారని అనిపిస్తోంది.

# ఆట

## ప్రో లీగ్ హోబర్ట్ లెగ్‌లో..
# భారత్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల ప్రో లీగ్ 2025-26 హోబర్ట్ లెగ్ నుండి భారత్ ఆస్ట్రేలియాపై 3-1 షూటౌట్ విజయం సాధించింది. చివరి క్వార్టర్‌లో కెప్టెన్ జెరెమీ హేవార్డ్ 49వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. భారత్‌కు చెందిన శిలానంద్ లక్రా రెండు నిమిషాల తర్వాత సమం చేశాడు. బుధవారం జరిగిన ఈ పోటీలో భారత్ యువ గోల్ కీపర్ మోహిత్



హున్నెనహళ్లి శశికుమార్ ఆరంభంలో గోల్స్ సేవ్ చేసి ఆతిథ్య జట్టును ఆదుకున్నాడు. పెనాల్టీ కార్నర్లు మరియు సర్కిల్ ఎంట్రీల ద్వారా భారత్ అవకాశాలను సృష్టించింది. కానీ అమన్‌దీప్ లక్రా, అభిషేక్ చేసిన ప్రయత్నాలు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. షూటౌట్ విజయంలో శశికుమార్ యాంకర్. రెండవ, మూడవ క్వార్టర్లలో రెండు జట్లు అవకాశాలను మార్పిడి చేసుకున్నాయి. మన్మీత్ సింగ్, అరైజీత్ సింగ్ హుండాల్ ద్వారా భారత్ ఆస్ట్రేలియాను ఎదుర్కొంది. ఈ దశలో శశికుమార్ ప్రత్యేకంగా నిలిచి గోల్‌లైన్ స్టాప్, మూడవ క్వార్టర్ చివరిలో వరుస సేవ్‌లు వంటి కీలక జోక్యాలను చేశాడు. 51వ నిమిషంలో లక్రా గోల్ చేసిన తర్వాత, భారత్ చివరి దశలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది. అయితే, ఇరు జట్లు ప్రతిష్టంభనను ఛేదించలేకపోయాయి. దీంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. వన్‌ఆన్‌వన్ డిసైడర్‌లో, శీలానంద్ లక్రా, మణీందర్ సింగ్ మరియు విష్ణుకాంత్ సింగ్ భారత్ తరపున తమ ప్రయత్నాలను గోల్‌గా మార్చారు. ఆ తర్వాత శశికుమార్ మూడు సందర్భాలలో ఆస్ట్రేలియాను దెబ్బతీసి గోల్‌గా మార్చి 3-1తో షూటౌట్ విజయాన్ని సాధించాడు.

# రంజీ ట్రోఫీ ఫైనల్ ముగిసిన రెండో రోజు ఆట
## జమ్మూ 527తో భారీ స్కోర్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ఫైనల్‌లో భాగంగా కర్ణాటకజమ్ము కశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తోన్న జమ్ము జట్టు అదరగొడుతుంది. రెండో రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 527 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 117 పరుగులతో అజేయంగా ఉన్న శుభమ్ పుందిర్, రెండో రోజు మరో



నాలుగు పరుగులు జోడించి 121 పరుగులకు ఔటయ్యాడు. కాగా ఇప్పటికి వరకు ఓ సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. కర్ణాటక బౌలర్లు ఎంత శ్రమించినా జమ్ము బ్యాటర్లను ఆలౌట్ చేయలేకపోతున్నారు. ప్రస్తుతం క్రీజులో సాహిల్ లోత్రా(57), అబిద్ ముస్తాక్(20) ఉన్నారు. ఓవర్‌నైట్ 284/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన జమ్ముకశ్మీర్ స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోయింది. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా డకౌట్‌కు వెళ్లిన కెప్టెన్ పరాస్ డోగ్రా(70) తిరిగి క్రీజులోకి వచ్చాడు. అతడు కన్హియా వాదవాన్(70)తో కలిసి ఏకంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్, శిఖర్ శెట్టి తలొక వికెట్ పడగొట్టారు.




**న్యూఢిల్లీ:** ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా సత్తా చాటింది. ఓపెనర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టాప్ ఐదు స్థానాల్లోకి ప్రవేశించాడు. టీ20 ప్రపంచ కప్ ఆరంభం ఉన్నప్పటికీ, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అభిషేక్ దాన్ని తిరిగి నిలుపుకున్నాడు. బుధవారం విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ కంటే అతను 62 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 2 స్థానాలు ఎగబాకి 3 స్థానానికి చేరుకుని కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించాడు. బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో కిషన్ 3 స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా తన జట్టును సూపర్ ఎయిట్స్‌లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన తర్వాత నంబర్ 1 స్థానాన్ని తిరిగి పొందాడు. టీమిండియాకు చెందిన శివమ్ దుబే కూడా సత్తా చూపి 7వ స్థానానికి చేరుకోగా, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మొహమ్మద్ నబీ 8వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అదే సమయంలో, యుఎఇపై మూడు వికెట్లు పడగొట్టడం మరియు భారత్‌పై 2/12 గణాంకాలు వంటి అద్భుతమైన ప్రదర్శనలతో ప్రోటీస్ పేసర్ కార్బిన్ బాష్ 21 స్థానాలు ఎగబాకి మూడవ స్థానానికి చేరుకోగా, భారత బౌలర్ జస్ప్రీత్ బుమ్రా (ఎనిమిదవ) చెప్పుకోదగ్గ పురోగతి సాధించారు.

## సింగపూర్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు
# మానవ్-మనుష్, దియా-షా జోడీ

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి సింగపూర్ స్మాష్-2026లో ఆరో సీడ్ భారత పురుషుల డబుల్స్ జోడీ మానవ్ ఠక్కర్-మనుష్ షా జోడీ, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-షా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుని తమ స్థానాలను బుక్ చేసుకున్నారు. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మానవ్-మనుష్ ద్వయం 16వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన గిల్హెర్మ్ థియోడోరో-లియోనార్డో ఇజుకా జంటను 11-7, 11-5, 11-9 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఈ



భారత జంటకు పోటీలో మొదటి రౌండ్ బై లభించింది. సెమీఫైనల్స్ లో స్థానం కోసం వారు ఇప్పుడు బెల్జియంకు చెందిన మార్టిన్ అల్లెగ్రో-అడ్రియన్ రాసెన్‌ఫోస్సే జోడీతో తలపడనుంది. కాగా మరో మ్యాచ్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. టోర్నమెంట్‌లో మొదటి రౌండ్ బై పొందిన తర్వాత, ఆరో సీడ్ అయిన చిటాలే మరియు షా, సింగపూర్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీలు పాంగ్ కోయెన్ మరియు జెంగ్ జియాన్‌లను 11-8, 11-4, 11-5 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఇంతలో, ఆకాష్ పాల్ మరియు అతని ఆస్ట్రేలియా భాగస్వామి మిన్హ్యూంగ్ జీ మిక్స్‌డ్ డబుల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో 0-3 తేడాతో ఓడిపోయారు. మహిళల డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చిటాలే-యశశ్విని ఘోర్పడే కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. నాల్గవ సీడ్ జోడీ మియు నాగసాకి-షిన్ యుబిన్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయారు. కాగా, మానికా బాత్రా మరియు శ్రీజ అకుల ముగ్గురూ తమ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.

# దక్షిణాఫ్రికా దెబ్బకు ఆత్మరక్షణలో భారత్
## తుది జట్టులో భారీ మార్పులు



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్8 దశలో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన భారీ ఓటమి టీమిండియాను ఆత్మరక్షణలో పడేసింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో ఓడిపోవడం వల్ల భారత్ సెమీఫైనల్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో జట్టు ప్రదర్శనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో టాపార్డర్ వైఫల్యం, లెఫ్టార్మ్ బ్యాటర్లు ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో తడబడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యల పరిష్కారానికి తుది జట్టులో భారీ మార్పులు చేయాలని బిసిసిఐ ఆలోచన చేస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న కొన్ని ఎంపికలపై ఇప్పటికే విమర్శలు వస్తున్న తరుణంలో, జింబాబ్వేపై గెలవడమే కాకుండా సెమీస్ రేసులో నిలవాలంటే టీమిండియా వ్యూహాత్మకంగా అడుగులు వేయాల్సి ఉంది. ప్రస్తుత టోర్నీలో యువ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. తిలక్ వర్మ స్థానంలో అనుభవజ్ఞుడైన సంజూ శాంసన్‌ను తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ సంజూను జట్టులోకి తీసుకుంటే, అతడిని నేరుగా నంబర్ 3 స్థానంలో ఆడించాలని, అది కుదరని పక్షంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుని మూడో స్థానంలో రావాలనే దిశగా చర్చలు జరుగుతున్నాయి. రైట్ హ్యాండ్ బ్యాటర్ అయిన సంజూ రాకతో జట్టులో వైవిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. అలాగే భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను జింబాబ్వేతో చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆడనుంది. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం ప్రత్యర్థి ఆఫ్ స్పిన్నర్లకు వరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల సంజూ శాంసన్ జట్టులోకి రావడం భారత్‌కు ఎంతో మేలు చేసే అవకాశం ఉన్నాయి. పైగా చెన్నైలో శాంసన్‌కు ఉన్న రికార్డు కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. ఇక బౌలింగ్ విభాగంలోనూ మార్పుల అవసరం బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ విభాగంలోనూ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తిరిగి జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అక్షర్ గతంలో క్లిష్ట సమయాల్లో అటు బంతితో, ఇటు బ్యాట్‌తో జట్టును ఆదుకున్నాడు.



# డాలర్ వర్సెస్ రూపాయి 90.96

**ముంబయి, ఫిబ్రవరి 25:** డాలరుతోరూపాయి మారకం విలువలు మరికొంత క్షీణించాయి. బుధవారం ఇంటర్‌బ్యాంకింగ్ ఫోరెక్స్ ట్రేడింగ్ కౌంటర్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 90.96గా చెలామణి అయింది. విదేశీ ఫండ్స్ ఎక్కువ విత్‌డ్రా కావడం, ముడిచమురుధరల పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయడం వల్లనే రూపాయి మరింత క్షీణించి డాలర్ డిమాండ్‌పెరిగిందని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. అయితే దేశీయ ఈక్విటీ మార్కెట్లు కొంతమేర సానుకూలంగా మారడంతోరూపాయీ క్షీణతను స్వల్పస్థాయిలోనే కట్టడిచేసారు. తొలుత రూపాయి 90.94 వద్దట్రేడింగ్‌ప్రారంభించింది. చివరకు ట్రేడింగ్‌ముగిసే సమయానికి 90.96గా స్థిరపడింది. ముందురోజుకంటే ఒక పైసా క్షీణించింది. మంగళవారం రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించి డాలరుకు 90.95గా కొనసాగాయి. ఇక అమెరికా ఇరాన్‌లమధ్య నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలుకూడా కొంత కరెన్సీ చెలామణిలో ప్రభావితం అవుతాయి. అలాగే ప్రస్తుత ట్రేడ్ సుంకాల అనిశ్చితి కూడా కొంత తోడయింది. డాలర్‌సూచీలో ఆరుకరెన్సీలపరంగా పటిష్టపడింది. 97.79గా కొనసాగింది. రూపాయి క్షీణత కట్టడికి ఆర్బీఐ జోక్యంతో కొంతమేర నిలిచింది. ఆర్బీఐ డాలర్లకొనుగోళ్ల కౌంటర్‌ను ప్రారంభించడంతో రూపాయి 90.70 వరకూ వెళుతుందని కరెన్సీ నిపుణులు చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్లు తక్కువ మొత్తం అంటే 102.53 కోట్లు మాత్రమే పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు.

# వాణిజ్యం

# అనిల్ అంబానీ ఇల్లు ఇడి జప్తు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అడాగ్ పారిశ్రామికవేత్త అనిల్ అంబాని ముంబయి నివాసం అబోడ్‌ను జప్తుచేసినట్లు ప్రకటించారు. ఈ ఇంటి విలువలు రూ.3716 కోట్లుగా ఉంటాయని ఈడీ అంచనావేసింది. రూ.15వేల కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటివరకూ అనిల్ అంబాని గ్రూప్ కంపెనీలనుంచి అటాచ్‌చేసినట్లు ఈడీ తేల్చింది. సుప్రీంకోర్టు ఈనెలలోనే ఈడీని దర్యాప్తుచేయాలని ఆదేశించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్, మాతృసంస్థలు రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబాని కంపెనీలపై సమగ్ర దర్యాప్తుచేయాలని ఆదేశించింది. అంబాని కౌన్సెల్‌ముకుల్ రోహత్గి ఇచ్చిన హామీని పరిగణనలోనికి తీసుకుని ఈ దర్యాప్తునకు ఆదేశించింది. అనిల్ అంబాని దేశం వీడి వెళ్లరని, తన క్లయింట్ దర్యాప్తును ప్రభావితంచేసే విధంగా ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురారని రోహత్గి సుప్రీం బెంచ్‌కు హామీ ఇచ్చినసంగతి తెలిసిందే. అలాగే దర్యాప్తులో భాగంగా బ్యాంకు అధికారుల ప్రమేయం ఎంతమేర ఉందనే అంశంపైనా దర్యాప్తుచేయాలని సిబిఐని



అదేశించింది. ఈ కేంద్ర ఏజెన్సీల దర్యాప్తులు ఇప్పటివరకూ మందగమనంతోనే నడిచాయని పూర్తిస్థాయి సమగ్ర విచారణ వేగవంతంచేయాలని ఆదేశించింది. సిబిఐ, ఈడీలు ఎప్పటికప్పుడు తమ దర్యాప్తు ప్రగతిని కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. సిబిఐ ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు విచారణ ప్రారంభించింది. ఆర్‌కామ్, అనిల్ అంబానిలపై ఈ దర్యాప్తుజరిగింది. మోసం, కుట్ర, అవినీతి అంశాలపై విచారణజరుగుతోంది. మొత్తం రూ.40వేలకోట్ల రూపాయలమేరకు భారతీయ, విదేశీ బ్యాంకులనుంచి 2010నుంచి 2012మధ్యకాలంలో రుణాలు తీసుకున్నారని వీటిలో ఐదు ఖాతాలు ఇప్పటికే మోసపూరితమైనవని ఆ బ్యాంకులు వెల్లడించినట్లు నివేదికల్లో ఉన్నాయి. మొదట ఎస్‌బిఐ ఎఫ్‌ఐఆర్ నమోదుచేయాలని ఫిర్యాదుచేసింది. ఇదేతరహా ఫిర్యాదులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా చేసాయి.



# అస్థిరత ఉన్నప్పటికీ లాభాల్లోనే మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో మూడోరోజు స్వల్ప లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ఆరంభంలో మంచి లాభాలు కనిపించినప్పటికీ ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు రోజంతా ఒడిదొడుకులకు లోనయ్యాయి. చివరికి ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 50.15 పాయింట్ల స్వల్ప లాభంతో 82,276.07 వద్ద, నిఫ్టీ 57.85 పాయింట్ల లాభంతో 25,482.50 వద్ద స్థిరపడ్డాయి. మార్కెట్లలోని అస్థిరతకు అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడమే ప్రధాన కారణమని అంచనా. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర భారం మోపింది. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ లాంటి ఐటీ షేర్లతోపాటు టాటా స్టీల్ లాంటి మెటల్ కంపెనీల షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్‌లు నష్టాల్లోకి జారుకోకుండా నిలిచాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ అత్యధికంగా 2.23 శాతం నష్టపోయింది. ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్‌లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్ 2.8 శాతం లాభంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టాటా స్టీల్, టీసీఎస్, ఇండిగో, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు కూడా లాభాలను నమోదుచేశాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్‌లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.58 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.96 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ మెటల్ ఇండెక్స్ అత్యధికంగా రాణించగా నిఫ్టీ ఐటీ, ఫార్మా సూచీలు కూడా లాభాల్లో ముగిశాయి. అయితే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఈ సెషన్‌లో అత్యధికంగా నష్టపోయింది. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.48 శాతంచొప్పున పెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడిఫ్యూచర్స్ రూ.1,61,110గా కొనసాగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.88గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లపరంగా చూస్తే బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్‌సెటిల్‌మెంట్లకు 23 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 71 డాలర్లుగా కొనసాగింది. బిఎస్‌ఇలోమొత్తం 4370 స్టాక్స్ ట్రేడ్ అయితే 2012 స్టాక్స్ లాభాల్లో ముగిసాయి. 2191 క్షీణించగా 167 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. 52 వారాల గరిష్టంలో 114 కంపెనీలషేర్లు ఉంటే 52 వారాల కనిష్టంలో 323 కంపెనీలు నమోదయ్యాయి. బిఎస్‌ఇలోమొత్తం లిస్ట్ అయిన కంపెనీల టర్నోవర్ రూ.4,67,38,126.81 కోట్లుగా నమోదయింది.

# 30 గ్లోబల్ మార్కెట్లకు భారతీయ ఇన్వెస్టర్లు!
## ఎన్ఎస్ఇ-ఐఎక్స్ కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజి పరిధిలోని ఎన్ఎస్ఇ అంతర్జాతీయ ఎక్స్ఛేంజి (ఎన్ఎస్ఇ ఐఎక్స్)ద్వారా భారతీయ ఇన్వెస్టర్లకు అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులుపెట్టేందుకు ప్రోత్సహిస్తోంది. సుమారు 30 గ్లోబల్‌మార్కెట్లలో భారతీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులుపెట్టుకునేందుకు అనుమతులు ఇస్తోంది. వాటి వివరాలను కూడా వచ్చే మూడునుంచి ఆరునెలలలోపు వెల్లడిస్తామని ఎ న్ఎస్ఇ ఐక్స్ ఎండి సిఇఒ వి బాలసుబ్రహ్మణియన్ తెలిపారు. ఎన్ఎస్ఇ ఐక్స్ గ్లోబల్‌యాక్సెస్ ప్లాట్‌ఫామ్‌ను ఇటీవలే ప్రారంభించారు. మరిన్ని గ్లోబల్‌మార్కెట్లను అనుసంధానంచేసేందుకు చర్చలు జరుగుతున్నాయని, ప్రత్యేకించి జి7 దేశాల మార్కెట్లు చేర్చాలని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే యూరోప్, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్ మార్కెట్లలో కూడా భారత్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేవిధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా డిజిటల్‌మోడ్‌లోనే ఈ ప్రక్రియలు ఉంటాయి. ఎలాంటి డీమాట్ ఖాతాలు అవసరం లేదు. ఎక్స్ఛేంజి టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ సైకిల్‌ను అనురిస్తుందని సిఇఒ తెలిపారు. జీరో స్టాంప్ డ్యూటీ, జీరో ఎస్‌టిటి, జీరోసిజిటి వంటి రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. డాలర్‌లోనే ట్రేడింగ్ జరుగుతుందని, దీనివల్ల చెలామణి, మార్పిడిలలో రిస్కులు ఉండవని తెలిపారు. ఈ విండో 21 గంటలపాటు రెండు సెషన్లలో ఉంటుందని, ఆసియా, యూరోప్, యుఎస్ఎ మార్కెట్లలో కూడా సేవలుంటాయని తెలిపారు. ఈ లావాదేవీలన్నింటినీ అంతర్జాతీయ ఆర్థికసేవల కేంద్రాల అథారిటీ పర్యవేక్షిస్తుందని ఎన్ఎస్ఇ ఐక్స్ సిఇఒ వెల్లడించారు.




# జియో బ్లాక్‌రాక్ నుంచి కొత్త ఎన్ఎఫ్ఓ

**ముంబయి, ఫిబ్రవరి 25:** మూచువల్‌ఫండ్‌లలో జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక భారీక్యాప్ ఫండ్ సిద్ధం అవుతోంది. ఈ జియోబ్లాక్‌రాక్ లార్జ్ క్యాప్ ఫండ్ ఎన్ఎఫ్ఓకు తాజాగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అనుమతించింది. ఈ పథకం పనితీరుకు కొలమానంగా బీఎస్ఈ 100 ఇండెక్స్ ఉంటుంది. ఈ ఫండ్ మేనేజర్లుగా తన్వి కచేరియా, సాహిల్ చౌదరీ వ్యవహరించనున్నారు. ఎన్ఎఫ్ఓ కోసం అప్లై చేసేందుకు కనీసం రూ. 500 లంప్ సమ్ పెట్టుబడి కావాల్సి ఉంటుంది. ఆపైన ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. ఇక సిప్ విషయంలో కూడా కనీసం రూ. 500 సిప్‌తో చేరొచ్చు. గరిష్ఠ పెట్టుబడి పరిమితి లేదు. సిప్ అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. 80 నుంచి 100 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో పెట్టుబడులు పెడుతుంది. 20 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీలు కాని ఈక్విటీ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. 20 శాతం వరకు డెట్, ఇతర మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. 10 శాతం వరకు ఇన్విట్స్‌కు కేటాయిస్తుంది. తమ ఇన్వెస్టర్ల సంఖ్య 10 లక్షల మార్కును దాటిందనిగత జనవరిలోనే జియోబ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్మెంట్ ప్రకటించింది. ఇందులో 18 శాతం వరకు ఫస్ట్ టైమ్ ఇన్వెస్టర్లే కావడం గమనార్హం. ఈ ఏఎంసీ తొలి ఎన్ఎఫ్ఓను గతేడాది జులైలో తీసుకురాగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది.

# సోలార్ దిగుమతులపై అమెరికా 125.87 % సుంకాలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత్‌నుంచి దిగుమతి అయ్యే సౌర ఉత్పత్తులు ప్యానెల్స్‌పై అమెరికా 125.87శాంసుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ ఉత్పత్తులను సహేతుకంకానీ సబ్సిడీలపై అందిస్తోందని అమెరికా వాదిస్తోంది. క్రిస్టలైన్ సిలికాన్ ఫోటోవాల్టాయిక్ సెల్స్‌పైనా విభిన్న సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇండోనేసియా, లావోస్‌నుంచి తెచ్చి అసెంబ్లింగ్ చేసినవాటిపైనా ఈ సుంకాలు వర్తిస్తాయని వెల్లడించింది. అమెరికా వాణిజ్యశాఖ ఇందుకు సంబంధించి సోలార్ ఫోటోవోల్టాయిక్‌సెల్స్‌పై సుంకాలు వేస్తామని ఇండియా, ఇండోనేసియా, లావోస్ దేశాలనుంచి వచ్చేవాటిపై ఈసుంకాలు తప్పవని ప్రకటించింది. ప్రస్తుతం విధించిన 10శాతం సుంకాలుకు సంబంధం లేదని, ఈ సుంకాలు వేరుగా ఉంటాయని ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. సోలార్ ప్యానెళ్ల దిగుమతులు అమెరికాకు 2024లో 792.6 మిలియన్ డాలర్ల విలువైనవి ఉన్నాయి. అదే 2022లో 83.86 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించింది. కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ విచారణలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, జులై 6వ తేదీనుంచి ఈ సుంకాలు అమలుకువసానతయని ప్రకటించింది. ఈమూడుదేశాలనుంచి వచ్చే ఉత్పత్తులపై యాంటి డంపింగ్ డ్యూటి విధింపుపైనా అమెరికా వాణిజ్యశాఖ పరిశీలనచేస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.